


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :55 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శనివారం- 18 -అక్టోంబర్- 2025

## భారతదేశ పురోగతికి నదులే రహదారులు: ప్రధాని మోదీ

- జలమార్గాల అభివృద్ధిపై కేంద్ర మంత్రి సోనోవాల్ వ్యాసం షేర్ చేసిన ప్రధాని మోదీ
- 2014లో 5గా ఉన్న జాతీయ జలమార్గాలు ఇప్పుడు 111కి పెంపు
- పదేళ్లలో 18 నుంచి 145 మిలియన్ టన్నులకు చేరిన సరకు రవాణా
- రివర్ టూరిజంలోనూ భారీ వృద్ధి... 25 క్రూయిజ్ నౌకలు ఏర్పాటు
- వికసిత్ భారత్ లక్ష్యంలో జలమార్గాలే కీలకమన్న కేంద్రం



2లో

ఢిల్లీ : భారతదేశ నదులు కేవలం వారసత్వ చిహ్నాలు మాత్రమే కావని, అవి దేశ ప్రగతికి కొత్త రహదారులుగా మారాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. గత కొన్నేళ్లుగా దేశంలో జలమార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా రవాణా, పర్యాటక రంగాలు బలోపేతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ రాసిన ఒక ప్రత్యేక కథనాన్ని ప్రధాని శుక్రవారం తన 'ఎక్స్' సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. "వికసిత్ భారత్ నిర్మాణం దిశగా పునరుజ్జీవం పొందిన

## అర్థం చేసుకోలేకపోతే నేనేం చేయాలి: ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులపై కర్ణాటక సీఎం



2లో

- కర్ణాటకలో సామాజిక, ఆర్థిక సర్వేపై నారాయణమూర్తి దంపతులు అర్థం చేసుకోలేకపోతున్నారని వ్యాఖ్య
- రాష్ట్రంలో జరుగుతున్న సర్వేపై ఆ దంపతులకు కొన్ని అపోహలు ఉన్నాయన్న సిద్ధరామయ్య
- నారాయణమూర్తి దంపతులు భావిస్తున్నట్లు ఇది వెనుకబడిన వర్గాల సర్వే కాదన్న ముఖ్యమంత్రి

## హెచ్-1బీ వీసా ఫీజుపై ట్రంప్ సర్కార్‌కు ఊహించని షాక్

- కొత్తగా లక్ష డాలర్ల ఫీజు విధించడం చట్టవిరుద్ధమని దావా
- ఈ నిర్ణయం అమెరికా ప్రయోజనాలకు నష్టమని వాణిజ్య వర్గాల ఆందోళన



వలస విధానాలపై దూకుడుగా వ్యవహరించే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఒక సంచలన నిర్ణయానికి ఆయన సొంత దేశంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కొత్త హెచ్-1బీ వీసా దరఖాస్తులపై ఏకంగా లక్ష డాలర్ల (సుమారు రూ.88 లక్షలు) ఫీజు విధించాలన్న ఆయన ప్రతిపాదనను సవాలు చేస్తూ, దేశంలోని ప్రముఖ వాణిజ్య సంస్థ 'యూఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్' న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ మేరకు కొలంబియా జిల్లా కోర్టులో గురువారం దావా దాఖలు చేసింది. ట్రంప్ సర్కార్ నిర్ణయం అమెరికా ఆవిష్కరణలను, పోటీతత్వాన్ని దెబ్బతీసేలా ఉందని, ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని తన పిటిషన్‌లో పేర్కొంది. సెప్టెంబర్ 19న ట్రంప్ జారీ చేసిన ఈ ప్రకటన ఇమ్మిగ్రేషన్, జాతీయత చట్టాన్ని ఉల్లంఘిస్తోందని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆరోపించింది. వీసాలపై కాంగ్రెస్‌కు ఉన్న అధికారాన్ని అధ్యక్షుడు అతిక్రమించారని స్పష్టం చేసింది. ఈ వ్యాజ్యంలో హోంల్యాండ్ సెక్యూరిటీ, విదేశాంగ శాఖలతో పాటు వాటి కార్యదర్శులను ప్రతివాదులుగా చేర్చింది. ఈ నిర్ణయంపై చాంబర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నీల్ బ్రాడ్లీ మాట్లాడుతూ, "ఈ భారీ ఫీజు వల్ల స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా సంస్థలు విదేశీ నిపుణులను నియమించుకోవడం దాదాపు అసాధ్యంగా మారుతుంది" అని ఆందోళన వ్యక్తం

## బీసీ బంద్‌కి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు



- బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.
- బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

హైదరాబాద్, అక్టోబరు17 : బంద్ ఫర్ జస్టిస్ పేరుతో రేపు (అక్టోబర్ 18)వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి.

## ఎన్నికలు ఎప్పుడు పెడతారు..

### తెలంగాణ ప్రభుత్వానికి, ఈసీకి హైకోర్టు సూటి ప్రశ్న

హైదరాబాద్ : తెలంగాణలో తీవ్రచర్చనీయాంశంగా మారిన స్థానిక సంస్థల ఎన్నికలపై దాఖలైన మరో పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. స్థానిక సంస్థల ఎన్నికలకు రీ నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు కొన్ని కీలక వ్యాఖ్యల చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని తెలంగాణ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లాలని తెలిపినట్టు ఈసీకి కోర్టు గుర్తుచేసింది. ఎన్నికలు పెట్టుకోవచ్చు అని సుప్రీం కోర్టు చెప్పింది కానీ.. కోర్టు ఆర్డర్స్ కాపీ మాత్రం ఎక్కడా లేదని ఈసీ న్యాయవాది కోర్టుకు తెలిపారు. కానీ బీసీ రిజర్వేషన్లను 42% పెంచుతూ నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే




దాన్ని సస్పెండ్ చేశామని.. ఈ విషయంపై గురువారమే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశామని ఈసీ తరపు న్యాయవాది తెలిపారు. ప్రభుత్వంతో చర్చించిన తరవాతే రీ నోటిఫికేషన్ ఉంటుందని.. ఇందుకోసం తమకు రెండు వారాల సమయం కావాలని ఈసీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈసీ తరపు న్యాయవాది ప్రతిపాదనకు అంగీకరించిన న్యాయస్థానం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## రూ.6,000 కోవిడ్ టెస్టును రూ.12కే తెచ్చారు హ్యూవెల్ సంస్థపై కేటీఆర్ ప్రశంసలు



- సుల్తాన్‌పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో హ్యూవెల్ కొత్త కెమిస్ట్రీ ల్యాబ్ ప్రారంభం
- ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కోవిడ్ సమయంలో టెస్ట్ ధరను భారీగా తగ్గించిన హ్యూవెల్‌ను అభినందించిన కేటీఆర్

హైదరాబాద్ : సామాన్యుడికి ఉపయోగపడని సాంకేతికత, పరిశోధనల వల్ల ప్రయోజనం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో రూ.6,000 ఖర్చయ్యే ఆర్టీపీసీఆర్ టెస్టును కేవలం రూ.12కే అందుబాటులోకి తెచ్చిన హ్యూవెల్ సంస్థ కృషి అద్భుతమని ఆయన కొనియాడారు. తెలంగాణలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో హ్యూవెల్ ఏర్పాటు చేసిన నూతన కెమిస్ట్రీ ల్యాబ్‌ను కేటీఆర్ ప్రారంభించారు.

## పసిడి పరుగు ఆగట్లేదు.. 2026 నాటికి తులం రూ.1.5 లక్షలు!

- గత ధంతేరాస్ నుంచి ఇప్పటికి 63 శాతం పెరిగిన పసిడి ధర
- అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలతో పెరుగుతున్న డిమాండ్
- యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించవచ్చన్న సంకేతాలు
- భారీగా కొనుగోళ్లు జరుపుతున్న కేంద్ర బ్యాంకులు, ఇన్వెస్టర్లు

బంగారం ధర రానున్న రోజుల్లో మరింత పెరిగి సామాన్యులకు షాక్ ఇచ్చేలా ఉంది. 2026 నాటికి 10 గ్రాముల పసిడి ధర రూ.1.5 లక్షల మార్కును తాకే అవకాశం ఉందని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ వెంచురా సెక్యూరిటీస్ ఓ నివేదికలో సంచలన అంచనా వేసింది. శుక్రవారం విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం, అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిస్థితులు పసిడికి భారీగా కలిసొస్తున్నాయి. గత ఏడాది ధంతేరాస్ (2024) నుంచి



## బీసీ బంద్: తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి కీలక సూచనలు

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక
- పోలీసు సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశం
- బంద్ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచన

బీసీ సంఘాలు రేపు తలపెట్టిన బీసీ బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రేపు (అక్టోబర్ 18)న బీసీ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో డీజీపీ పలు సూచనలు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. బంద్ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ పేర్కొన్నారు.




## విద్యార్థుల జీఎస్టీ అవగాహన అద్భుతం... అభినందించిన సీఎం చంద్రబాబు

- జీఎస్టీ పోటీల విజేతలతో సీఎం చంద్రబాబు భేటీ
- భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనన్న ముఖ్యమంత్రి
- 13 జిల్లాల నుంచి ఎంపికైన 17 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం
- జీఎస్టీ ప్రయోజనాలపై విద్యార్థుల చక్కటి అవగాహన
- సంస్కరణల ఫలాలు అందడానికి సమయం పడుతుందన్న సీఎం



అమరావతి : భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది మిగతా..2లో

## 'నా తల్లిదండ్రులపై ప్రమాణం చేసి చెబుతున్నా.. అక్కడ జరిగింది ఇదే'

- మాజీ మంత్రి హరీష్ రావు చేసిన ఆరోపణలపై రాష్ట్ర మంత్రి సీతక్క ఘాటుగా స్పందించారు.
- రాష్ట్రంలో గన్ కల్చర్ తెచ్చింది బీఆర్ఎస్ పార్టీయేనని సీతక్క ఆరోపించారు
- ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపైనే చర్చ జరిగింది.. హరీష్ రావు చెప్పిన ఒక్క మాటలో కూడా నిజం లేదని సీతక్క స్పష్టం చేశారు.

నా తల్లి తండ్రులపై ప్రమాణం చేసి చెబుతున్నా.. నన్ను కన్న సమ్మయ్య, సమ్మక్క సాక్షిగా చెబుతున్నా..



వివరాలు 2లో..

గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఎలాంటి రాద్ధాంతం జరగలేదు.. ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపైనే చర్చ జరిగింది.. హరీష్ రావు చెప్పిన ఒక్క మాటలో కూడా నిజం లేదని సీతక్క స్పష్టం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మీడియాతో సీతక్క మాట్లాడుతూ.. కేబినెట్ సమావేశంపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని ఖండించారు. హరీష్ రావు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, కేబినెట్లో రాద్ధాంతం జరిగిందని చెబితే దానికి సాక్ష్యం చూపగలడా? జరగని విషయాలను జరిగాయని చెబుతూ ఆయన దిగజారిపోయారు.

### కేసీఆర్ దూరదృష్టికి మెడికల్ డివైసెస్ పార్క్.. నూతన కెమిస్ట్రీ ల్యాబ్ ప్రారంభంలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

ఇంత దిగజారి మాట్లాడడం ఆయనకి తగదు అని ఆమె మండిపడ్డారు. . ఇబ్రహీంపట్నంలో రియల్ ఎస్టేట్ గొడవల్లో తుపాకులతో కాల్పులు జరిపితే ఇద్దరు చనిపోయారు.. హరీష్ రావు నియోజకవర్గమైన సిద్దిపేటలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో కాల్పులు జరిపి రూ.43 లక్షలు ఎత్తుకెళ్లారు.. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండగానే అడ్వకేట్ వామనరావు

## మత్స్యకారులకు పవన్ కల్యాణ్ గుడ్ న్యూస్



- మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు.
- ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉన్న అవకాశాలు అన్వేషించాలని

ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకొచ్చేందుకు ఉప ముఖ్యమంత్రి మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

## 'నా తల్లిదండ్రులపై ప్రమాణం చేసి చెబుతున్నా.. అక్కడ జరిగింది ఇదే'

దంపతులను నరికి చంపారు. అవినీతికి, అబద్ధాలకు, అహంకారానికి నిలువెత్తు నిదర్శనం బీఆర్ఎస్ అని సీతక్క మండిపడ్డారు. హరీష్ రావు ఇప్పుడు ఓ పత్రిక అబద్ధపు కథనాలను అమ్మే సేల్స్‌మెన్‌గా మారిపోయారని సీతక్క విమర్శించారు. క్యాబినెట్లో కొట్లాటలేదని స్పష్టంగా చెబుతున్నా. అబద్ధపు వార్తలు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు కానీ అవి అమ్ముడు కావడం లేదు.. బీఆర్ఎస్ లో ఇప్పుడు నాలుగు స్తంభాలాట నడుస్తోంది..ఆ కారణంగానే కేసీఆర్ ఫాం హౌస్ నుంచి బయటకు రావడం లేదని సీతక్క విమర్శించారు. మీ అవినీతికి సజీవ సాక్ష్యం కాళేశ్వరం ప్రాజెక్టే.. కవిత చేసిన అవినీతి ఆరోపణలకు ఇప్పటివరకు సమాధానం చెప్పలేదు.. అవాస్తవాలతో ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తే త్వరలో ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు అని సీతక్క హెచ్చరించారు.

## హెచ్-1బీ వీసా ఫీజుపై ట్రంప్ సర్కార్‌కు ఊహించని షాక్

చేశారు. అధ్యక్షుడికి విస్తృత అధికారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ చేసిన చట్టాలను ఆయన ఉల్లంఘించలేరని చాంబర్ తన వాదన వినిపించింది. హెచ్-1బీ వీసా హోల్డర్లు అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఎంతో మేలు చేస్తున్నారని, వారు కొత్త ఉద్యోగాలు సృష్టించడంతో పాటు అమెరికన్ల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఆవిష్కరణలకు కారణమవుతున్నారని తెలిపింది. ట్రంప్ తాజా నిర్ణయం ఈ ప్రగతిని తారుమారు చేస్తుందని హెచ్చరించింది. ఈ నిబంధన వల్ల అత్యధికంగా నష్టపోయేది భారతీయ నిపుణులే. ఇటీవలి కాలంలో జారీ అయిన మొత్తం హెచ్-1బీ వీసాలలో 71 శాతం భారతీయులవే కావడం గమనార్హం. ఒకవైపు అమెరికా ఇలాంటి కఠిన నిబంధనలు విధిస్తుండగా, మరోవైపు చైనా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించేందుకు 'కే-వీసా' పేరుతో కొత్త వర్క్ పర్మిట్‌ను ప్రకటించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

## రూ.6,000 కోవిడ్ టెస్టును రూ.12కే తెచ్చారు: హ్యూవెల్ సంస్థపై కేటీఆర్ ప్రశంసలు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశంలో వినియోగించే వైద్య పరికరాల్లో దాదాపు 70 నుంచి 80 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ఈ పరిస్థితిని మార్చి, మన దేశంలోనే తక్కువ ధరకు నాణ్యమైన పరికరాలను ఉత్పత్తి చేయాలనే గొప్ప సంకల్పంతో కేసీఆర్ గారి హయాంలో ఈ మెడికల్ డివైసెస్ పార్క్‌ను ఏర్పాటు చేశాం" అని తెలిపారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, వైద్య ఖర్చులను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు. ఒకప్పుడు రాళ్లు, క్రషర్లతో నిండిన సుల్తాన్‌పూర్ ప్రాంతం నేడు వేలాది మందికి ఉపాధి కల్పించే పారిశ్రామిక కేంద్రంగా మారడం ఎంతో సంతోషాన్నిస్తోందని కేటీఆర్ అన్నారు. కోవిడ్ కష్టకాలంలో టెస్టింగ్ కిట్లకు తీవ్రమైన కొరత, అధిక డిమాండ్ ఉండేదని గుర్తుచేశారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పోర్టబుల్ ఆర్టీపీసీఆర్ కిట్ల వంటి ఆవిష్కరణలతో ప్రజలకు మేలు చేసిన హ్యూవెల్ యాజమాన్యం, శిశిర్, రచన బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. "సామాన్యుడికి ఫలాలు అందించని పరిశోధన వ్యర్థమని కేసీఆర్ గారు మాకు ఎప్పుడూ చెబుతుంటారు. ఆ మాటలను నిజం చేస్తూ హ్యూవెల్ పనిచేస్తోంది" అని అన్నారు. సంస్థ పదవ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, "ఇంకో రెండేళ్లలో మేం అధికారంలోకి వస్తాం. వచ్చిన తర్వాత పరిశ్రమలకు మరింత అండగా నిలుస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాంత బయోటెక్ ఎండీ వరప్రసాద్ రెడ్డి, హ్యూవెల్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్థం చేసుకోలేకపోతే నేనేం చేయాలి: ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులపై కర్ణాటక సీఎం

కర్ణాటకలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక సర్వేను నారాయణమూర్తి దంపతులు అర్థం చేసుకోలేకపోతే తానేమీ చేయలేనని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేపై ఆ దంపతులకు కొన్ని అపోహలున్నాయని, ఇది వెనుకబడిన వర్గాల సర్వే అనే అభిప్రాయంతో వారు ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. కర్ణాటకలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక సర్వేను ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు తిరస్కరిస్తూ, తమది వెనుకబడిన వర్గాలకు చెందిన కుటుంబం కాదని, ఈ సమీక్షలో పాల్గొనడం వల్ల కమిషన్‌కు లేదా ప్రభుత్వానికి ఎలాంటి ప్రయోజనం చేకూరదని అన్నారు. దీనిపై సిద్ధరామయ్య స్పందించారు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు భావిస్తున్నట్లుగా ఇది వెనుకబడిన తరగతుల సర్వే కాదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఇది ఏడు కోట్ల జనాభా సర్వే అని ఇప్పటికి ఇరవై సార్లు చెప్పామని అన్నారు. వారు ఏది కావాలంటే అది రాసుకోనివ్వండని, ఈ సర్వే దేని గురించో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. నారాయణమూర్తి దంపతులు అర్థం చేసుకోకుంటే తానేం చేయగలనని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు నెలకు రూ. 2 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ పథకాల్లో అగ్రవర్ణ మహిళలు, దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న మహిళలులేరా అని సిద్ధరామయ్య ప్రశ్నించారు. ఈ సర్వేపై పలుమార్లు ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చినప్పటికీ వారి అపోహలు తొలగిపోలేదని ఆయన అన్నారు. కేంద్రం ఇప్పుడు కులగణనతో ముందుకు వస్తుందని, దీనిపై నారాయణమూర్తి దంపతులు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు.

## మత్స్యకారులకు పవన్ కల్యాణ్ గుడ్ న్యూస్

పవన్ కల్యాణ్ అధికార యంత్రాంగం, శాస్త్రవేత్తలతో చర్చించారు. మత్స్యకారులలో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు ఉన్న అవకాశాలు, మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. శుక్రవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో 100 రోజుల ప్రణాళిక అమలుపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ), విశాఖ శాస్త్రవేత్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

### మద్యం కేసు నిందితుల బెయిల్‌పై తీర్పు రిజర్వ్

ఇటీవల కాకినాడ పర్యటన సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమీక్షలో చర్చించారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉన్న అవకాశాలు అన్వేషించాలని సూచించారు. ముఖ్యంగా చేపల వేటలో మెలకువలు నేర్పడం, నైపుణ్యం పెంచడంతోపాటు తగిన సౌకర్యాల కల్పనపైనా దృష్టి సారించాలని తెలిపారు.

### ఆర్టీసీ బస్సులో గొడవ..



### పొట్టు పొట్టు కొట్టుకున్న మహిళలు

వీటితోపాటు మత్స్య సంపదను పెంపొందించడం తదితర అంశాలపై విశాఖ సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె. కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఆయన సూచనలను అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కాకినాడ జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ, మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ శ్రీ బిందు మాధవ్, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీఎస్టీ అవగాహన అద్భుతం... అభినందించిన సీఎం చంద్రబాబు

విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా..? అని వారిని సీఎం అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో

## పేదరిక నిర్మూలనే లక్ష్యం - 16 నెలల్లో రూ.లక్ష కోట్లకుపైగా కార్యక్రమాలు: సీఎం చంద్రబాబు

ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, అలానే రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000 జమ చేసామని గుర్తు చేశారు. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, 'ఆటో డ్రైవర్ సేవలో' కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చామని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే పీ-4 జీరో పావర్టీ కార్యక్రమమని తెలిపారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదామని పిలుపునిస్తూ పీ-4 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. భవిష్యత్తును మార్చేది సంస్కరణలే: భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని సీఎం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలిచిన



విద్యార్థులు సీఎం చంద్రబాబుని సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా చిన్నారులతో సీఎం కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా అని వారిని అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని దీనివల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని సీఎం అన్నారు.

## పసిడి పరుగు ఆగట్లేదు.. 2026 నాటికి తులం రూ.1.5 లక్షలు!

### మొదటి పేజి తరువాయి



ఈ ధంతేరాస్ (2025) నాటికి బంగారం ధరలు ఇప్పటికే ఆకాశాన్నంటాయి. రూపాయి పరంగా చూస్తే సుమారు 63 శాతం, డాలర్లలో అయితే 53 శాతం రాబడిని ఇచ్చింది. గతేడాది ధంతేరాస్ నాడు రూ.78,840గా ఉన్న తులం బంగారం ధర, ప్రస్తుతం రూ.1,28,200కు చేరడం గమనార్హం. ఇదే జోరు కొనసాగితే, 2026 నాటికి అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 5000 డాలర్లకు, దేశీయంగా తులం రూ.1,50,000కు చేరుతుందని నివేదిక స్పష్టం చేసింది.

### అంతర్జాతీయ పరిణామాలే కారణమా?

బంగారం ధరల పెరుగుదలకు అనేక అంతర్జాతీయ అంశాలు దోహదం చేస్తున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చని సంకేతాలివ్వడం, కేంద్ర బ్యాంకులు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేయడం, ఈటీఎఫ్‌లలోకి పెట్టుబడుల ప్రవాహం పెరగడం వంటివి పసిడికి డిమాండ్ పెంచుతున్నాయి. వెంచురా సెక్యూరిటీస్ కమోడిటీస్ హెడ్ ఎన్.ఎస్. రామస్వామి మాట్లాడుతూ, "అమెరికాలో ప్రభుత్వం షట్‌డౌన్‌లో ఉన్నందున ఆర్థిక గణాంకాలు ఆలస్యమవుతున్నాయి. ఈ క్రమంలో, యూఎస్ కార్మిక మార్కెట్‌లో నెలకొన్న ప్రతికూలతల దృష్ట్యా ఫెడ్ ఛైర్మన్ మరోసారి వడ్డీ రేట్లను తగ్గించే అవకాశముందని సంకేతాలిచ్చారు" అని తెలిపారు. మరోవైపు, అమెరికా జాతీయ రుణం 37 ట్రిలియన్ డాలర్లకు చేరడం కూడా ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెంచుతోందని ఆయన వివరించారు. ఇక చైనా-అమెరికా మధ్య ముదురుతున్న వాణిజ్య యుద్ధం కూడా బంగారం ధరకు రెక్కలు తొడుగుతోంది. అరుదైన భూలోహాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించగా, చైనా దిగుమతులపై అమెరికా అదనంగా 100 శాతం సుంకం విధించింది. ఈ పరిణామాలతో పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గుచూపుతున్నారు. ఫలితంగా, గత ఎనిమిది వారాలుగా బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ధర తగ్గినా కూడా ఇన్వెస్టర్లు దూకుడుగా కొనుగోళ్లు జరుపుతున్నారని నివేదిక పేర్కొంది.

## భారతదేశ పురోగతికి నదులే రహదారులు: ప్రధాని మోదీ

### మొదటి పేజి తరువాయి

మన జలమార్గాలు ఎలా పయనిస్తున్నాయో" వివరిస్తూ సోనోవాల్ ఈ వ్యాసాన్ని రాశారు. ఒకప్పుడు మన దేశంలో నదులే ప్రధాన రవాణా మార్గాలుగా ఉండేవని, రోడ్లపై ట్రక్కుల హవా పెరగకముందే పట్నా, దిబ్రూగఢ్ వంటి ప్రాంతాల నుంచి కోల్‌కతాకు సరుకులు నదుల మీదుగానే చేరేవని సోనోవాల్ గుర్తుచేశారు. "భారత నదులే మన తొలి హైవేలు. కాలక్రమేణా రైలు, రోడ్డు మార్గాలు రావడంతో వాటి ప్రాధాన్యం తగ్గింది" అని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం, భారత అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ (ఐడబ్ల్యూఏఐ) కృషితో ఇప్పుడు నదులకు మళ్లీ పూర్వ వైభవం వస్తోందని సోనోవాల్ వివరించారు. 2014 వరకు దేశంలో కేవలం 5 జాతీయ జలమార్గాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 111కి పెరిగిందని, వీటిలో 32 ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఈ మార్పు వల్ల తక్కువ ఇంధన వినియోగం, తక్కువ కాలుష్యం, చౌకైన రవాణా వంటి ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. జలమార్గాల ద్వారా సరకు రవాణాలో అద్భుతమైన పురోగతి కనిపిస్తోందని గణాంకాలతో సహా వివరించారు. 2013-14లో కేవలం 18 మిలియన్ టన్నులుగా ఉన్న సరకు రవాణా, 2024-25 నాటికి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో 2030 నాటికి 200 మిలియన్ టన్నులు, 2047 నాటికి 250 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుందని తెలిపారు. అదే సమయంలో నదీ పర్యాటకం (రివర్ టూరిజం) కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని సోనోవాల్ అన్నారు. దశాబ్దం క్రితం కేవలం 5 క్రూయిజ్ నౌకలు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 13 జలమార్గాల్లో 25 క్రూయిజ్ నౌకలు సేవలందిస్తున్నాయని చెప్పారు. గంగా, బ్రహ్మపుత్ర, కేరళ బ్యాక్‌వాటర్స్ ఈ రంగంలో ముందున్నాయని, వారణాసి, కోల్‌కతా, పాట్నా, గౌహతి



వంటి టెర్మినళ్లను ఆధునికీకరిస్తున్నామని ఆయన తన వ్యాసంలో పేర్కొన్నారు.

## బీసీ బంద్‌కి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

### మొదటి పేజి తరువాయి

బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని చెప్పుకొచ్చారు. ఇవాళ(శుక్రవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు మహేష్ కుమార్ గౌడ్. తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

### బీసీ బంద్‌ని జయప్రదం చేయాలి: ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి

బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని ఆ పార్టీ



భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి బీసీ బంద్‌ని జయప్రదం చేయాలని సూచించారు. రేపటి బీసీ బంద్‌కి అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని ఉద్ఘాటించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలో జనగణనలో భాగంగా కులగణన జరగాలని కోరారని పేర్కొన్నారు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి. కాంగ్రెస్ డెడికేషన్ కమిషన్ పెట్టి శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేశామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలని ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి బీసీ బంద్‌కి మద్దతు కోరారని గుర్తుచేశారు. ఆర్. కృష్ణయ్యపై గురుత్వర బాధ్యత ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్. కృష్ణయ్య తెలంగాణలో చేసే ప్రయత్నం ఢిల్లీలో కూడా చేయాలని కోరారు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లని ఆర్. కృష్ణయ్య ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించాలని సూచించారు. తాము కూడా మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వారితో కలిసి ఢిల్లీకి వచ్చి ప్రధాని మోదీని, రాష్ట్రపతిని కలుస్తామని తెలిపారు. కాంగ్రెస్ బీసీ కులగణన చేసి, 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. బీసీలకు న్యాయం చేసి బీజేపీ క్రెడిట్ తీసుకున్న తమకు నష్టం లేదని చెప్పుకొచ్చారు. కేబినెట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లుకి ఆమోదం తెలిపి గవర్నర్‌కి పంపించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

### కాంగ్రెస్‌లో నియంత పాలన ఉండదు..

మంత్రి కొండా సురేఖ అంశంపై ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ చర్చిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వాతంత్రం ఉంటుందని ఉద్ఘాటించారు. అప్పుడప్పుడూ సమస్యలు వస్తాయని.. అవి సద్దుమనుగుతాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో నియంత పాలన ఉండదని.. సమస్యలన్నీ సద్దుమనుగుతాయని తెలిపారు. ఇవన్నీ చిన్న చిన్న సమస్యలేనని, టీ కప్పులో తుఫాన్ లాంటివేనని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## దాడి లక్ష్యం ధర్మాసనమే

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ మీద ఇటీవల ఒక న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఇది ప్రజలను ఎంతో దిగ్భ్రాంతికి గురిచేసింది. మన న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తి మీద దాడి సామాన్య విషయం కాదు. ఇది సుప్రీం కోర్టు న్యాయవాది చెయ్యటం విస్మయం కలిగిస్తున్నది. సుప్రీం కోర్టులో ప్రాక్టీస్ చేసే న్యాయవాదులు న్యాయశాస్త్రంలో నిష్ణాతులైనవారు. న్యాయం, చట్టం, రాజ్యాంగం, కోర్టు సంప్రదాయాల మీద మంచి అవగాహన కలవారై ఉంటారు. మరి ఆ స్థాయి న్యాయవాది సభ్యత, సంస్కారం, విచక్షణ, వివేకం గాలికి వదిలేసి ఆవేశానికి లోనైనాడంటే దేశంలో విస్తరిస్తున్న అసహన వాతావరణానికి దీన్ని ఒక నిదర్శనంగా చూడాలి. పైగా, ఇది సనాతన ధర్మం పేరిట జరగటం చాలా తీవ్రమైన విషయం. ఈ హేయమైన దాడి మన రాజ్యాంగ చరిత్రలో ఒక చీకటి ఉదంతంగా మిగిలిపోతుందనటంలో సందేహం లేదు. కానీ, ఈ ఉదంతం నుంచి భావి తరాలవారు ఏం నేర్చుకోవాలి? మనం ఏం నేర్పించాలి? ఇది అందరూ లోతుగా ఆలోచించాల్సిన అంశం. మనం ఒక అధునాతన రాజ్యాంగాన్ని నిర్మించుకున్నాం. సనాతన ధర్మం స్థూలంగా నాలుగు అంశాల మీద నిలబడి ఉన్నది. ఒకటి కర్మ సిద్ధాంతం, రెండవది పునర్జన్మ, మూడవది స్వర్గం నరకం, నాలుగవది మనుశాస్త్రం. మను ధర్మశాస్త్రం అని పిలవటం పరిపాటి. ధర్మశాస్త్రంగా సంబోధించి దానికి అర్హతలేని గౌరవాన్ని ఆపాదించారు పూర్వీకులు. ఈ నాలుగు అంశాలు కూడా ఛాందసవాదుల చేతిలో ఉన్న కాలం చెల్లిన అస్త్రాలు. కానీ, గత పది పన్నెండేండ్లుగా సనాతనధర్మ వాదులు కొంత బలం పుంజుకున్న విషయం మనకు తెలియనిది కాదు. దీనికి కారణం నేటి పాలకులు ఈ ధోరణి పట్ల ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ తమ సానుభూతిని, సమ్మతిని వ్యక్తం చెయ్యటమే. అందులో ఎలాంటి సందేహం లేదు. పాలకుల అండ, ఆదరణ లేకపోతే ఆ శక్తులు ఇంత విశృంఖలంగా చెలరేగటం కష్టం. ముందొచ్చిన చెవులకంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్టు వర్ణ వ్యవస్థ ద్వారా ఏర్పడిన కులవ్యవస్థను కాదని వర్ణ వ్యవస్థను నిర్వీర్యం చేసి కులానికి పెద్దపీట వేసింది హిందూ సమాజం.



ఈ సంప్రదాయాన్ని కాలదన్ని మనం ఒక అధునాతన రాజ్యాంగాన్ని నిర్మించుకున్నాం. ప్రజలు అందరూ ఒకటే అని నొక్కివక్కాణించి చెప్తుంది మన రాజ్యాం గం. కులం, మతం, జెండర్, భాష, ప్రాం తం, పుట్టుక అనే అంశాలతో సంబంధం లేకుండా భారతీయులందరూ సమాన హోదా కలిగిన ఒక జాతి. ఇదే కదా మన రాజ్యాంగం ఉద్బోధిస్తున్నది. దీని ప్రకార మే కదా హిందువులు ఎక్కువగా ఉన్నా ఈ దేశంలో మహమ్మదీయులు రాష్ట్రపతి అ య్యారు! ఈ రాజ్యాంగం వల్లనే కదా ఎన్నో తరాలుగా వివక్షకు గురైన మహిళలు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ఎదిగారు. ఇట్లాంటి వ్యక్తుల న్యాయశాస్త్ర పట్టాను రద్దుచెయ్యాలి. సమాజానికి కనువిప్పు కలిగించేవిధంగా శిక్ష విధించాలి. కానీ, ఇదొక వ్యక్తికి పరిమితం కాదు. వ్యవస్థను ఏ విధంగా సంస్కరించాలనేది అన్ని వర్గాల మేధావులూ ఆలోచించాలి. ముఖ్యంగా ఉన్నత పదవుల్లో ఉన్న నేతలు రాజ్యాంగస్ఫూర్తిని జీర్ణించుకోవాలి. దేశంలో అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంకరించారు. ఈ రాజ్యాంగం వల్లనే కదా దళితులు రాష్ట్రపతులు అయ్యారు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు అవ్వగలిగారు. మన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకుంది. ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా వేడుక చేసుకుంటున్నాం. ఇది మొక్కుబడిగా చేసే ప్రహసనమా లేక రాజ్యాంగం పట్ల గౌరవంతో చేసేదా? ఏదీ గౌరవం? ఎక్కడ గౌరవం. రాజ్యాంగాన్ని కాపాడుతామని ప్రమా ణం చేసిన ప్రజా ప్రతినిధులు 'మేం నిఖార్సయిన సనాతన ధర్మ పరిరక్షకులం' అని నొక్కి వక్కాణిస్తుంటే వ్యవస్థ పోడియం చూ స్తూ ఊరకుండిపోయింది గానీ ఇదేం విడ్డూ రం అని అడిగిన నాథుడు లేడు. పైరును కంచె మేసినట్టు, రాజ్యాంగం మీద ప్రమా ణం చేసిన వారి నుంచి రాజ్యాంగానికి ము ప్పు ఉన్నప్పుడు ఏ విధంగా స్పందించాలి? ఒక దళితుడు అత్యున్నత న్యాయమూర్తి పదవిని అధిరోహించటం జీర్ణించుకోలేకనే కదా ఈ ఉన్మాద ధోరణి బయటపడింది. న్యాయస్థానాన్ని గౌరవించవలసిన ప్రథమ బాధ్యత న్యాయవాదుల మీదే ఉంటుంది. తీర్పు ఏ విధంగా ఉన్నా కోర్టును, కోర్టు ఇచ్చే తీర్పును గౌరవించాలని ప్రతి న్యాయవాది బాధ్యతగా తన కక్షిదారులకు తెలియజేయాలి. కానీ, న్యాయవాదులు, న్యాయమూర్తుల మీద దాడికి దిగటం అత్యంత గర్హనీయమైన చర్య ఇది రాజ్యాంగానికి సవాల్ విసరటమే. సదరు నిందితుడిని పట్టుకొని ఉండవచ్చు. అతనికి శిక్ష పడవచ్చు. కానీ, విషపూరితమైన ఈ ఉన్మాదం అనే భావజాలాన్ని ఎలా ఎదుర్కోవాలి? దీన్ని సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తి న్యాయవ్యవస్థకు ఉన్నది. కానీ, ఆ అవకాశాన్ని కోర్టు చేజార్చుకున్నది. పదవీ విరమణ తర్వాత అందే ఆకర్షణలకు న్యాయమూర్తులు అతీతులు కాదని నిరూపించారు మన పాలకులు. ఈ మధ్యకాలంలో గట్టిగా మాట్లాడవలసిన సందర్భాల్లో కోర్టు గొంతు మూగపోయినట్టు అనిపిస్తుంది సామాన్య ప్రజానీకానికి. ఇక్కడ మరో విషయాన్ని ప్రస్తావించాలి. కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు

## దండారి ఉత్సవాల్లో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





**అక్షర విజేత: అదిలాబాద్ జిల్లా బ్యూరో :** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని రెంగన్వాడీ గ్రామంలో, నిర్వహించిన దండారి ఉత్సవాల్లో, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుస్సాడీ నృత్యాలతో ఆదివాసులు ఆడే గజేందర్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం పూల మాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివాసులతో కలిసి ముచ్చటించారు. సమస్యలు ఏం ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. మన సంప్రదాయాలను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పటేళ్లు,దేవరీ,మహాజన్ నాయకులు ఆడే జనార్ధన్, రాథోడ్ సుభాష్ ,రాథోడ్ మదుకర్ ,ఆడే వినాయక్, శ్యామ్ రావు ,కబీర్దాస్, .సురేష్ ,ఆడే గణేష్ ,సంతోష్,శంకర్, ఆడే రవీందర్, బీంరావు,రాజ్ కుమార్ రాహుల్ ,సురేష్ నాయకులు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో మంత్రులు దామోదర రాజనర్సింహ,శ్రీహరి తదితరులకు ఘన స్వాగతం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మంత్రులను కలుసుకున్న కాంగ్రెస్ నాయకులు





**అక్షరవిజేత,షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో శుక్రవారం ఉదయం రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ వాకిట శ్రీహరి, నారాయణ పేట మహిళా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తదితరులను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వాగతం పలికారు. మక్తల్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా మంత్రులు దామోదర్ రాజనర్సింహ వాకిట శ్రీహరి తదితరులు ఉమ్మడి పాలమూరు జిల్లాకు వస్తున్న నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వద్ద కేశపేట బైపాస్ రోడ్డులో కాన్వాయ్ కాసేపు ఆపి స్థానిక కాంగ్రెస్ శ్రేణులను ఎమ్మెల్యే వేల్లపల్లి శంకర్ తదితరులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు పూల బొకేలతో ఘనంగా సంబంధించి ఆహ్వానించారు. మంత్రుల రాక సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా మండలాల నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు మంత్రులను సన్మానించారు.

## మాగంటి సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలి

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి





**అక్షరవిజేత,షాద్నగర్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు సోమాజిగూడ డివిజన్లోని పోలింగ్ బూత్ 277 మరియు 279 లో అంబేద్కర్ నగర్లో మైనార్టీ నాయకులను కలిసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మాగంటి సునీతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వారిని అభ్యర్థించారు. ప్రచారంలో స్థానిక మరియు వార్డు ఇన్చార్జిలు నాయకులు జడ్పి టిసి రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సి.పీ.ఆర్ పై అవగాహన సదస్సు





**అక్షర విజేత అదిలాబాద్ జిల్లా బ్యూరో :** అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలము లోని జడ్ . పీ.ఎస్.ఎస్ పాఠశాలలో డాక్టర్ భీంరావ్ సమక్షంలో 108 సిబ్బందితో కార్డియో పల్మ్ నరి రిసస్కి టేషన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. 108 ఇ . యం.టీ సతీష్ వివరిస్తూ బేసిక్ లైఫ్ సపోర్ట్ అనగా, మన కళ్ళముందే ఎవరైనా కొలప్స్ అయితే సడెన్ గా గుండెపోటుతో పడిపోతే చేసి 85%కొలప్స్ అయిన వ్యక్తిని కూడా తిరిగి ప్రాణాలు రక్షించ వచ్చు అని విద్యార్థుల ముందు డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో యం . ఇ.ఓ రాంకిషన్,ప్రధానోపాధ్యాయులు భూమన్న,ఉపాధ్యాయులు రమేష్,భగత్.బాపురావ్,శ్రీనివాస్ 108 సిబ్బంది పైలెట్ నవీన్ కుమార్, మహేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర









### డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు.

### పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా ఇన్ ఫ్రా పెంచుకోవాలి

### సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు.

### ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రతిపాదనలు సిద్ధం చేయండి.

### డయల్ 1912 ప్రతిష్టాత్మకమైనది పరీక్షించేందుకు నేనే స్వయంగా ఫోన్ చేస్తా.

### విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక యఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ పని తీరుపై సమీక్షించిన డిప్యూటీ సీఎం.

**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సీఎం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ**

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అందిన ప్రతి సలహా నోట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కోరిన విధంగా భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్టడీ చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాల దృష్ట్యా రెండు 400 కేవి సబ్ స్టేషన్ లను మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 5 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, ప్రతి యంగ్ ఇండియా స్కూల్ ఒక గ్రామం తలపిస్తుందని, కొత్త పారిశ్రామిక పార్కులను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ పంపిణీ, రవాణా వ్యవస్థ బలోపేతం చేయాలని అన్నారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు లూజుగా ఉండటం వల్ల ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని, పొలం బాట కార్యక్రమం కింద ప్రతివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ నివారణ చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వరదల, వర్షాల సమయంలో నీటిలోనే వెళ్లి మన విద్యుత్ సిబ్బంది పనిచేసి రికార్డు సమయంలో విద్యుత్ పునరుద్ధరణ చేస్తున్నారని అన్నారు. ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బంది కృషి ఫలితాన్ని కొద్దిమంది తమ స్వార్థం కోసం చెడగొట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పని చేస్తూ విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. గతంలో సంవత్సరాలుగా పదోన్నతులు, బదిలీలు జరగలేదని, మన ప్రజా ప్రభుత్వంలో పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా జరిగాయని, ఇటీవల డైరెక్టర్ల నియామకం కూడా చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు లైన్ మెన్ నుంచి సీఎండి వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తే మంచి ఫలితాలు మన విద్యుత్ శాఖ సాధిస్తుందని అన్నారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిబ్బందికి యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. 1912 నెంబర్ ను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం కావాలని అన్నారు. డయల్ 1912 కు తానే స్వయంగా ఫోన్ చేసి పరీక్షిస్తానని డిప్యూటీ సీఎం అన్నారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు రావద్దని, వ్యవసాయ విద్యుత్ నూతన కనెక్షన్ దరఖాస్తులను త్వరగా మంజూరు చేయాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నీటి పారుదల మేజర్ కాల్వలు, భూముల వద్ద సోలార్ విద్యుత్ ప్యానల్స్, మీడియం ప్రాజెక్టుల వద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దేవాదాయ భూములలో కూడా సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచడం వల్ల తక్కువ ధరకు సరఫరా చేయవచ్చని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలోని కొన్ని గ్రామాలలో పూర్తి స్థాయి సోలార్ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయానికి కూడా ఆసక్తి గల వారికి సోలార్ విద్యుత్ పంపు సెట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. గృహజ్యోతి లబ్దిదారులకు జీరో బిల్లు అందిస్తూ ప్రభుత్వం నెలకు ఆ కుటుంబానికి ఎంత బిల్లు ప్రభుత్వం చెల్లిస్తుందో తెలియజేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.

**ఎన్.పి.డి.సి.ఎల్. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ**

గత సమ్మర్ లో మనకు ఎక్కడా ఇబ్బంది రాలేదని, రాబోయే వేసవి కాలం కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా సబ్ స్టేషన్ దెబ్బతింటే సత్వరమే ఇతర సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగేలా వ్యవస్థ 90 శాతం పైగా ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఎమర్జెన్సీ వాహనాలను అన్ని పరికరాలతో అందుబాటులో పెట్టుకున్నామని, వీటికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతివారం పొలంబాట నిర్వహించి లూజు వైర్ల సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద రెండు ఉమ్మడి జిల్లాలలో దాదాపు 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 వేల కోట్ల రూపాయలను డిస్కంలకు ప్రభుత్వం గృహ జ్యోతి క్రింద విడుదల చేస్తున్నదని అన్నారు. 54 కోట్లు ఖర్చుపెట్టి ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.విద్యుత్ సిబ్బందికి కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించామని అన్నారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ ఎదగాలనే విజన్ తో మనం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామని, దీనిలో విద్యుత్ సంబంధిత ఇన్ ఫ్రా పెంచడం చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లాలో నూతనంగా ఒక చోట 400 కేవి సబ్ స్టేషన్, రఘునాథ పాలెం యంగ్ ఇండియా సమీకృత గురుకులాల సమీపంలో మెడికల్ కాలేజీ, స్టేడియం రాబోతున్నాయని, అక్కడ 33/11 కేవి ఇండోర్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు. ప్రతి యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా అవసరం ఉన్న చోట్ల సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. రోజు రోజుకి విస్తృతంగా పెరుగుతున్న ఖమ్మం నగరంలో మయూరి సెంటర్, బస్టాండ్ ఏరియాలో డిమాండ్ పెరగడం వల్ల విద్యుత్ అంతరాయం వస్తున్నాయని, అక్కడ బస్టాండ్, ఎన్.ఎస్.పి. భూమి ఉందని, అక్కడ ఇండోర్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్స్ వేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పవర్ ఇన్ ఫ్రా సంబంధించి భూ కేటాయింపులు సత్వరమే జరిగేలా ప్రాధాన్యతతో పని చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డైరెక్టర్ లు వి. మోహన్ రావు, వి. తిరుపతి రెడ్డి, టి. మధుసూదన్, సి. ప్రభాకర్, సిఈలు టి. సదర్ లాల్, కె. తిరుమల్ రావు, రాజు చౌహాన్, ఆర్ చరందాస్, ఉమ్మడి జిల్లా ఎస్.ఈ. లు, డి.ఈ. లు, ఏ.డీ.ఇ. లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న జరిగే బంద్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు...

### బంద్ కు వర్తక, వ్యాపార వర్గాలు సహకరించాలి .

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా బంద్ లో పాల్గొంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన వర్గాలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును గవర్నర్, రాష్ట్రపతులు ఆమోదించకుండా బిల్లును పక్కకు పెట్టడం దురదృష్టకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల చట్టం చేయకుండా అడ్డుకుంటూ తెలంగాణలో మాత్రం బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇస్తామని బిజెపి చెప్పడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుపడుతుంది బిజెపి ప్రభుత్వమే అన్నారు.77 ఏళ్ల భారతదేశ స్వాతంత్రంలో వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో సరైనరిజర్వేషన్లుకేటాయించకుండా తీవ్రమైనఅన్యాయానికి గురి చేస్తూ ఆర్థికంగా సామాజికంగ రాజకీయంగా అనగతొక్కుతున్నారు, తెలంగాణలో రాజుకున్న బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి శగతగిలే విధంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు, రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నదని, బీజేపీ పార్టీ నాయకులు, ఎంఎల్ఏలు, ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్కు, రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులురాకుండా, బీసీలకు రిజర్వేషన్లు అమలు కాకుండా కేంద్రప్రభుత్వం అడ్డు కుంటున్నటున్నదని విమర్శించారు. దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదా పడ్డాయన్నారు. ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లీగల్గా

# చీఫ్ జస్టిస్ బి. ఆర్





### గవాయి పై దాడి చేసిన వ్యక్తి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలిలిలి

### ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు

### యాతాకుల రాజన్న మాదిగ

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట తాసిల్దార్, కార్యాలయం ముందు ఎం.ఆర్.పి.ఎస్ ఎంఎస్పి నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం దళితుల ఆత్మగౌరవ నిరసన నిర్వహించడం జరిగింది.అక్టోబర్ 7, 2025 న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి చేయడం దుర్మార్గమని చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరిక మైనదని. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందని దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందిఅన్నీ. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారు. కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి జరిపించాలని డిమాండ్ చేశారు ఇలాంటి చర్యలకు పాల్పడిన రాకేష్ కిషోర్ ని దేశద్రోహిగా పరిగణించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం అని సూర్యాపేట తాసిల్దార్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం అనంతరం డీటీ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లోఎంఎస్పి ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మంద బిక్షం మాదిగ నాయకులు వల్దాస్ జానీ జె మాదిగ, చెరుకు వెంకటయ్య మాదిగ, మొండికత్తి గోపీచంద్ ,మొండికత్తి మనోజ్ సి హెచ్.రాంబాబు మాదిగ ములకలపల్లి పరశురాం మాదిగ మౌనికత్తి వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరగాలి

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా పాలనాధికారి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను రిజిష్టర్ లలో నమోదు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన మీదట వారికి రసీదులు అందించాలని, సదరు రైతు వివరాలు క్రాప్ బుకింగ్ డేటాలో నమోదై ఉన్నాయా అని పరిశీలించుకోవాలని సూచించారు. మోస్రా, చందూర్, వర్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఆయా కేంద్రాలలో ఇప్పటివరకు ఎంత పరిమాణంలో వరి ధాన్యం సేకరించారు, ఎన్ని లారీల లోడ్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లలో అన్ని వివరాలు సక్రమంగా రాయాలని, ట్రక్ షీట్లు వచ్చిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని అన్నారు. ప్రతి కేంద్రంలో సరిపడా గన్ని బ్యాగులు, గ్రెయిన్ క్యాలీపర్లు, మాయిశ్చర్ మీటర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోడింగ్, అన్ లోడింగ్ లో జాప్యం జరగకుండా సరిపడా హమాలీలను నియమించుకోవాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అన్ని కేంద్రాలకు అవసరమైన మేర టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పంపాలన్నారు. లారీల కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. కొనుగోలు కేంద్రాల ఆవరణలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపరిచిన ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చి పూర్తిస్థాయి మద్దతు ధర పొందాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ కోసం ఈసారి జిల్లాలో 670 పైచిలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 300 వరకు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. వరి కోతలు పూర్తయ్యి, ధాన్యం దిగుబడులు రావడం ప్రారంభం అవుతున్న విధంగా ఆయా ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు తెచ్చిన ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్నట్లయితే, వెంటనే తూకం జరిపి, నిర్దేశిత రైస్ మిల్లులకు పంపడం జరుగుతుందని అన్నారు. మొక్కజొన్న పంట సాగు చేసిన ప్రాంతాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, సహకార శాఖ అధికారి అంబర్ సింగ్, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కులకర్ణి సురేష్, స్థానిక అధికారులు ఉన్నారు.

# ఐరాడ్ ఈడార్ లను విజయవంతంగా నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు










## మోడల్ జిల్లాగా ఏర్పాటుకు కృషి

### పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మన తెలంగాణ రాష్ట్రంలో ఐరాడ్ ఈడార్ ప్రాజెక్టుని నిజామాబాద్ జిల్లాలో జులై 2021 నుండి రోడ్డు ప్రమాదాల నివారణకు వాటిలో తీసుకోవలసిన జాగ్రత్తల కొరకు డేటా అనాలసిస్ కొరకు మొట్టమొదటిసారిగా భారతీయ ప్రభుత్వం అమలు చేసిందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో వివిధ డిపార్టుమెంటుల సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకోవలసిన జాగ్రత్తలు అవగాహణ శిక్షణ సామూహిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ ప్రాజెక్టులో పోలీస్ శాఖ, ట్రాన్స్ పోర్ట్ శాఖ, ఆరోగ్య శాఖ రహదారుల శాఖల సమస్వయంతో పనిచేస్తాయి. ఈ ప్రాజెక్టులో నిజామాబాద్ జిల్లాతో పాటు ఇతర జిల్లాలు అన్నీ కూడా మొదలు పెట్టినప్పటికీ నిజామాబాద్ జిల్లా ప్రగతిపథంలో దూసుకెళ్తుంది. నిజామాబాద్ జిల్లా తెలంగాణలో ప్రపాత్తమంగా మార్చ్ 23 నాటికి ప్రతీ విభాగాన్ని ఈ ప్రాజెక్టుకి అనుసంధానం చేసింది. దీని వలన ప్రప్రథమంగా ఐరాడ్ ఈడార్ అప్లికేషన్ ఉపయోగించి, బ్లాక్ స్పాట్స్ అనగా అత్యధిక ప్రమాదాలు జరిగే ప్రదేశాలు. మన నిజామాబాద్ జిల్లాలో బీటా వెర్షన్ ఉపయోగించే అతికొద్ది జిల్లాలలో ఒకటి అందువలన మనం తెలంగాణలో ఇతర జిల్లాలతో పోల్చినప్పుడు అందరికంటే ముందు ప్రగతిపథంలో దూసుకువెళ్తునాం. ఈ ప్రాజెక్టులో భాగంగా తెలంగాణలోనే మొదటిసారిగా 50 కంటే ఎక్కువ ప్రమాదస్థలాలను జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ కమిషనర్ కలిసి సందర్శించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్ప డం జరిగినది. దాదాపు 200 కన్న ఎక్కువ రోడ్డు ప్రమాద అవగాహన కార్యక్రమాలు పాఠశాలలు, కాలేజీలు సామూహిక ప్రదేశాలలో వివిధ శాఖల సమన్వయంతో 2021 నుండి ఇప్పటివరకు నిర్వహించడం జరిగినది. అవగాహన కార్యక్రమాలే కాకుండా వినూత్న రీతుల్లో ముందు కెళుతూ ఆర్మూర్ జక్రాన్ పల్లి, ఎడ్పల్లి నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిల్లో ప్రమాదాల నివారణకు డమ్మీ రోడ్డు ప్రమాద ప్రదర్శనని నిర్వహించడం జరిగిందని తెలిపారు. దీని వలన ఆ ప్రదేశంలో ప్రమాదాలు గననీయంగా తగ్గాయని తెలిపారు. మన నిజామాబాద్ జిల్లాని మోడల్ జిల్లాగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర స్థాయిలో పోలీసు ట్రాన్స్ పోర్టు విభాగాల అధికారులకు శిక్షణ కార్యక్రమాలను ఇవ్వడం జరిగినది. మన కార్యక్రమాలని ఎన్.ఐ.సి వెబ్సైట్ 2023లో ఈ విషయాన్ని ప్రచురించారు. ఇందులో ఐరాడ్ ఈడార్ ప్రాజెక్టు గురించి ప్రచూరించడం జరిగినది. ఈ కార్యక్రమం ముందుకు వెళ్లడానికి వివిధ విభాగాల సహకారంతో పాటు డిసిఆర్బి సహకారం గణనీయంగా ఉంటుందనితెలిపారు. ఇట్టి వివిధ విభాగాల సహకారంతో 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ఏడు శాతం మరణాలు తగ్గినాయి. ఇది డిసెంబర్ చివరివారం వరకు 20 శాతం తగ్గేలా ప్రణాళికలు రూపొందించ బడుతున్నాయి. భవిష్యత్తులో ప్రమాదాల నివారణతో పాటు ప్రమాదంలో బాధితులకి వారికి అందించే సమయంలో కూడా ముందుంటూ యువతకు, విద్యార్థులకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తూ నిజామాబాద్ జిల్లాను "మోడల్ జిల్లాగా" సాగించేలా ప్రణాళికలు రూపొందించ బడుతున్నాయని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# తెలంగాణ జాగృతిలో పలువురు నాయకుల చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన కల్వకుంట్ల కవిత







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ జాగృతిలోకి వివిధ పార్టీల నాయకులు చేరారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఉప్పల్, నాంపల్లి, చార్మినార్ నియోజకవర్గాలకు చెందిన పలువురు నాయకులు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత వారికి జాగృతి కండువాలు కప్పి ఆహ్వానించారు. జాగృతి నాయకులు గోపు సదానందం, పడాల మనోజ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు శర్మన్, సురేశ్ రామారావు, సతీశ్, అనిల్, రాజు, బాలకృష్ణ, కృష్ణా నాయక్, రాములు తదితరులు జాగృతిలో చేరారు. ఈ కార్యక్రమంలో జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారితో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కాకతీయ విద్యార్థినిలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కాకతీయ మహిళా జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఎన్నికైనట్లు పాఠశాల వాలీబాల్ కోచ్ సూరజ్ తెలిపారు. ఈనెల 18నుంచి 20వరకు సంగారెడ్డి జిల్లా సదాశివపేట లో జరుగుతున్న 69వ రాష్ట్రస్థాయి అండర్ 19 వాలీబాల్ పోటీలకు కాకతీయ మహిళా జూనియర్ కాలేజ్ విద్యార్థినిలు శ్రీమయి, అమృత ప్రతినిత్యం వహించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం రజినీకాంత్, తేజస్విని, కళాశాల ప్రిన్సిపల్ సందీప్, కోఆర్డినేటర్ శ్రీలత, కళాశాల ఉపాధ్యాయుల బృందం వారిని అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం హర్షించదగ్గ విషయమని వారు తెలిపారు.


# సెపక్ తక్రా రాష్ట్ర జట్టుకు జిల్లా క్రీడాకారుల ఎంపిక





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఈనెల 23నుంచి 27వరకు గోవాలో జరిగే 35వ జాతీయస్థాయి టోర్నమెంట్ కు తెలంగాణ జట్టుకు జిల్లా నుండి ముగ్గురు క్రీడాకారు ఎంపిక కావడం జరిగింది. పురుషుల విభాగంలో ఉదయ్ కుమార్, మహిళల విభాగంలో పూజిత, లాస్య ప్రియ ఎంపికైనట్లు జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాదరి సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 21, 22 తేదీలో వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన టోర్నమెంట్లో జిల్లా జట్టు మహిళల విభాగంలో మొదటి స్థానం కైవసం చేసుకుంది. పురుషుల విభాగంలో జిల్లా జట్టు మూడో స్థానం తీసుకొని రాష్ట్ర జట్టుకు ఉదయ్ కుమార్ ఎంపికయ్యాడు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23 నుంచి 27 వరకు గోవాలో జరిగే 35వ సెపక్ తక్రా సీనియర్ నేషనల్ టోర్నమెంట్ లో పాల్గొంటారు. రాష్ట్ర జట్టుకు క్రీడాకారులు ఎంపిక పట్ల జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్ష,,కార్యదర్శులు కేశ వేణు, సంజీవ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# బీసీ పొలిటికల్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షులుగా విజయ్ కుమార్ గౌడ్



**అక్షర విజేత కృష్ణ :** బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మెన్ బాలగొని బాలరాజు గౌడ్ మరియు బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కోర్ కమిటీ నాయకులు ఆయిలీ వెంకన్న గౌడ్, కోర్ కమిటీ సభ్యుడు బైరూ శేఖర్ (బైరన్న) ద్వారా నియామక పత్రం అదించారు విజయ్ గౌడ్ మాట్లాడుతూ బీసీ 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం, బీసీ ల రాజకీయ,ఆర్థిక, సామాజిక, విద్యా ఉద్యోగ, అవకాషాల కోసం, బీసీ ల ను చైతన్యం చేయడంలో బీసీ భావజాల వ్యాప్తి జిల్లా మండల గ్రామ స్థాయి వరకు, తీసుక వెల్లడం లో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, బీసీ ల,రాజకీయ విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్స్ సాధించే వరకు పోరాటం చేస్తానని నా మీద నమ్మకంతో పెట్టిన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహస్థాననీ నాకు ఈ బాధ్యతలు అప్పగించిన పెద్దలకు మరో సారి కృతజ్ఞతలు తెలిపారు

# ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ అభినందనీయం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో 8వ తరగతి ఎన్ఎంఎంఎస్ ఎంట్రన్స్ కు సంబంధించిన స్టడీ మెటీరియల్ పంపిణి అభినందనీయమని, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ మెంటల్ ఎబిలిటీలో వెర్బల్, నాన్ వెర్బల్ సంబంధించిన నెంబర్ సిరీస్, ఆల్ఫాబెట్ సిరీస్, వర్డ్ ఎనాలజీ, క్లాసిఫికేషన్, కోడింగ్ డీకోడింగ్, బ్లడ్ రిలేషన్, మిస్సింగ్ క్యారెక్టర్, మ్యాథమెటికల్ ఆపరేషన్, ఇన్ కంప్లీట్ ఫిగర్, కటింగ్ ఫిగర్, డాట్ సిట్యుయేషన్, పేపర్ ఫోల్డింగ్, మిర్రర్ ఇమేజెస్, వాటర్ ఇమేజెస్ మొదలగు అంశాలు ఉంటాయని తెలిపారు ఈ ఎంట్రన్స్ లో మెంటల్ ఎబిలిటీ కి సంబంధించి 90 ప్రశ్నలు సబ్జెక్టుకు సంబంధించి 90 ప్రశ్నలు వస్తాయని తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఎన్.ఎం. ఎం. ఎస్ దరఖాస్తు కు చివరితేదీ 18-10-2025 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ రాంబాబు, అక్షర ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, జాన్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు

# 69వ ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ ఖోఖో క్రీడలు టోర్నమెంట్ కం సెలక్షన్స్

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు







**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం69వ ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి క్రీడలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ 69 వ ఎ జి ఎఫ్ క్రీడల్లో క్రీడాకారులు తమ తమ జోన్లలో జరిగిన కబడ్డీ, ఖో,ఖో క్రీడల్లో అండర్-14, అండర్-17 విభాగాలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లాస్థాయిలో పాల్గొనడం జరిగింది.ఈ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి క్రీడలకు ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని క్రీడలను ప్రారంభించారు.ఈ క్రీడలు జిల్లా యువజన క్రీడా అధికారి చిర్ర రఘు పర్యవేక్షణలో 69వ ఎస్ జి ఎఫ్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ క్రీడలు జిల్లా ఎస్.జి.ఎఫ్. సెక్రెటరీ లావుడ్య జైపాల్ ఆధ్వర్యంలో కబడ్డీ,ఖో-ఖో, వాలీబాల్ క్రీడలుఎంతో ఉత్సాహంగానిర్వహించడం జరిగింది.ఈ క్రీడలలో గణపురం మండల జోన్ క్రీడాకారులు ఉత్తమప్రదర్శన కనబరిచి జిల్లాస్థాయిలో కబడ్డీఅండర్-14 బాలికలమొదటి బహుమతి,కబడ్డీ అండర్- 17బాలురు ద్వితీయ బహుమతి,ఖోఖో అండర్-14 బాలికలు,బాలురు ద్వితీయ బహుమతులు,అండర్-17 బాలురు ద్వితీయ బహుమతి, వాలీబాల్ అండర్-14 బాలురు ద్వితీయ బహుమతి సాధించడం జరిగింది.ఈ క్రీడల లో మండల కన్వీనర్లు, జోనల్ కన్వీనర్లు పాల్గొన్నారు. క్రీడాకారుల గెలుపుకి కృషి చేసిన గణపురం మండల జోన్ పిడి, పి ఈ టి లను ఎమ్మెల్యే అభినందించడం జరిగింది.క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు భోజనవసతి కల్పించడం జరిగింది.

# శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేదే సైన్స్

### మండల విద్యాధికారి నిజాముద్దీన్





**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముడుమాలలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నింగమ్మ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, కిశోర్ కుమార్,పీఆర్టియూ టియస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిత్య జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు సైన్స్ పరిష్కారం చూపుతుందని, ఎవరూ కూడా మూఢనమ్మకాలను విశ్వసించకుండా శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులంతా సైన్స్ ల్యాబ్ ను వినియోగించుకుని భౌతిక శాస్త్రం, జీవశాస్త్రంకు సంబంధించిన అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సైన్స్ కరదీపికలను ఆవిష్కరించి, అథితులను సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుర్మన్న, శ్రీనివాస్, మాధవి,రమేష్, తిమ్మప్ప,మీనా కుమారి,గీత, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈరన్న, దండు శేఖర్, ఉపాధ్యాయులు రాఘవేంద్ర,శివరాజ్,అజయ్,సలీం మరియు గ్రామ యువకులు వై కృష్ణయ్య,డి రాములు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పార్టీలో చేరిన పలువురు నాయకులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నికల వేడి పెరుగుతోంది. ప్రచార కార్యక్రమంలో భాగంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో ఎస్బిహెచ్ కాలనీ పరిధిలో విస్తృతంగా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ డీలక్స్ అపార్ట్‌మెంట్స్ వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వీ.లక్ష్మి, వి.ఆర్. చౌదరి, శివ, అర్చన ప్రకాష్, సమీర్ హుస్సేన్, అలాగే హెూమియోపతి వైద్యురాలు మమత సుధీర్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదే విధంగా ఎన్విరాన్ హౌస్ అపార్ట్‌మెంట్స్ సమీపంలోని నారాయణ, ప్రకాష్ తదితరులు కూడా బీఆర్ఎస్ లోకి ప్రవేశించారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లిహిల్స్ ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రచార సమయంలో నాయకులు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ, వారి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, సంపత్ యాదవ్, వెంకటేష్, ఉమాపతి, లక్ష్మి ఆనంద్, అనిత, అరుణ్ కుమార్, తిరుపతి, సంజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# బిసి 42 శాతం రిజర్వేషన్ కోసం శాంతియుత బంద్ లో పాల్గొనాలి

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుఆకుల సుభాష్ ముదిరాజ్



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం తెలంగాణ రాష్ట్ర బిసి కులసంఘాలు,పార్టీలు బీసీ రిజర్వేషన్ ఒక్కటే ఎజెండాగా18-10-2025 శనివారం రోజునా తలపెడుతున్న బంధును విజయవంతం చేయవలసినదిగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ కోరారు.బి సి రిజర్వేషన్ బీసీ కులాలకు ఎంతో అవసరమని జనాభా ప్రతిపదికన 42% రిజర్వేషన్ కల్పించడం ఎంతో అవసరమని, ఈ బంధుతో మన బలం,మన ఐక్యత, మన వాదం ప్రభుత్వాలకు వెన్నులో వణుకు పుట్టేలా ఉండాలని ప్రతి బి సి బిడ్డ స్వచ్ఛందగా బందులో శాంతి యూతంగా పాల్గొని ఈ మహా యజ్ఞన్ని విజయవంతం చెయ్యాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ కోరారు.

# కార్యకర్తలే జిల్లా అధ్యక్షున్ని ఎన్నుకోవడం సంతోషకరం

రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికలో కార్యకర్తల అభిప్రాయ సేకరణలో భాగంగా డిచ్‌పల్లి,ధర్పల్లి ల లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లలో నిర్వహించిన "సంఘటన్ శ్రీజన్ అభియాన్" సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన "ప్రజాస్వామ్య విధానంలో కార్యకర్తల చేతనే జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకోవడం ఎంతో సంతోషకరం. ఇతర పార్టీల్లోలాగా పై అధికారుల నిర్ణయం కాదు, కార్యకర్తలే తామే నాయకుడిని ఎన్నుకోవడం కాంగ్రెస్ ప్రత్యేకత," అని అన్నారు. అదే విధంగా, నిజామాబాద్ జిల్లాకు అగ్రికల్చర్ కళాశాల కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. అగ్రికల్చర్ కళాశాల నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఏర్పడేందుకు తాను వర్షాకాల శాసనసభ సమావేశాల్లో చేసిన కృషి ఫలించిందని చెప్పారు. 42శాతం బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్ కట్టుబడి ఉంది. కానీ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు దానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు. బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుంది," అని భూపతి రెడ్డి తెలిపారు. అలాగే త్వరలో నిజామాబాద్ జిల్లాకు వెటర్నరీ కాలేజ్ కూడా కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరానని చెప్పారు. ఈ సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, శేఖర్ గౌడ్, మునిపల్లి సాయి రెడ్డి, నగేష్ రెడ్డి, మారా చంద్రమోహన్ రెడ్డి, వేణు యాదవ్ తో పాటు పలు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భార్య మీద కోపంతో.. అత్తింటికి నిప్పు పెట్టిన వ్యక్తి



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలో గురువారం ఒక వ్యక్తి తన భార్యపై కోపంతో అత్తింటికి నిప్పు పెట్టిన ఘటన చోటుచేసుకుంది జైనూర్కు చెందిన ముజాహిద్ బేగ్ ఎల్లాపాటార్కు చెందిన షమాబీ దంపతులు 9 నెలల క్రితం వివాహం చేసుకున్నారు పెళ్లి ఇష్టం లేదని ముజాహిద్ తరచూ గొడవలు పడటంతో 20 రోజుల క్రితం షమాబీ పుట్టింటికి వెళ్లింది దీంతో ముజాహిద్ అత్తింటికి వెళ్లి గ్యాస్ పైపు లీక్ చేసి నిప్పంటించి పారిపోయాడు ఈ ఘటనలో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది పోలీసులు కేసు నమోదు చేశారు

# సాక్షి పై తప్పుడు కేసులు మీడియా గొంతు నొక్కడమే

టీయుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆసిఫాబాద్ సాక్షి దినపత్రిక కి ఒకే కేసులో పదేపదే నోటీసులు ఇవ్వడం మీడియా గొంతు నొక్కడమే అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టియుడబ్ల్యూజే -ఐజేయు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ధ్వజమెత్తారు ఆంధ్రప్రదేశ్ లో సాక్షి దినపత్రిక ఎడిటర్ పై కక్ష సాధింపు చర్యకు నిరసిస్తూ శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యంపై వార్తలు ప్రచురించిన సాక్షి మీడియాపై కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తూ మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడం సిగ్గుచేటు అన్నారు మీడియా స్వేచ్ఛ హరించే విధంగా ప్రభుత్వం పాల్పడడం ప్రజాస్వామ్యానికి ఖూనీ చేయడమేనని అన్నారు వార్తలు రాస్తే భయపెట్టడం కలం పై జులుమేనని అన్నారు వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సాక్షి దినపత్రిక పై కొనసాగుతున్న కక్షపు చర్య మానుకొని సాక్షి దినపత్రిక యాజమాన్యంపై పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనాలు చేపడతామని హెచ్చరించారు జర్నలిస్టుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అంతకముందు సీనియర్ జర్నలిస్ట్ రావుల శంకర్ మాట్లాడుతూ నకిలీ మద్యం పై వార్తలు ప్రచురించిన సాక్షి దినపత్రిక పై కూటమి ప్రభుత్వం కుట్రలు చేయడం పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగించడమే అన్నారు కక్షపు చర్య మానుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీనివాస్ సీనియర్ పాత్రికేయుడు హనమయ్య పాత్రికేయులు సురేష్ చారి శ్రీధర్ రాధాకృష్ణ చారి జానకిరామ్ ఆశిష్ గిరిజ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ కిట్టు అందించిన మాజీ జెడ్పిటిసి దిరిశాల



**అక్షరవిజేత, గంపలగూడెం :** మండలం పరిధిలోని పెద్దకొమిర గ్రామం లో ఉన్న గవర్నమెంట్ కాలేజీ లో శుక్రవారం మాజీ జడ్పీటీసీ సభ్యులు దిరిశాల వెంకట కృష్ణారావు తన తండ్రి జ్ఞాపకార్ధంగా కాలెజీ పిల్లలకు తన సొంత ఖర్చుతో క్రికెట్ కిట్లు అధించారు పిల్లలు చదువు తో పాటు ఆటలలో కూడా రానించాలని కోరారు.

# నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు









రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.

నాణ్యతతో వసతి గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా లక్ష్యం.

నగరంలో త్రాగునీటి పనులకు 220 కోట్లు మంజూరు.

ప్రజల అంగీకారంతోనే రోడ్డు వెడల్పు పనులు.

ముస్తఫానగర్ బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల.

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి, శుక్రవారం స్థానిక ముస్తఫా నగర్ లో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

ముస్తాఫా నగర్ లో బీసి వసతి గృహం కోసం నూతన భవన నిర్మాణానికి మూడు కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం నగరంలో పాతబడి కూలిపోయే స్థితిలో ఉన్న 3 సంక్షేమ హాస్టల్స్ నిర్మాణానికి ప్రభుత్వం మొత్తం 9 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. ఈ హాస్టల్స్ నిర్మాణ పనులు పూర్తి నాణ్యతతో చేపట్టాలని, భవిష్యత్తులో పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రజల అంగీకారం ఉంటే బోనకల్ రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు జరిగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్, చెత్తను రోడ్లు, మురికి కాల్వలలో వేయవద్దని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోకపోతే రోగాల బారిన పడి డబ్బులు అనవసరంగా ఆసుపత్రిలో ఖర్చు అవుతాయని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని త్వరలో త్రాగునీటి సౌకర్యం కల్పన కోసం మరో 220 కోట్లు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎక్కడ ఖమ్మంలో మంచినీటి సమస్య ఉండటానికి వీలు లేదని, ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగు నీరు అందాలని అన్నారు. మనం కష్టపడి సంపాదించిన డబ్బులు పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టాలని, అనవసరంగా ఆసుపత్రుల పాలు చేయవద్దని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు, స్వామి నారాయణ స్కూల్ కూడా త్వరలో రాబోతున్నాయని అన్నారు. పేద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముఖ్యమంత్రి గురుకులాల్లో డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. నగరంలో రోడ్డు వెడల్పు పనులకు ప్రజలు సహకరించాలని, పావలా నష్టపోతే ప్రజలకు రూపాయి వరకు పరిహారం అందిస్తూ ఆదుకుంటున్నామని మంత్రి తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డు వెడల్పు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కార్పొరేటర్లు తమ డివిజన్ పరిధిలో వెడల్పు చేయాల్సిన రోడ్ల వివరాలు అందించాలని అన్నారు. భగవంతుని దయ, ప్రజల ఆశీర్వాదంతో ఖమ్మం జిల్లా పరిధిలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో తనకు భాగస్వామ్యం వహించే అవకాశం లభించిందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఖమ్మం నగరం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్ రోజ్ లీన, కార్పొరేటర్లు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇఇ లు రంజిత్, కృష్ణలాల్, మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు అనుచితం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఎస్పీకి ఫిర్యాదు







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సిఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఎస్పీ కి ఫిర్యాదు చేశామని కామారెడ్డి డిసీసీ అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా డిసీసీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యులు సామాజిక మాధ్యమాల్లో పెట్టిన ప్రోకేటివ్ పోస్టులపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు సోషల్ మీడియాలో వేర్వేరు వర్గాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టడం, శాంతి భద్రతలకు భంగం చేయడం, ప్రభుత్వాన్నిఅపఖ్యాతి పరచడం వంటి విషయాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి, బీఆర్ఎస్ పార్టీ సభ్యులు, అనుచరులు, పార్టీ ప్రతినిధి కల్వకుంట్ల తారక రామారావు మార్గదర్శకత్వంలో, సామాజిక మాధ్యమాల ద్వారా ఉద్దేశపూర్వకంగా దూషణాత్మకమైన, అపప్రథ కలిగించే పోస్టులు చేస్తున్నారని ఎస్పీ దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ ఫిర్యాదు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పై అవమానకరంగా, తప్పుడు ఆరోపణలతో రూపొందించబడి ప్రజల్లో ఉద్రిక్తత, అశాంతిని సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు ఈ పోస్టులు కనిపిస్తున్నాయని తెలిపారు. ఆ పోస్టులలో నిరాధార ఆరోపణలు, అసభ్య పదజాలం, తప్పుదారి పట్టించే కథనాలు ఉండి, ఇవి ముఖ్యమంత్రి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో ప్రజల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా ఉన్నాయి. ఇలాంటి పోస్టులు ముఖ్యంగా ట్విట్టర్ (%ఠ%) వంటి అధికారిక సామాజిక మాధ్యమ వేదికలలో విస్తృతంగా ప్రచారం చేయ బడుతున్నాయి. ఈ పోస్టులు బీఆర్ఎస్ పార్టీ అధికారిక హ్యాండిల్‌లో, కేటీఆర్ ఆయన అనుచరుల ద్వారా పోస్ట్ చేయబడ్డాయని తెలిపారు. సంబంధిత పోస్టుల లింకులు టెక్స్ట్ మెసేజ్లు ఎస్పీకి సమర్పించారు. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని, సంబంధిత బిఎన్ఎస్ఎస్ సమాచార సాంకేతిక చట్టాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పామని తెలిపారు. ఈ పోస్టుల లింకులను అందజేస్తూ, వాటిపై దర్యాప్తు జరిపి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. గతంలో కూడా ఇలాంటి ఫిర్యాదులు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ తగిన చర్యలు తీసుకోబడలేదని తెలిపారు. ఈసారి వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పండ్ల రాజు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్, రవీందర్ గౌడ్, సిరాజుద్దీన్, సర్వర్, చందు, సత్యం, రఫీ, అజ్మత్, లక్కపత్తిని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలి తహసిల్దార్ సరిత





**అక్షర విజేత మునగాల:-** మునగాల మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ఆవరణంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో మునగాల మండల తాసిల్దార్ సరిత, మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు, ఎంపీడీవో. రమేష్ దీన్ దయాల్ సంయుక్తంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు ముఖ్యం. కానీ ప్రస్తుత కాలంలో విద్యార్థులు చరవాణిలకు ఆకర్షులై క్రీడలకు దూరమవుతున్నారు. ఫలితంగా శారీరక దృఢత్వం కోల్పోతున్నారనేది వాస్తవం. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతు కోదాడ నియోజకవర్గ స్థాయి అండర్- 14, 17 బాలురు బాలికల విభాగంలో ఖో.ఖో క్రీడల్లో మొత్తం 28 టీములు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.50 మంది పీఈటీలు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో సెలెక్ట్ అయిన టీము జిల్లా స్థాయిలో పాల్గొంటారని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రటరీ సూర్యపేట ఎం కిరణ్ కుమార్, పి ఈ టి, సంఘం అధ్యక్షులు ఐతగాని శ్రీనివాస్, బ్రహ్మారెడ్డి, మునగాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సైదయ్య, అట్లాంటిక్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, పిడి ఎండి. అజం బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందుకు ఎస్సీ మోర్చా పూర్తి మద్దతు

బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా నాయకులు బిసి బందులో పాల్గొనాలి

బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** 18న తలపెట్టిన బీసీ బందుకు బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా పూర్తి మద్దతు తెలుపుతుందని బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య అన్నారు. శుక్రవారం బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య మీడియాతో మాట్లాడుతూ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు న్యాయబద్ధమైనవని, వారికి మద్దతుగా బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నారని, వారికి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని అన్నారు. బిజెపి పార్టీ బీసీల వైపే ఉంటుందని, బీసీలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు.

# సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపైన దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి

తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ %ఽ% ఎంఎస్పి, అనుబంధ సంఘాల నాయకులు



**అక్షర విజేత మునగాల:-** మునగాల:మండలకేంద్రం లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జస్టిస్ బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ. తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తూ వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ స్వప్నకు అందజేశారు, ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యాపేటజిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం. ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,లు మాట్లాడుతూ, సుప్రీం కోర్ట్ జస్టిస్ బిఆర్ గ వాయి పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి అరెస్టు చెయాలి, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి, వారికి కూడా శిక్ష పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలి, సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలి తెలిపారు, ఈకార్యక్రమంలో వీహెచ్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ, బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు గోవింద చారి,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాలనాయకులు కత్తి వెంకటేశ్వర్లు, జిల్లపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందును విజయవంతం చేయాలి

మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** 18న తలపెట్టిన బీసీ బందును విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మోమిన్ పేట్ మండల మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించినందున బీసీలకు న్యాయం జరుగుతుందని ఆశించామని అన్నారు. రాజకీయాలకతీతంగా బీసీలందరూ బందులో పాల్గొని మన హక్కులను మనము సాధించుకోవాలని అన్నారు. బీసీలకు వ్యతిరేకంగా కొన్ని రాజకీయ శక్తులు కోర్టుకు వెళ్లడంతో బిసి రిజర్వేషన్లకు అడ్డంకి ఏర్పడిందని సూచించారు. రాష్ట్రంలోని బీసీ సంఘాల నాయకులు అందరూ ఏకమై బందును విజయవంతం చేయాలని అన్నారు.

# బిఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి







## తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన, వినతి పత్రం

### ఎం ఆర్ పి ఎస్ వికారాబాద్ మండల ఇన్చార్జి శ్రీనివాస్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** అక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి ఆర్ గవాయ్ బెంచ్ మీద లాయర్ వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరిన దాడికి పాల్పడడం సరి కాదని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల ఇన్చార్జ్ శ్రీనివాస్ అన్నారు.చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైందనీ ,ఈ దాడి అప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం, మీద జరిగిన దాడిగానే ఉన్నదనీ అన్నారు.ఈ దాడి సమస్త భారతీయులను బాధకు గురిచేసిందనీ ,దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసిందనీ ఆవేదనను వ్యక్తం చేశారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి.. అందుకే అహంకారపూరితంగా ఈ దాడికి తెగబడ్డారనీ అన్నారు. ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలనీ,దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలనీ ,అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజా స్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలనీ అన్నారు. ఇలాంటి ఘటనలో ఉన్నత న్యాయస్థానాల్లో పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలనీ ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోరుతున్నామనీ అన్నారు.మన డిమాండ్ లతో స్థానిక వికారాబాద్ మండలం కేంద్రంలోని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ, మాదిగ, మహిళ సమాఖ్య జిల్లా నాయకురాలు పుష్పరాని, మాదిగ, మహిళా సమాఖ్య నాయకురాలు కేశపల్లి సునీత రాములు, విహెచ్పిఎస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనందం, వి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్, అయూబ్ చంద్రకళ యాదమ్మ వసంత, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల్లో చదువు, ఉద్యోగం చేసే వారికి తేలికగా వీసాలు ఇప్పించడం

### ఆర్ఐ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ముఖ్య ధ్యేయం





**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నేటి తరం యువత విదేశాల్లో చదువు కొనసాగిస్తూ అక్కడే ఉద్యోగాల్లో స్థిరపడానికి ఆర్ ఐ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఇకపై చక్కని వేదికగా నిలుస్తుందని ఆ సంస్థ అధినేత ప్యాట రవి పేర్కొన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్డు ప్రాంతంలో ఆర్ఐ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సంస్థను ఆ సంస్థ అధినేత ప్యాట రవి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూఎస్ఏ, ఆస్ట్రేలియా, యూకే, కెనడా ఇతర దేశాలలో ప్లేస్మెంట్ కల్పించడానికి, నిజామాబాద్ నగర వాసులకు ముఖ్యంగా యువతకు విదేశాలలోనే చదువుకుంటూ అక్కడే వివిధ ఉద్యోగాలలో స్థిరపడాలనుకునే వారికి తమ సంస్థ వర్క్ వీసా, స్టూడెంట్ వీసా, తదితర వేషాలు తమ సొంత ద్వారా గ్యారెంటీ తో ఇలాంటి మోసపూరితమైన వీసాలు లేకుండా ఒరిజినల్ వీసాలు అందిస్తామని ఆయన వివరించారు. జిల్లా వాసులు తాము కలలుగానే విదేశాల్లో చదువు ఉద్యోగం అక్కడే స్థిరపడాలనుకునే వారికి తమ సంస్థ చక్కని వేదికగా నిలుస్తుందని దీన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 18న జరగబోయే బీసీ బందుకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు

### పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** 18న జరగబోయే బీసీ బందుకు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ అన్నారు. శుక్రవారం స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ మాట్లాడుతూ, బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లు న్యాయమైనవనీ ,ఎమ్మార్పీఎస్ సంపూర్ణంగా వారికి మద్దతుగా 18న జరగబోయే బందులో పాల్గొంటారని అన్నారు. బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల పైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వాళ్ళ అధిష్టానాన్ని ఒప్పించి కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి బీజేపీపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్లో బిల్లు పెట్టే విధంగా చొరవ తీసుకోవాలని చెప్పేసి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి భారతీయ జనతా పార్టీ నుంచి కేంద్ర మంత్రులుగా వ్యవహరిస్తున్న సీనియర్ నాయకులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వారి పార్టీ వైఖరిని సత్వరమే తెలియజేసి అధికారంలో ఉన్నటువంటి పెద్దలపై ఒత్తిడి తెచ్చి అవసరమైతే అత్యవసర పార్లమెంటు సమావేశాలు నిర్వహించి బిల్లు పెట్టుటకై చొరవ తీసుకోవాలని రాష్ట్ర బిజెపి పెద్దలకు డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్,ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి శ్రీనివాస్, జిల్లా మహిళా నాయకురాలు పుష్ప రాణి, మండల మహిళా నాయకురాలు కేశపల్లి సునీత రాములు, విహెచ్పిఎస్ నాయకులు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి యాదవ్, లక్ష్మణ్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు, మారుతి కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు ముదిరాజ్ టౌన్ అధ్యక్షులు బిఆర్ శేఖర్ నియోజకవర్గం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో విద్యార్థులకు చేతిరాత పోటీలు



**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూరు లో గల మోడల్ స్కూల్ లో శుక్రవారం హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6నుండి 10వ తరగతి విద్యార్థులకు చేతిరాత పోటీలు నిర్వహించి చేతిరాత లో మంచి ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాములు చేతుల మీదగా విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేర్చుకున్న విషయాన్ని రాయడం వల్ల ఎక్కువ కాలం గుర్తుంటుందని,రాయడం వల్ల మెదడులోని వివిధ భాగాలు యాక్టివేట్ అవుతాయని,అందమైన రాత పరీక్షలో మంచి మార్కులు పొందడానికి సహాయ పడుతుందని,అందమైన చేతిరాత మనసుకు ప్రశాంతతను ఇస్తుందని, అకాడమిక్,డిస్క్రిప్టివ్ పరీక్షలకు చేతిరాత చాలా ఉపయోగపడుతుందని, తరచుగా రాస్తూ ఉంటే అందమైన రాత రాయవచ్చని తెలిపారు.మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చేస్తున్నటువంటి విద్యాపరమైన సేవా కార్యక్రమాలను అభినందించారు.అనంతరం చేతిరాతలో మంచి ప్రతిభ కనబరిచిన కౌశిక్,బి కావ్య శ్రీ, సిహెచ్ మేఘ శ్రీ, జీ విద్యా హర్షిత్,ఎస్ స్వాతిక,ఏ అశ్వంత్ రెడ్డి, ఎన్ అనుశ్రీ, జే రోహిణి, ఆర్ స్పందన, పి అక్షితలను అభినందించారు.ఈ కార్యక్రమంలో పి.రాములు,ఇర్షాద్ అలీ, వేణు నవీన్,ఝాన్సీ, కళ్యాణి ఇతర సిబ్బంది పాల్గొన్నారు .

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ఇద్దరికి 2 రోజుల జైలు శిక్ష, 8 మందికి జరిమానా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపిన పట్టుబడిన 10 మందికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జాన్ మేడం విచారణ అనంతరం ఇద్దరికి 2 రోజుల జైలు శిక్ష, 8 మందికి జరిమానా విధించారని ఎసిపి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 10 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్ వారికి శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జాన్ మేడం ముందర హాజరుపరచగా 8 మందికి రూ.10500 విధించగా, కొండేటి గోపి (చిన్నాపూర్) అను వ్యక్తికి 2రోజుల జైలు శిక్ష, పోతురాజు అమృత్ (కోటగల్లి) అను వ్యక్తికి నాలుగు రోజుల రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# పత్తి రైతులు కపాస్ కిసాన్ మొబైల్ యాప్ ను నమోదు చేసుకోవాలి.. ఏవో బి సాయి శివ



**అక్షర విజేత ఎర్రుపాలెం :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ అనే మొబైల్ యాప్ ద్వారా రైతుల యొక్క మొబైల్ నంబర్ లాగిన్ అయ్యి స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుందని ఎర్రుపాలెం మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ శుక్రవారం పత్తి రైతులకు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఎర్రుపాలెం మండలంలోని పత్తి పంట వేసిన వ్యవసాయదారులు ఈ సీజన్ నుంచి పత్తి అమ్మకాలు జరుపు కోవాలంటే మీ మీ సంబంధిత ఏ ఈవోలు దగ్గరకు వెళ్లి పంట నమోదు వెబ్సైట్లో మీ యొక్క మొబైల్ నెంబరు సరిగ్గా ఉందో లేదో సరి చూసుకోవాలన్నారు. మొబైల్ నెంబరు తప్పులు వలన పత్తి పంట సిసిఐలో అమ్ముకోటం వీలుపడదని అందుకు రైతులందరూ ఈ కీలక విషయాన్ని గమనించి మీ మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గరికి వెళ్లి ఈ నెల 24వ తేదీ లోపు మీ ఫోన్ నెంబర్లను తప్పులు లేకుండా చూసుకోవాలని మండల వ్యవసాయదారులకు ఆయన విజ్ఞప్తి చేశారు

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై జరిగిన దాడి అమానుషం.. ఎమ్మార్పీఎస్



**అక్షర విజేత ఎర్రుపాలెం :** భారత అత్యున్నత న్యాయస్థాన మైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై ఒక మూరు?డు చేసిన దాడి యావత్ న్యాయస్థానంపై జరిగిన దాడిగా ఎమ్మార్పీఎస్ అభివర్ణించింది. మాదిగల ఆరాధ్యదైవం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయం ముందు ఎర్రుపాలెం ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు చింతిరాల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలిపి తాసిల్దార్ లేని కారణంగా యు డి సి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2025అక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలువింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే ఉన్మాది ఆయన పై షూ విసిరి దాడికి దిగటం దళిత న్యాయవాది పై జరిగిన అనాగరిక చర్యన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆ సీటుపై కూర్చోవడం జీర్ణించుకోలేని ఆధిపత్యపు ఉన్మాదులే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారని ఇది యావత్ దళితులపై జరిగిన దాడిగా అభివర్ణించారు. భారతదేశంలో దళితులు ఏ స్థానంలో ఉన్న అగౌరపరుస్తూ చరకానందు పొందుతున్నారని ఇలాంటి దుశ్చర్యలను దళిత సంఘాలు ఏ మాత్రం చూస్తూ ఊరుకోవని ఎమ్మార్పీఎస్ హెచ్చరించింది. గవాయి పై దాడి చేసిన రాకేష్ కిషోర్ ని మానవతా విలువలు తెలియని మృగంగా శిక్షించాలని, ఎలాంటి ఒత్తిడిలకు లొంగకుండా కనీసం సానుభూతి చూపకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ఇలాంటివి పునరావతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగినచర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ప్రధానంగా డిమాండ్ చేసింది.సిపిఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి గట్టి గుండె కిషోర్ మాదిగ,గట్టి గుండె రవి వర్మ మాదిగ,వెల్లంకి సంజీవరావు మాదిగ, జమలాపురం రాఘవేంద్ర బాబు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# అక్టోబర్ 18న తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు పిలుపు

### బీసీ రిజర్వేషన్ల కోసం ఐక్యంగా నిలుద్దాం

### నేషనల్ బీసీ సంగం రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు నిలిపివేసిన హైకోర్టు తీర్పుపై బీసీ సమాజం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 18, 2025 (శనివారం) రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చారు. నేషనల్ బీసీ సంగం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్ ఈ బంద్‌కు మద్దతు ప్రకటిస్తూ, “బీసీ సమాజ హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలి. ఇది కేవలం ఒక బంద్ కాదు ౼ మన స్వాభిమాన పోరాటం” అని పిలుపునిచ్చారు. బీసీ విద్యార్థి సంఘాలు కూడా ఈ బంద్‌కు మద్దతు తెలుపుతూ, రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు స్వచ్ఛందంగా తరగతులు, కార్యక్రమాలు నిలిపివేసి ఐక్యతను ప్రదర్శించాలని కోరాయి. విద్యార్థులే సమాజ భవిష్యత్తని, వారి మద్దతు ఈ ఉద్యమానికి బలాన్నిస్తుందని నాయకులు పేర్కొన్నారు. బంద్‌ను శాంతియుతంగా విజయవంతం చేయాలని, అలాగే బీసీ సమాజానికి సమాన హక్కులు, సరైన ప్రతినిధిత్వం కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# 18న బీసీ జేఏసీ బంద్ కు సంపూర్ణ మద్దతు,భూక్య సంతోష్ నాయక్

### లంబాడి హక్కుల పోరాట సమితి

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



**అక్షర విజేత:** (తుర్కపల్లి)ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో లంబాడి హక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ గారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై 18న బీసీల జే ఏ సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీల బంద్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కేల అందరూ ఐక్యతతో ముందుకు రావాలని సామాజిక న్యాయం జరగాలంటే అన్ని వర్గాల ప్రజలు విద్యాపరంగా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సమాన వాటను కలిగి ఉండడాన్ని సమాన న్యాయమంటారు కానీ ఎన్నో ఏళ్ల నుంచి సమాజంలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీలకు మాత్రం సంపూర్ణమైన వాటా దక్కడం లేదు కాబట్టి ఈ దేశంలో ఈ రాష్ట్రంలో సభండ వర్గ ప్రజలు ప్రభుత్వంలో గాని ఉద్య ఉద్యోగాల్లో గాని భాగస్వామ్యమైనప్పుడే అది సంపూర్ణమైన అభివృద్ధిగా పరిమించబడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెగావత్ సేకర నాయక్ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ నాయక్ బొమ్మలరామారావు లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ఇస్లావత్ కృష్ణ నాయక్ తుర్కపల్లి మండల అధ్యక్షులు రమేష్ నాయక్ బొమ్మలరామారం గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు దేవేందర్ నాయక్ ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# కాప్రా లో ఘనంగారేగళ్ల సతీష్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..





**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాపురం మున్సిపల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ళ సతీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆయన తన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల రామారావు ని, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావునికలిసివారి ఆశీర్వాదం తీసుకోన్నారు. అనంతరం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా కాప్రా సర్కిల్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడు తూగత16 సంవత్సరములుగా తన పుట్టినరోజు సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు బట్టలు ఇచ్చి భోజనాలు పెట్టి వారితో కలసి పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు అడిషనల్ డీసీపీ వెంకటరమణ , కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సై సతీష్ మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి మరియు అన్ని పార్టీ నాయకులు అన్ని కాలనీ అధ్యక్ష కార్యదర్శులు , యువ సంఘాలు , నాయకులు పాల్గొని వారిని ఆశీర్వదించారు.

# ఆర్టిసి ప్రయాణీకుల లక్కీడ్రా విజేతలకు చెక్కుల పంపిణి





**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** ఆర్టీసీ ప్రయాణికులు సెప్టెంబర్ 26 నుండి ఈనెల 6 వరకు ఆర్టిసిలోని ప్రత్యేక బస్సుల్లో ప్రయాణించి టికెట్ లను ప్రధాన బస్ స్టాండ్ లో లక్కీ డ్రా కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బాక్స్ లో వేయడం జరిగింది. ఈ నెల 8న పోలీస్ కమీషనర్ సాయి చైతన్య చేతుల మీదుగా విజేతలను ఎంపిక చేసారు. ప్రతి జిల్లా లో ముగ్గురిని ఎంపిక చేయడం జరిగిందని ఆర్ ఎమ్ జ్యోత్స్న తెలిపారు. శుక్రవారం ఆర్టిసి ప్రాంతీయ కార్యలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు చెక్కుల పంపిణి చేసారు. ప్రథమ బహుమతిగా గెలుపొందిన చంద్రయ్యకు 25,000, ద్వితీయ బహుమతిగా గెలుపొందిన షేక్ బాబర్ కు 15,000 రూపాయలు, తృతీయ బహుమతిగా గెలుపొందిన రామ్ ప్రసాద్ కు 10,000 రూపాయలు గెలుపొందిన విజేతలకు బహుమతులుగా ప్రధానం చేసినట్లు ఆమె వివరించారు. రంగారెడ్డి రీజియన్ పరిదిలోని సమియా తబస్సుమ్ కు మొదటి బహుమతి, రెండవ బహుమతి అజార్ కు ఇక్కడే చెక్కులను అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం జ్యోత్స్న మాట్లాడుతు ఆర్టిసిని ఆదరిస్తున్న ప్రయాణికులకు ధన్యవాదాలు తెలియజేసి, ఆధరణ ఎప్పటికి ఆర్ టి సి పై ఇలాగే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ఆర్టిసి రీజియన్ మేనేజర్ జ్యోత్స్న, డిప్యూటీ ఆర్ ఎమ్ మధుసూదన్ రావు, డిపో 1 మేనేజర్ ఆనంద్, పర్సనల్ ఆఫీసర్ పద్మజ, ఆర్ టి సి సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# బీసీ బంద్ కు సర్వత్రా మద్దతు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బీసీ బంద్ కు మద్దతుగా శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల అన్ని యూనియన్లు, జర్నలిస్టులు పూర్తి మద్దతును తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్రం బీసీ బంద్ కు మద్దతుగా నిర్వహించిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ బీసీలకు ఎన్నో సంవత్సరాల నుండి అన్యాయం జరుగుతుందని, బీసీలకు న్యాయం చేయుటకు నేటికైనా బీసీ లందరికీ 42శాతం రిజర్వేషన్ కల్పించుటకు పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు. అందుకు అన్ని కుల సంఘాలు, న్యాయవాదులు, వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, పాటీగల్లి మున్నూరు కాపు సంఘ నాయకులు కూడా శనివారం నిర్వహించే బంద్ కార్యక్రమానికి పూర్తి మద్దతును తెలిపారు. తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ పోరాటం ప్రారంభం మాత్రమే అని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం అయ్యేంతవరకు ఉద్యమంల కొనసాగుతూనే ఉంటుందని, అందుకు బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి తెలంగాణ ఉద్యమాన్ని ఏ విధంగా అయితే ఊవ్వేతునా కొనసాగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో, అదేవిధంగా బీసీల రిజర్వేషన్ 42 శాతం అయ్యే అంతవరకు బిసి ఉద్యమం అంతవరకు కొనసాగుతూనే ఉంటుందని బీసీ నాయకులు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ చైర్మన్ పోతనకల్ లక్ష్మీనారాయణ వైస్ చైర్మన్ బొబ్బిలి నరసయ్య, రాష్ట్ర ఆర్య క్షత్రియ వైస్ ప్రెసిడెంట్ అంబదాసరావు, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆదె ప్రవీణ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ, సెక్రటరీ బైర శేఖర్, ఆర్గనైజ్ సెక్రెటరీ మండే మోహన్, సీనియర్ జర్నలిస్టులు జమాల్పూర్ గణేష్ , పాకాల నర్సింలు, గంగాదాస్, రాజేష్, పంచారెడ్డి శ్రీకాంత్, రజినిష్, గంగారెడ్డి, సతీష్ గౌడ్, నరసయ్యచారి, వెంకటేష్, రామచంద్ర రెడ్డి, సంగీత, శంకర్, వినోద్ కుమార్, చింతకాయల రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాఠశాలల యజమాన్యం



**అక్షర విజేత గణపురం :** గణపురం మండల కేంద్రంలో నూతన మండల విద్యాశాఖ అధికారిగా ఎండి అప్రోజ్ అహ్మద్ పదవి బాధ్యతలు స్వీకరించగా, నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన విద్యాశాఖ అధికారి అప్రోజ్ అహ్మద్ ను గణపురం మండల కేంద్రంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ పబ్బ శివశంకర్ గౌడ్, నారాయణ స్కూల్ డైరెక్టర్ చారి, నేతాజీ హై స్కూల్ కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య, ఎంజీఎం పాఠశాల కరస్పాండెంట్ గ్యాదని సతీష్ పాల్గొన్నారు.

# ముజ్రా, రేవ్ పార్టీలకు అనుమతి లేదు

అసాంఘిక కార్యక్రమాలకు తావులేదు

తల నొప్పులు తెచ్చుకోవద్దు.

రిసార్ట్, ఫామ్ హౌస్ యాజమానుల అవగాహన సదస్సు.







**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఫామ్ హౌస్ లపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి అన్నారు. వాటిలో అసాంఘిక కార్యక్రమాల నిర్వహణకు తావులేదన్నారు. వీటిని అతిక్రమించి తల నొప్పులు తెచ్చుకోవద్దని సూచించారు. ముజ్రా, రేవ్ పార్టీలకు అనుమతించ బోమన్నారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అధ్యక్షతన రిసార్ట్, ఫామ్ హౌస్ యాజమానుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహేశ్వరం డీసీపీ పరిధిలో క్రైమ్ రేట్ తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించాలని చూస్తే నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రిసార్ట్, ఫామ్ హౌస్ ల పూర్తి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. ఫామ్ హౌస్, రిసార్ట్ ల వివరాలను రాచకొండ పోలీస్ కమిషనరేట్ సైట్ లో పొందుపరచడం జరుగుతుందన్నారు. నగర శివారుల్లో రిసార్ట్, ఫామ్ హౌస్ లలో అత్యధికంగా ముజ్రా, రేవ్ పార్టీలు జరుగుతున్నవున్నారు. అలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నివారించేందుకు బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. ఫామ్ హౌస్, రిసార్ట్ లపై త్వరలోనే రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రత్యేక సైటును ఏర్పాటు చేస్తున్నామన్నారు. రిసార్ట్, ఫామ్ హౌస్ లలో నిర్వహించే దావత్ లకు సంబంధించే ముందు అనుమతులు తీసుకున్న తర్వాతనే అద్దెకు ఇచ్చే విధంగా యజమానులు సహకరించాలని తెలిపారు. వీటిలో జరిగే వీకెండ్ ఇతర కార్యకలాపాల సందర్భంగా మద్యం, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వాడకాన్ని నిరోధించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు ఒకదాని పేరుతో తీసుకొని మరో రకమైన కార్యకలాపాలు నిర్వహించే వారిపై సైతం యజమానులు దృష్టి కేంద్రీకరించాలన్నారు.

# ఏఐసీసీ జ్యోతి రౌతులే ను మర్యాదపూర్వకంగా కలిసిన

బికాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూమిరెడ్డి హనుమంత రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా, గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భూమి రెడ్డి హనుమంత రెడ్డి పీసీసీ డెలికేట్ సభ్యుడు బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో ఏఐసీసీ జ్యోతి రౌతులే ని మర్యాదపూర్వకంగా కలిసి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి వచ్చే దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ కుచారం సంతోష్ రావు, తీగుల్ తాజా మాజీ సర్పంచ్ భాను పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సిపిఎం పార్టీ

బిసి రిజర్వేషన్ పై పార్లమెంట్లో చట్టం చేసి తొమ్మిదో షెడ్యూల్లోచేర్చాలి

తెలంగాణ అసెంబ్లీ 42 శాతం బీసీ రిజర్వేషన్ ఆమోదించిన బిల్లును గవర్నర్ నిరాకరించడం అవమానకరం

బీసీ ప్రధాని అని చెబుతూనే బీసీ రిజర్వేషన్ పై బిజెపి ప్రభుత్వం రాజకీయ కుట్ర

18న జరిగే బీసీ ఐక్య సంఘాల జేఏసీ బందుకు సిపిఎం సంపూర్ణ మద్దతు

జిల్లా కమిటీ సభ్యులు దిబ్బల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు డిమాండ్



**అక్షర విజేత ఎర్రుపాలెం :** బీసీ రిజర్వేషన్లపై జరుగుతున్న చలో రాజ్ భవన్ పిలుపులో భాగంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకోవడాన్ని సిపిఐ( ఎం) ఎర్రుపాలెంమండల కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ శుక్రవారం ఎర్రుపాలెం హై స్కూల్ నుంచి భారీ ప్రదర్శనగా రింగు సెంటర్ వరకు ఫ్లాకార్డులతో ప్రదర్శన చేసి కేంద్ర దిష్టిబొమ్మను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు దివ్వల వీరయ్య మాట్లాడుతూ కేంద్ర వెంటనే 42 శాతం రిజర్వేషన్ అమలు బిల్లును ఆమోదించాలని, పార్లమెంటులో చట్టాన్ని తీసుకురావాలని 9వ షెడ్యూల్ లలో రిజర్వేషన్లు ఏర్పాటుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లును బిజెపి ఆమోదిస్తూనే కేంద్రంలో అడ్డుకుంటుందని మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ సంతకం పెట్టకుండా నిరాకరించడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు.ఆ పార్టీ నాయకులు,ఎమ్మెల్యేలు, ఎంపీలు,కేంద్ర మంత్రులు,కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రాకుండా బీసీలు ప్రధానమంత్రిని చేసింది బిజెపి పార్టీ అని గొప్పలు చెప్పుకుంటూ బిసి రిజర్వేషన్ పై రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అసెంబ్లీలో ఏకంగా ఆమోదించి గవర్నర్కు రాష్ట్రపతికి పంపితే ఉద్దేశపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులు రాకుండా బీసీలకు రిజర్వేషన్లు అమలు కాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదా పడ్డాయి అన్నారు. అనంతరం మద్దల ప్రభాకర్ మాట్లాడుతూ ఈ బిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై అలుపెరగని పోరాటాలు చేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్య చరణ రూపొందించాలని,పార్లమెంట్ బిల్లును రాష్ట్రంలో ఆర్డినెన్స్ను ఆమోదించకుండా అడ్డుకున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ దుష్ట వైఖరిని నిరసిస్తూ ఈ నెల 18న జరిగే బీసీ జేఏసీ రాష్ట్ర బందు జయ ప్రధానికి సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. బీసీ బందు విజయకరంగా జరగాలంటే పార్టీ శ్రేణులకు,బిసి వర్గాలు, సామాజిక శక్తులు ఏకమై విద్యాసంస్థలు,వ్యాపారస్తులు కూడా సహకరించి బందును విజయవంత చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు,మండల కమిటీ సభ్యులు నల్లమోతు హనుమంతురావు,షేక్ లాల, గొబ్బూరి కృష్ణంరాజు,బేతు శ్రీను, సగ్గుర్తి వెంకట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా విద్యా రంగానికి వ్యవసాయ కళాశాల మకుటం లాంటిది

తెయూ పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు పంచ రెడ్డి చరణ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా విద్యారంగానికి వ్యవసాయ కళాశాల మకుటం లాంటిదని తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పంచ రెడ్డి చరణ్ అన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంచరెడ్డి చరణ్ మాట్లాడుతూ జిల్లాకు వ్యవసాయ కళాశాల మంజూరు చేయడంలో కీలకపాత్ర పోషించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి కి, రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డి కి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. జిల్లా విద్యారంగ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువైందని 2004 నుండి 2014 వరకు గల కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ విశ్వవిద్యాలయం మెడికల్ కళాశాల ఏర్పాటుచేసి విద్యారంగం పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి చాటుకుందని మరోసారి 2023 లో ఏర్పాటైన ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల వంటివి ఏర్పాటు చేయడమే కాకుండా ఎంతో ప్రతిష్టాత్మకమైన వ్యవసాయ కళాశాలను జిల్లాకు మంజూరు చేసి జిల్లాలో విద్యారంగా అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తుందని ఆయన అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ జిల్లాలో విద్యారంగ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జిల్లా విద్య రంగానికి ఊతం అందిందని ఆయన అన్నారు. జిల్లా విద్యా రంగానికి వ్యవసాయ కళాశాల మకుటం లాంటిదని , వ్యవసాయ కళాశాలను జిల్లాకు మంజూరు చేయించడంలో టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కీలక పాత్ర పోషించారని పిసిసి పగ్గాలు చేపట్టినప్పటి నుండి జిల్లాపై మహేష్ కుమార్ గౌడ్ తనదైన మార్క్ తో నిజామాబాద్ జిల్లాలో అభివృద్ధికి తోడ్పడుతున్నారని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారని, అలాగే ఇప్పుడు జిల్లాకు వ్యవసాయ కళాశాలను మంజూరు చేయించారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత జిల్లాగా పేరుపొందిన నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయ కళాశాల వల్ల ఇక్కడ అనేక పరిశోధనలు జరిగి వ్యవసాయ రంగంలో నూతన విప్లవానికి నాంది పలుకుతుందని, భవిష్యత్తులో వ్యవసాయ కళాశాల ద్వారా కొత్త వంగడాలు సృష్టించాలని అనేకమంది వ్యవసాయ శాస్త్రజ్ఞులు తయారు కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దత్తు, సతీశ్, రమేష్, మీరన్ అలీ, అయూబ్, విశాల్, జగన్,ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయి మెజార్టీ తో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం



మేకల మల్లి బాబు యాదవ్,చిత్తారు సింహాద్రి యాదవ్

జూబ్లీహిల్స్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ నాయకులు.





**అక్షర విజేత ఖమ్మం :** నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయి మెజారిటీతో గెలవడం ఖాయమని ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ ర్యాలీలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఖమ్మం నుండి దాదాపు పది వాహనాలలో తరలి వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహా సభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నేటి నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన అభిమానులు ఓటర్లను, అశేష జనవాహిని ని చూస్తే గెలుపు ఇప్పుడే వచ్చినట్లుగా ఉన్నదని, వారి నాన్నగారైన శ్రీశైలం ఈ ప్రాంతంలో వ్యాపార పరంగానే కాకుండా ప్రజలందరితో మమేకమై వారి సాధక బాధలలో పాలుపంచుకొని మంచి సంబంధాలు కలిగి ఉండడం, అంతేకాకుండా నవ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల హృదయాలలో నుంచి పోయిన నవీన్ యాదవ్ గెలుపు ఎవరు ఆపలేరని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు వాగ్దానాలు ఇచ్చి మోసం చేసిందని, ఇన్నాళ్లు లేని కపట నాటకంతో బీసీ రిజర్వేషన్లు చేయాలని బీసీలకు హక్కు కల్పించాలని మోసపు మాటలతో అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. 10 సంవత్సరాల పాటు పరిపాలించిన బి ఆర్ఎస్ వారికి బీసీ రిజర్వేషన్లు గుర్తుకు రాలేదని, గత ప్రభుత్వం చేసిన మోసాలు, మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను నిలువునా దోచేసిన చరిత్ర బిఆర్ఎస్ కు ఉన్నదని, మళ్లీ వాళ్ళు ఎలా ఓట్లు అడుగుతారని ఆరోపించారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హయాంలో మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ముఖ్యంగా 200 యూనిట్లు లోపు ఉన్నవారికి ఫ్రీ కరెంట్ పథకం, మహిళా సోదరీమణులకు ఉచిత బస్సు సౌకర్యం, ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కుటుంబాలకు రేషన్ కార్డులు మరియు నిరుపేదలైన లబ్ధిదారులకు రాజకీయాలు వర్గాలు అనే తేడా లేకుండా ఇండ్లకు ఐదు లక్షల రూపాయలను కూడా నేరుగా వారి ఖాతాలోకి జమ అయ్యేటట్లుగా, అవినీతికి ఆస్కారం లేకుండా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతం అని మరొకసారి రుజువైందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోపుచ్చకాయల కృష్ణ, మల్లె బోయిన శ్రీనివాస్, దేగల ఉపేందర్, జోనబోయిన పాపయ్య పుట్ట ఉపేందర్, చింతల పెద్ద వెంకయ్య, మేకల లక్ష్మీనారాయణ, సత్తి వెంకన్న, మంద నాగేశ్వరావు, దేగల రాజు, వెంకటరెడ్డి,శివ , సత్తి వీరబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దాడిచేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ,

కాంగ్రెస్ కార్యకర్త తోళ్ల రాకేష్ పై దాడి జరిగినా పట్టించుకోని ముగ్గురు మంత్రులు..?

పోలీసుల ఎదుటే దాడి.. ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీస్ యంత్రాంగం

దాడిచేసిన వారు, దాడికి గురైన వ్యక్తి ని స్టేషన్లోని ఒకే సెల్ లో వేయడంపై పలు అనుమానాలు

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, తూరిగంటి అంజయ్య మాదిగ




**అక్షర విజేత ఖమ్మం 3 టౌన్:-** ఖమ్మం నగరం గుట్టల బజారుకు చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు తోళ్ల రాకేష్ మాదిగ పై హత్య చేసేందుకు మూకుమ్మడిగా దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తూరిగంటి అంజయ్య మాదిగ లతో కలిసి విజయ్ మాదిగ మాట్లాడుతూ... అక్టోబర్ 12న ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన ఓటు చోరీ కార్యక్రమంలో భాగంగా వీడియోస్ కాలనీలో ర్యాలీలో ఉన్న తోళ్ళ రాకేష్ పై డోర్నకల్ కు చెందిన తాళ్లూరి గంగాధర్, చేకూరి శేఖర్, నున్నా రమణ, అభి మరి కొంతమంది కారులో వచ్చి ఒకేసారి మూకుమ్మడిగా హత్య చేసేందుకు దాడి చేశారని ఆరోపించారు. దాడిచేసే సమయంలో పోలీస్ వారు కూడా వచ్చారన్నారు. అందరినీ స్టేషన్ కు తీసుకువెళ్లారని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లో దాడి చేసినవారిని, దాడికి గురైన రాకేష్ ని అందరినీ ఒకే సెల్ లో వేయడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. పోలీస్ స్టేషన్ సెల్ లో ఉన్నప్పుడు చంపుతామని బెదిరించారని తోళ్ల రాకేష్ ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడై ఉన్న రాకేష్ పై దాడి జరిగి 4 రోజులు అవుతున్నా జిల్లాలో కష్టపడి గెలిపించుకున్న ముగ్గురు మంత్రులలో ఎవరూ స్పందించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు ఎవరూ పరామర్శించకపోవడం, కనీసం ఫోన్ లో కూడా సంప్రదించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. తోళ్ల రాకేష్ కేవలం మాదిగ కులానికి చెందిన వ్యక్తి కాబట్టే అతనిని కాంగ్రెస్ మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పట్టించుకోలేదని విమర్శించారు. తోళ్ళ రాకేష్ పై గతంలో ఎటువంటి గొడవలు కానీ కేసులు కానీ లేవని స్పష్టం చేశారు. కేవలం కాంగ్రెస్ పార్టీలో తిరగడం వల్లనే దాడి జరిగిందని అన్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కార్యకర్తలను కాపాడుకునే విధంగా వెంటనే స్పందించి దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.




దాడిచేసిన వారు ఖమ్మం నగరంలో దర్జాగా తిరుగుతున్న పట్టించుకోవడంలేదని, వారిని వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల రాకేష్ దాడి విషయాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గాజుల నరసింహారావు, నగర అధ్యక్షులు తూరిగంటి రాము, నాయకులు బాకీ శ్రీను, చాగంటి నరసింహారావు, సూరంపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ




**అక్షర విజేత కృష్ణ :** కృష్ణా మండలం హిందూపూర్ లో డి ఆర్ డి ఏ - ఐకేపీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ.. రెండు మండలాలకి కలిపి 77 మందికి గాను 77 లక్షల 8 వేల 930 రూపాయలను అర్హులకు ఇచ్చామన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు ఆపేస్తామని అసత్య ప్రచారాలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఈ మండలంలో 8 సార్లు చెక్కుల పంపిణీజరిగిందన్నారు. %ఎతీం% ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని అన్నారని ఇప్పుడు వరి కి గిట్టుబాటు ధర కల్పిస్తూ అదనంగా క్వింటలు కు 500 రూపాయలను బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇక్కడ పండించిన పంటను పక్క రాష్ట్రాలకు అమ్ముకునే పరిస్థితి గత ప్రభుత్వ హయంలో ఉండేది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత గిట్టుబాటు ధర ఇచ్చి పండించిన ప్రతిగింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. కృష్ణా మండలంలో హిందూపూర్ గ్రామం లో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు కృష్ణా మండలం వ్యవసాయ ఆధారిత ప్రాంతం ఇక్కడ వరి ఎక్కువగా పండుతుందన్నారు. మండలంలో ఐకేపీ సెంటర్లు మరిన్ని పెంచాలని, ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని అధికారులకి ఆదేశాలు జారీ చేశారు.ధాన్యం కొనుగోలు సమయంలో దళారులు ఎక్కువగా వస్తారని, వీదళారులకు చోటు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గన్ని బాగ్స్ ఎప్పటికప్పుడు లెక్కలు చూసుకొని సరిపోయే అన్ని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అధికారులు అలస్వత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వచ్చే 3 ఏళ్లలో కృష్ణా మండలంలోని ప్రతి గ్రామానికి బీటి రోడ్డు వేస్తామని మంత్రి తెలిపారు గతంలో ఎప్పుడో ఒకసారి పండుగకి సన్నబియ్యం తినే వారు కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడు రోజూ సన్నబియ్యం తినాలని రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేశారు మహిళా సాధికారిత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## ఖమ్మం, సాయిరాం హాస్పిటల్కు "బెస్ట్ ఎమర్జింగ్ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ ఆఫ్ ది ఇయర్" అవార్డు

సాయిరాం హాస్పిటల్, వైద్య బృందం ఖమ్మం.




**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** ఖమ్మం నగరంలోని రేవతి సెంటర్ నందు గల ప్రముఖ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ "సాయిరాం హాస్పిటల్" కు మరోసారి తన అత్యుత్తమ వైద్య సేవల నాణ్యమైన క్లిష్టతరమైన వైద్యం అందిస్తున్నందుకు గాను... ప్రముఖ మీడియా సంస్థ హైబిజ్.టీవీ హైద్రాబాద్ వారు నిర్వహించిన 5వ ఎడిషన్ హెల్త్కేర్ అవార్డ్స్ -2025 కార్యక్రమంలో, సాయిరాం హాస్పిటల్ను "బెస్ట్ ఎమర్జింగ్ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ ఆఫ్ ది ఇయర్" అవార్డు తో సత్కరించారు. ఈ అవార్డును తెలంగాణ మాజీ మంత్రి టి. హరీశ్ రావు చేతుల మీదుగా సాయిరాం హాస్పిటల్ చైర్పర్సన్ డయాబెట్ స్పెషాలిటీ డా. స్వాతి జంగాల మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ గోల్డ్ మెడలిస్ట్ డా. సునీల్ కుమార్ జంగాల స్వీకరించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 16, 2025 న హైద్రాబాద్లోని హిసీసీ నవోటెల్ హోటల్లో నిన్న సాయంత్రం 7 గంటలకు ఘనంగా జరిగింది.

**ఈ సందర్భంగా డా. స్వాతి జంగాల మరియు డా. సునీల్ కుమార్ జంగాల మాట్లాడుతూ**

"గత 15 సంవత్సరాలుగా ఖమ్మం పరిసర జిల్లాల ప్రజలకు కార్పొరేట్ వైద్యం ఖమ్మం లో అందించదేమే కాకుండా, ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను ఈ అవార్డు మా సాయిరాం హాస్పిటల్కి ఒక గొప్ప గుర్తింపు. ఇది మా వైద్య బృందం కృషి, నిబద్ధత మరియు ప్రజల విశ్వాసానికి ప్రతిఫలం. రాబోయే రోజుల్లో కూడా ఆధునిక వైద్య సాంకేతికతతో మరింత మెరుగైన సేవలను అందించే దిశగా మేము ముందుకు సాగుతాము" అని తెలిపారు". సాయిరాం హాస్పిటల్ ఖమ్మం ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణుల వైద్య సేవలు మరియు రోగి కేంద్రీకృత సంరక్షణను ఒకే చోట అందిస్తూ, సమగ్ర ఆరోగ్య పరిరక్షణలో విశిష్ట గుర్తింపును పొందింది.

## స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో దీపావళి సంబురాలు

వెలుగుల పండుగ దీపావళి ని ముందుగానే తీసుకొచ్చిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు.







**అక్షర విజేత ఖమ్మం:-** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా దీపావళి సంబురాలను ఆనందోత్సవాలతో నిర్వహించారు. తొలుత పాఠశాల చిన్నారులు లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు పర్యావరణ అనుకూల బాణా సంచాలను కాల్చి వేడుకలు నిర్వహించారు. పాఠశాల చిన్నారులంతా బాణా సంచాల వెలుగులలో ఉత్సాహంగా గడిపారు. పాఠశాలలో ప్రమిదలను వెలిగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ దీపావళి సంబురాలను పర్యావరణ అనుకూలంగా జరుపుకోవాలని తెలిపారు. బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లల పక్కనే ఉండి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పర్యవరణాన్ని పరిరక్షించే విధంగా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ దీపావళి అందరి ఇళ్లలో వెలుగులు తీసుకొని రావాలని ఆకాంశించారు. సంస్కృతి,సంప్రదాయాలని భావితరాలకి అందించటంలో స్మార్ట్ కిడ్జ్ ఎప్పడు ముందు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మరోమారు మానవత్వం చాటుకున్న శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటి



**అక్షర విజేత ఖమ్మం:-** ఇటీవల జరిగిన దసరా ఉత్సవాలలో ప్రమాదవశాత్తు బాణసంచా పేలి తీవ్ర గాయాల పాలైన రఘునాథపాలెం మం. చింతగుర్తి గ్రామానికి చెందిన పాలెల్లి రామకృష్ణ కుమారుడు పాలెల్లి మదన్ ని స్థానిక గౌట్ హాస్పిటల్ లో పరామర్శించి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ మరియు శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ తరఫున ఆర్థిక సహాయం అందించడమైనది. ఈ కార్యక్రమంలో పెద్ద మనసుతో పాల్గొన్న కులస్తులు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు డేర్ విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి కిరణ్ , శ్రీ దక్ష ప్రజాపతి జిల్లా అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ ట్రస్టు ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ సొసైటీ ట్రెజరర్ కొలిచలం చిరంజీవి. ఉపాధ్యక్షులు కాంపాటి హనుమంతరావు ట్రస్ట్ ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్ సంయుక్త కార్యదర్శి గుమ్మడిల్లి సైదారావు గౌరవ సలహాదారులు కోళ్లూరి పరుశురాములు సమన్వయకర్త కొత్తపల్లి సరవయ్య యూత్ మెంబర్ పొరళ్ల కృష్ణ శాతరాజు పల్లి నరేష్ పాల్గొన్నారు పాల్గొన్న కులస్తులకు మదన్ తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఈనెల 21న దీపావళి పండుగను జరుపుకోవాలి

దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయఅర్చకులువేణుగోపాలాచార్యులు



**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల ప్రజలకు ఈనెల 21న దీపావళి పండుగ జరుపుకోవాలని గణపురం శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలచార్యులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సౌరమాన శాస్త్ర ప్రకారం ఈనెల 20 సోమవారం నరక చతుర్దశి భోగి పండుగ, 21 మంగళవారం కేదారేశ్వర వ్రతం దీపావళి పండుగ తెల్లవారి బుధవారం 22న నోములు కేదారేశ్వర స్వామిని ఎత్తుకునే కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఆరుట్ల బుగ్గ జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో హెచ్.ఆర్.డి.సి.ఎల్ అధికారులతో రోడ్డు విస్తరణ పనులను, ప్రభుత్వ ఆసుపత్రి నూతన బిల్డింగ్ పనులపై డాక్టర్స్ తో, రెవెన్యూ, మున్సిపల్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, ఆర్ అండ్ బీ, ఫారెస్ట్, పోలీస్ అధికారులతో ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ (క్యాంపు ఆఫీస్)లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంచాల మండలంలోని ఎల్లమ్మ తండా, బోడకొండ, ఆంబోతుండ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, మంచాల మండల కార్యాలయంలో ఆరుట్ల గ్రామంలో నవంబర్ నెలలో 15 రోజులు జరిగే శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగవద్దని అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెండు లక్షల మంది భక్తులు వచ్చే బుగ్గ జాతరకి అన్ని సౌకర్యాలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. గత సంవత్సరం చేసిన ఏర్పాట్ల కంటే మరింత సౌకర్యాలు సిద్ధం చేయాలని అన్నారు. జిల్లా పాలనాధికారి సి.నారాయణరెడ్డితో మాట్లాడి 30 లక్షల తక్షణ నిధులను జారీ చేయించానని తెలిపారు. మరింత నిధుల ఏర్పాటులో అవసరమైతే సమకూరుస్తానని అన్నారు. 15 రోజులు జరిగే ఈ జాతరలో తాగునీటికి ఎలాంటి అసౌకర్యాలు కలగొద్దని చెప్పారు. ఆరుట్ల గ్రామం నుండి రామలింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే నూతన రోడ్డుకై ఒక కోటి ఐదు లక్షలతో తక్షణమే పనులు ప్రారంభించాలని పంచాయతీరాజ్, రోడ్డు,భవనాల అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఈ ప్రభుత్వ సమావేశానికి రాకపోవడాన్ని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కే.బాలశంకర్, ఆర్డీవో అనంతరెడ్డి, ఎ.సి.పి కెవిపి రాజు, ఎమ్మార్వో వెంకట ప్రసాద్ రావు, మంచాల పి.ఎ.సిఎస్ చైర్మన్ వెదిరె హనుమత్ రెడ్డి, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎకో బజార్ నిర్వహణ




**అక్షర విజేత ఖమ్మం :** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు ఈరోజు ఘనంగా ఎకో బజార్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బానోతు రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరూ తమ తమ నైపుణ్యాలతో వివిధ రకాలైనటువంటి వస్తువులను, వివిధ రకాలైనటువంటి ఆహారపు పదార్థాలను ,అదేవిధంగా ఆర్గానిక్ ఫ్రూట్స్ ,చిరుధాన్యాలను, పర్యావరణ రహిత పదార్థాలతో తయారు చేసిన వస్తువులను ముఖ్యంగా పిండి మట్టితో తయారుచేసిన ప్రమిదలు దూది వత్తులు, ఆకుల తో తయారుచేసిన విస్తర్లు, కప్పులు, అరటి కాండంతో తయారుచేసిన వంట పాత్రలు, కొబ్బరి పీచు వస్తువులు,కాగితపు పెన్నులు, అలంకరణ వస్తువులు 20 స్టాల్ లల్లో ఏర్పాటు చేసి ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులందరూ ఎంతో ఆసక్తిగా ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ రకాల వస్తువుల వివరాలు తెలుసుకొని వివిధ ఆహార పదార్థాలను కొనుగోలు చేశారు. ఎకో బజార్లో పర్యావరణ స్నేహపూర్వక ఉత్పత్తులు మరియు సేవలు ప్రదర్శించినందుకు గాను విద్యార్థులను అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు డిపిసి రావు , అదేవిధంగా రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి,వైస్ ప్రిన్సిపాల్ ఏజే రామారావు , ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ వి .రవిశంకర్ మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 ? రిజర్వేషన్ బిల్లు ఖచ్చితంగా అమలుకావాలిశెట్టి




**అక్షర విజేత ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన బిసి రిజర్వేషన్ బిల్లు ఆమ్మెదయ్యోగ్యమనది.. దీన్ని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించి సుప్రీంకోర్టులో రిజర్వేషన్ లు బిసిలకు లేవు అనడాన్ని తీవ్రంగా ఖండించిన మున్నూరు కాపు జిల్లా పటేల్స్.. స్థానిక రాపర్తి నగర్ రాపర్తి శరత్ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన మున్నూరు కాపు పటేల్స్ సమావేశం నందు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిసిలకు రాజకీయంగా అండగా వుండే నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమ్మెదం చేసిందని ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వం త్రిప్పి కొట్టి మన బిసిలను రాజకీయంగా ఎదగనివ్వకుండా అడ్డుకున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిసిలందరు ఏకమయ్యి పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.. ఆ పిలుపులో భాగంగా అన్ని మండల జిల్లా కేంద్రాలలో రేపు జరగబోయే బందుకు మున్నూరు కాపు పటేల్స్ అందరు ఏకమయ్యి కదలాలని పిలుపునిచ్చారు.. నిన్న జరిగిన రాష్ట్ర ప్రభుత్వ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ తో పాటు మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పిలుపు మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ల అమలుకై దశలవారీగా ఆందోళనలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్స్ నాయకులు కనిశెట్టి నర్సయ్య, స్థానిక కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ, సి హెచ్ విప్లవ్ కుమార్, జివివిఎల్ నరసింహారావు,జి శ్రీనివాసరావు, కాసిన్ని శ్రీనివాసరావు మరియు కోనేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నబత్తిని లక్ష్మమ్మను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్




**అక్షర విజేత ఖమ్మం:-** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ శ్రీరామ్ నగర్ 28వ వార్డు కి చెందిన చెన్నబత్తిని లక్ష్మమ్మ (65), అనారోగ్య సమస్యల కారణంగా ఆసుపత్రి నందు చికిత్స చేయించుకొని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ కి తెలియజేయగా వరంగల్ క్రాస్ రోడ్ లోని శ్రీరామ్ నగర్ నందు గల వారి నివాసం కి వెళ్లి బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందించి వారిని వారి కుటుంబాన్నీ పరామర్శించారు .వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న,సుంకర భద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్‌ను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల పాదయాత్ర



**అక్షర విజేత గజ్వేల్ :** బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లను అమలు చేయాలని చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని శుక్రవారం రోజు గజ్వేల్ లో ప్రజా సంఘాలు పాదయాత్ర నిర్వహించారు. గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పాదయాత్ర కు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్రవ్యాప్త శనివారం జరిగే బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బీసీల శ్రేయస్సు జరుగుతున్న పోరాటంలో ప్రజలు, వ్యాపారవేత్తలు విద్యార్థులు, సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని బీసీ సమాజ ఐక్యతను చాటాలని ఆయన అభిప్రాయపడ్డారు.బీసీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బిసి,ఎస్సి,ఎస్టీ లు ఐక్య ఉద్యమాలు చెపట్టాలన్నారు.బంద్ ను విజయవంతం చేయాలని పాదయాత్ర బృందం వ్యాపార వేత్తలను కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు రామచంద్రం,కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలయ్య,దళిత ఉద్యోగుల ఐక్యవేధిక నాయకులు పంబాల ఏల్లయ్య,సిపిఐ పట్టణ శాఖ అధ్యక్షులు రాజేశం,ఎమ్మార్పిఎఫ్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జర్నలిస్ట్ బింగి స్వామి,బిసి నాయకులు నర్సింగ రావు,శ్రీనువాస్ ,హైకోర్టు న్యాయవాది బండపల్లి శ్రీధర్ ,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు ,చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ ను విజయవంతం చేయండి



**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బీసీ జేఏసీ బంద్ కు మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో బీసీ చైతన్య ర్యాలీ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 150 మోటర్ సైకిల్లు మండల కేంద్రం నుండి బయలుదేరి అన్ని గ్రామాలలో తిరుగుతూ బీసీ చైతన్య ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా చూడాలన్నారు.ఏ రాజకీయ పార్టీ ఐన, నాయకుడైన బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేక విధానాలను అవలంబిస్తే రాజకీయంగా పాతర వేయడం ఖాయమన్నారు. బీసీల భవిష్యత్తు కోసం, జాతి అభివృద్ధి కోసం, ఆత్మ గౌరవం కోసం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేంత వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈనెల 18న రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు విద్యా ఉద్యోగ వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందులు పాటించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు శ్రీ రామోజీ రాజ్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ల పెల్లి తిరుపతి గౌడ్, మండల యూత్ అధ్యక్షులు గుడిసె మల్లికార్జున్,ప్రధాన కార్యదర్శి గట్టు ప్రశాంత్, పెసరి శ్రీనివాస్,ముంజ వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు శిరవేణి సంపత్, బరిగల సదానందం, మూసాపూరి సంపత్, పెసరి మొగిలి,పిల్లి కొమురయ్య,కందుకూరి శ్రీనివాస్, బింగి రాజేంద్రప్రసాద్, గుడిసె ఓదేలు, కూన తిరుపతి, దంచనోజుచంద్రశేఖర్,మండల నాయకులు మూల శ్రీనివాస్, కూరల కిషోర్, చొప్పదండి సాయి,పొన్నం రాజు, నల్గొండ దశరథం, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల కుల సంఘాలు 42 శాతం బీసీలు రిజర్వేషన్ ఇవ్వాలని షాబాద్ చౌరస్తాలో 6వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన బీసీ కుల సంఘాలు





**అక్షర విజేత, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం లో గత కొన్ని రోజులుగా 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆరాధ్యంలో షాబాద్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు, ఇందులో భాగంగా ప్రతి ఒక్కొక్క కుల సంఘం యొక్క అధ్యక్షుడు మద్దతు పలుకుతూ దీక్ష చేపట్టారు, అందులో భాగంగా 6వ రోజు రోజు దీక్షలు మండల పరిధిలో ముదిరాజ్ సభ్యులు దీక్ష చేపట్టగా మద్దతు పలికిన రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భైరమోని మల్లేష్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా సిపిఐ అధ్యక్షులు పాలమాకుల జంగయ్య, గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ముదిరాజ్, శిబిరం వద్దకు వచ్చి. మద్దతు తెలుపగా చేవెళ్ల మరియు శంకర్పల్లి నాయకులు నర్సింలు, శంకర్ పల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మైసయ్య, పదివేల ఆర్థిక సాయం కూడా అందజేశారు, ఈ ధర్నాలు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య,నానాజిపురం లింగం సార్,చందనవెల్లి స్వామి సార్,పరివేద నర్సింలు, బాలపురం వెంకటేష్, గౌడ్ , భూపతి రాజేందర్, నానాజీపురం పురుషోత్తం, భూపతి సురేష్, చందన వెల్లి మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాగర్ కుంట మాసయ్య, చేవెళ్ల వెంకటయ్య, చేవెళ్ల సుభాష్ ముదిరాజ్, కక్కులూరు యాదగిరి, జడల రాజేందర్ గౌడ్,నక్క శ్రీనివాస్ గౌడ్, పాలమకుల్ మల్లయ్య, పస్సుల కుమార్, దాదె రాములు, గాదే ప్రభుదాస్, పాలమాకుల లక్ష్మయ్య, కూర సత్యనారాయణ, కుక్కల గోపాల్, మద్దెం గూడెం జనార్దన్,గోపాల్, నారమెని రవి, రావులపల్లి చంద్రయ్య, పండ్ల వెంకటయ్య, గంధం శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు,

## నిందితుడిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేసిన ఎమ్మార్పీఎస్

మండల అధ్యక్షుడు .

దేవని రమేష్.



**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండలకేంద్రంలోనీ తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాములు కి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీ.ఆర్. గవాయిపై బూటు విసిరిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. గవాయ్ దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగిందని, నిందితుడిపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ, కాన్షిరాం మాదిగ, శ్రీనివాసులు మాదిగ తదితరులు అన్నారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి, సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. అక్టోబర్ 27న హైదరాబాద్‌లో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన నిర్వహించనున్నట్టు వారు తెలిపారు.

## బీసీ రాష్ట్ర బందుకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించనీ వైఖరిని నిరసిస్తూ జీవో 9 ఆర్డినెన్సుపై రాష్ట్ర హైకోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా ఈనెల 18న రాష్ట్ర బంద్ కు పిలుపును ఇచ్చిన నేపథ్యంలో. ఈ బంద్ కు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు. శుక్రవారం చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో ఆయన మాట్లాడారు.భారత దేశ ఆర్థిక, రాజకీయ, సాంఘిక అసమానతల కారణంగా 1952లో రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారని, ఈ మేరకు ఆయా వర్గాలకు సాంఘిక ఉపశమనం కొంత కలిగిందన్నారు. ఉద్యోగ, విద్య, రాజకీయ పదవులలో కొంత భాగం లభించిందని, దానితో సామాజిక పొందికలో కొంత భాగం అయ్యారని తెలిపారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు అందులోని మరింత వెనకనున్న వారికి సామాజిక న్యాయం జరగాలని, దానికి ఆయా జనాభా ప్రాతిపదికగా వర్గీకరణ జరగాలన్నారు. ఈ నేపథ్యంలో 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు మామిడి శివ శివరాత్రి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు

## బంద్ ను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న జరిగే బందును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం జరిగే బందును విజయవంతం చేయాలని కోరుతూ సూర్యాపేట పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం జరిగే బందుకు పట్టణ వర్తక, వ్యాపార వర్గాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులుధర్మార్జున్, డేవిడ్ కుమార్, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చింతలపాటి చిన్న శ్రీరాములు, సత్యనారాయణ పిల్లే, తల్ల మల్ల హసేన్, యాతాకుల రాజయ్య, ఎల్ భద్రయ్య, చెరుకు ఏకలక్ష్మి చల్ల మల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి,,,బీఆర్ఎస్ లు జబర్దస్త్ కామెడీ ని గుర్తుకు తెస్తున్నారు

బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు ఎద్దేవా



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఈనెల 18 తేదీన బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు బిజెపి మరియు బిఆర్ఎస్ లు మద్దతు ఇస్తున్నట్టుగా ప్రకటించాయని వారి ప్రకటనలు జబర్దస్త్ కామెడీని మించిపోయి ఉన్నాయని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు....గురువారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహ ముందు బీసీ హక్కుల సాధన సమితి మరియు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కళ్ళకు నల్లగంతలు కొట్టుకొని నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ బిల్లు ఆమోదించకుండా బీసీలకు ద్రోహం చేసిన వారు ఒకపక్క తెలంగాణ స్థానిక సంస్థల రిజర్వేషన్లను 33% నుంచి 22 శాతానికి కుదించి ఘనత వహించిన బిఆర్ఎస్ మరోపక్క కుడి ఎడమ డాల్ కత్తుల లాగా మేము కూడా బంద్ కు మద్దతు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదం కాకుండా మరొకటి ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఉవ్వెత్తున సాగుతున్న తెలంగాణ బీసీ ఉద్యమం లో ఇప్పటికే ఒక చీడ పురుగు చేరి ఉద్యమాల్ని పక్కదోవ పట్టిస్తున్నాడని, బీసీల పేరు చెప్పుకొని బీసీలను అడ్డం పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్న అతను.... బహిరంగంగా బిజెపి చీఫ్ ముందే చెప్పులతో కొట్టుకొన్న వైనాన్ని సోషల్ మీడియాలో తెలంగాణ రాష్ట్రం మొత్తం చూసిందని ఆయన ఎద్దేవా చేశారు.

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా బిజెపి వారు బీసీలకు తీరని ద్రోహం చేస్తున్నారని బీసీలకు జరుగుతున్న అన్యాయం పట్ల ఎస్సీ ఎస్టీ మైనారిటీలు కూడా మద్దతు ఇవ్వాలని సకల జనులు బీసీలు చేస్తున్న ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని బీసీ ఉద్యమానికి ఇప్పటికే మద్దతు ప్రకటించిన మందకృష్ణ మాదిగకు ఆయన ధన్యవాదాలు తెలియజేస్తూ ఈనెల 18వ తేదీ జరగనున్న తెలంగాణ బంద్ కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తున్నదని ఆయన తెలిపారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, తెలంగాణ మహిళా సమాఖ్య సూర్యాపేట పట్టణ అధ్యక్షురాలు దేశగాని హేమలత, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడెల్లి శ్రీకాంత్, బత్తిని శ్రీనివాస్ పల్సా రాజు గౌడ్ వాడపల్లి వెంకన్న ఈర్ల రమణయ్య పాల్గొన్నారు

## పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత

కలుపు మొక్కల తొలగింపు, దోమల నివారణకు చర్యలులి

మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి.





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత" అని మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంత రెడ్డి అన్నారు. పట్టణ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు భాగంగా శుక్రవారం స్థానిక 21వ వార్డులో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి ఆయన వార్డులోని జివిపి ప్రాంతాన్ని శుభ్రపరిచారు. వీధుల పక్కన పెరిగిన కలుపు మొక్కలను తొలగించి, డ్రైనేజీలో టెమోఫోస్ మందు పిచికారీ చేయడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టే చర్యలు చేపట్టారు.పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి మూలమని, ప్రతి పౌరుడు వారంలో కనీసం ఒక గంట సమయాన్ని శ్రమదానానికి కేటాయించాలని సూచించారు.స్థానిక ప్రజలు కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొని స్వచ్ఛమైన సూర్యాపేట నిర్మాణానికి తమ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ , ఏ .ఇ .తిరుమలయ్య ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్ , టిఎంసి శ్వేత వార్డు వార్డు గంపల స్వాతి , పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని స్వచ్ఛ సూర్యాపేట కోసం తమ వంతు సేవలందించారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జయహాసిని



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ కానిస్టేబుల్ పెద్దకోట్ల సంతోష్ కుమార్తె జయహాసిని 69 ఎస్ జీ ఎఫ్ అండర్ 17 వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సదర్భంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సిఐ సి హెచ్ ముత్యం రాజు జయ హాసినికి అభినందనలు తెలిపి, రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి గజ్వేల్ పేరును నిలబెట్టాలని కోరుతూ క్రీడల్లో ప్రోత్సహించి రాష్ట్రస్థాయిలో వాలీబాల్ పోటీల్లో ఆడే విధంగా కోచింగ్ ఇచ్చిన జయ హాసిని తండ్రి కానిస్టేబుల్ సంతోష్ ను అభినందించారు.

## బిసి బందును విజయవంతం చేద్దాం



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ లోని యాదవ సంఘం భవనంలో బిసి కులాలకు 42% రిజర్వేషన్ కల్పించాలని బిసి జెఏసి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు బిసి జెఏసి జిల్లా వైస్ ఛైర్మన్ నీకోడే రవీందర్ తెలిపారు. ఈ నెల 18న జరిగే తెలంగాణ బిసి బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డబ్ల్యాసిను ఎవ్వరు అడ్డుకోలేదని, కానీ బిసిల 42% రిజర్వేషన్ ను రెడ్డి జాగృతి కుట్రతోనే అడ్డుకుంటామన్నారు.

## డీఈవో కార్యాలయం నుండి శ్రీ చైతన్య స్కూల్ ని సీస్ చేయాలని ఉత్తర్వులు

డీఈవో ఉత్తర్వులను అమలు చేయడంలో విఫలమైన ఎంఈఓ అధికారి.

1500 మంది చిన్నారుల ప్రాణాలతో చెలగాటం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలను పెట్రోల్ బంక్ పక్కనే ఉన్నందున వెంటనే కాళీ చేయాలని డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నుండి ఉత్తర్వులు జారీ అయినప్పటికీని అధికారుల ఆదేశాలను, బేకతారు చేస్తూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో భారత్ గార్డెన్ ఎదురుగా భారత్ పెట్రోల్ పంపు కు ఆనుకొని ఉన్న కార్పొరేట్ పాఠశాల అయినటువంటి శ్రీ చైతన్య పాఠశాలపై రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశింధర్ రావు సైతం ప్రభుత్వ జీవో ఎం.ఎస్. నెంబర్ 145/1997-98 ఆక్ట్ ప్రకారం ఫైర్ ఎన్.ఓ.సి లేకుండా నడుపుతున్న పాఠశాలకు అనుకోని అగ్ని ప్రమాదం జరిగితే వందలాది మంది చిన్నారి విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసే అవకాశం ఉందని ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పాఠశాలను వెంటనే ఖాళీ చేయాలని పలుమార్లు నోటీసులు అందజేశారు. అయినా శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం లెక్క చేయకుండా ఉంది. డీఈఓ సుసింధర్ రావు శ్రీ చైతన్య స్కూల్ సీజ్ చేయమని ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి హీర్యా నాయక్ కు సీజింగ్ ఉత్తర్వులు పంపారు. ఉత్తర్వులు చేతికి అంది దాదాపు 5 రోజులు పైన గడిచిన స్థానిక ఎంఈఓ పాఠశాల వరకు వెళ్లడం, మళ్లీ రావడం, తప్ప సీజ్ చేయడం లేదు. దీంతో స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు 1500 మంది చిన్నారుల ప్రాణాలు అంటే ఎంఈఓకు లెక్క లేదా అని ప్రశ్నిస్తున్నారు. పాఠశాలయాజమాన్యంతో సదరు అధికారి మంతనాల వరకే పరిమితం కావడంతో వాళ్లతో లోపయికార ఒప్పందం కుదుర్చుకున్నాడని స్థానికంగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. వెంటనే పై అధికారులు చొరవ చూపి స్కూల్ ను సీజ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ పొందిన వారికి ఉపాధి కల్పన అవకాశం

షేక్ రజియా, రజియా టెక్స్టైల్స్ గార్మెంట్ ఖమ్మం.



**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** రజియా టెక్సుటైల్ గార్మెంట్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన వర్క్ వచ్చిన మహిళలకు ఉపాధిని కల్పించుట మరియు వారికి తగిన ఉద్యోగ అవకాశం ఇవ్వడం జరుగుతుందని రజియా టెక్సటైల్ గార్మెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ రజియా తెలిపారు. వారి నైపుణ్యతను బట్టి వారికి వేతనం కూడ (ప్రతినెల అందించుటం జరుగుతుందని తెలిపారు కుట్టు మిషన్ మిషన్ వర్క్ వచ్చిన మహిళలందరికీ ఎక్కడి ఎక్కడికో వెళ్లకుండా మా రజయా టైక్సుటైల్ గార్నమెంట్ వారిని సంప్రదిస్తే వెంటనే వారికి ఉపాది అవకాశాలు కల్పించబడుతుందని తెలిపారు వివరాలకు ఈ నెల 18న ఖమ్మం నగరంలోని పాతమున్సిపల్ ఆపస్ వద్దకు ఉదయం 10 గంటలకు తమ ఆదార్ కార్డు,మరియు పాస్ ఫోటో తో సంప్రదించగలరు. ఫోన్ నెం: 9494366520-,9985303422, హలీమా 7702389570 sabing 9885960744 అజ్రా 9182356880 సలీమా 9177566570 రజియా 630368 7665 జాస్మిన్ 9666149513 అనిత ను సంప్రదించగలరు.

## నాగారంలో ఘనంగా కోణార్క్ ఎలక్ట్రానిక్స్ ప్రారంభోత్సవం

రాకేష్, శ్రీకాంత్ గౌడ్, రవీందర్ ఆధ్వర్యంలో..

ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి..



**అక్షర విజేత కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధిలోని నాగారం చౌరస్తాలో కొత్త అంగులతో కోణార్క్ ఎలక్ట్రానిక్స్ దీనికి రాజేష్ శ్రీకాంత్ గౌడ్ రవీందర్ ప్రొప్రైటర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించబడింది. దీని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడ్చల్ నియోజకవర్గం మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ఘనంగా ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవంలో పాల్గొన్న వివిధ నాయకులు నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి మరియు టిఆర్ఎస్ నాయకులు సాయినాథ్ గౌడ్ మరియు వారి స్నేహితులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని ప్రారంభించారు. ఇందులో లభించే వస్తువులు సామ్సంగ్ కంపెనీ సంబంధించినవి ఆల్ ఎలక్ట్రానిక్ వస్తువులు సరికొత్త మాటలలో టీవీలు రిఫ్రిజిరేటర్స్ వాషింగ్ మిషన్స్ సెల్ ఫోన్స్ వస్తువుల వంటివి చాలా రకాల లభించును.

## బంగారు నంది అవార్డు విజేత డాక్టర్ పగడాల శ్రీనివాస్



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన డాక్టర్ పగడాల శ్రీనివాస్ (విద్యుత్ శాఖ) విశ్వ ప్రతిభ పురస్కారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంగారు నంది అవార్డుకి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం నవంబర్ 1, 2025న హైదరాబాద్ నాంపల్లి లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం %-% ఎన్టీఆర్ ఆడిటోరియంలో జరుగనుంది. కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం గారు అధ్యక్షత వహించనున్నారు. ఎక్కడో మారుమూల గ్రామం అయిన కల్మలచెరువు నుండి విద్యుత్ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తూనే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఇప్పటికే తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, జాతీయ అవార్డులు, మరియు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన డాక్టర్ శ్రీనివాస్ ఇప్పుడు మరొక మైలురాయిగా బంగారు నంది అవార్డుకి ఎంపికయ్యారు.

**ఈ సందర్భంగా డాక్టర్ పగడాల శ్రీనివాస్ మాట్లాడుతూ**

“మారుమూల గ్రామం నుండి రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందడం ఎంతో గర్వంగా ఉంది. నంది అవార్డు పొందడం నా జీవితంలో మరో ఘట్టం. ఈ గుర్తింపునకు కారణమైన చైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను,” అని తెలిపారు. నవంబర్ 1వ తేదీన జరగబోయే ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ, సాంస్కృతిక ప్రముఖులు పాల్గొననున్నారు. ఈ శుభ సందర్భంగా తనకు అందరికీ దీవెనలు అందించాలని డాక్టర్ శ్రీనివాస్ కోరుకున్నారు.

# గంజాయి రహిత జిల్లా లక్ష్యంగా ఆసిఫాబాద్ పోలీసుల చర్యలు

**సిర్పూర్ యు మండలంలో 32 జైనూర్ మండలంలో 4 గంజాయి మొక్కల స్వాధీనం**

**గంజాయి సాగు రవాణా అమ్మకం నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ హెచ్చరిక**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆసిఫాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు ప్రత్యేక నిఘా మరియు సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు ఈ క్రమంలో శుక్రవారం రోజు సిర్పూర్ యు మండలం బాబ్జిపేట గ్రామపంచాయతీ పరిధిలో 32 గంజాయి మొక్కలు జైనూర్ మండలం మాన్కుగూడ గ్రామపంచాయతీ పరిధిలో 4 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు

**సిర్పూర్ యు పరిధిలో మూడు కేసులు నమోదు కాగా**

01. పెందూర్ భీమ్రావు గుట్టగూడ 26 మొక్కలు

02.కొబాడ చిత్రు కొత్తగూడ 01 మొక్క

**పై ఇద్దరి వ్యక్తులపై కేసులు నమోదు పరారీలో ఉన్న వ్యక్తి**

03.కనక లింబారావు

బాబ్జిపేట 05 మొక్కలు జైనూర్ మండలంలోని మాన్కుగూడ గ్రామానికి చెందిన శ్యామ్ రావు మడవె పత్తి చేనులో 04 మొక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ ,గంజాయి సాగు రవాణా నిల్వ లేదా సరఫరా చేయడం చట్టవిరుద్ధం ఇటువంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాంగంజాయి వంటి మాదకద్రవ్యాల గురించి ఎవరైనా సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100 8712670551 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి సమాచారం అందజేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారుఈ తనిఖీలను సబ్ ఇన్‌స్పెక్టర్స్ రామకృష్ణ రవికుమార్ ఆధ్వర్యంలో వారి వారి పోలీస్ స్టేషన్స్ పరిధిలో స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు స్థానిక పోలీసు సిబ్బంది నిర్వహించారు

## కాంగ్రెస్ జిల్లా యువ నేత పరికపల్లి శ్రీనివాస్ అనుచిత వ్యాఖ్యలు



**అక్షర విజేత ఖమ్మం :** కాంగ్రెస్ పార్టీ లో పనిచేసే వారికే పదవులు ఇవ్వాలని బీసీ లకు పెద్ద పీట వెయ్యాలని సీఎం రేవంత్ రెడ్డి అద్భుత పాలన అందిస్తున్నా -కొణిజర్ల మండలలో గ్రామస్థాయి నాయకులను కలుపుకొని పోవడం లేదని కొంత మంది నాయకులు అసహనం తో ఉన్నారని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోయిన ఎమ్మెల్యే పలుమార్లు చెప్పిన అధ్యక్షులు వారు వినే స్థితిలో లేదని గ్రూప్ రాజకీయాలతో విడగొడుతున్నారని తెలిపారు .కొత్త వారికి అవకాశం ఇవ్వాలని ఇలాంటి వారి వల్ల వారి వల్ల పార్టీకి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు ప్రజలు పథకాలు పట్ల సానుకూలంగా ఉన్నా సెకండ్ క్యాడర్ ను యాక్టివేట్ చేయకపోవడం వల్ల కార్యకర్తలు అసహనంగా ఉన్నారని తెలిపారు వైరా నియాజకవర్గాని నిధులు ఎమ్మెల్యే రామదాస్ నాయకత్వం లో త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని తెలిపారు నూతన నాయకులతో పార్టీ కార్యకర్తలను ఉత్తేజ పర్చాలని మళ్ళీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు.

## బీసీ బంద్ విజయవంతం చేద్దాం మన హక్కు కోసం ఒక్కటవ్వాలి

**గోగికర్ శివకుమార్**

**బీసీ నాయకుడు, కాప్రా డివిజన్**



**అక్షర విజేత,కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం పరిధిలోని రేపు మన బీసీ సమాజం చరిత్ర సృష్టించే రోజుమనం అడగడం చాలిపోయింది. ఇక తీసుకునే సమయం వచ్చింది బీసీల చెమటతో తెలంగాణ నిర్మాణం జరిగింది అయితే ఇప్పుడు ఆ చెమటకు గౌరవం ఇవ్వాలి రేపు రాష్ట్రం మొత్తం బీసీ బంధుగా నిలవాలి హాస్పిటల్, మెడికల్ షాపులు తప్ప.మిగతా అన్ని షాపులు, వ్యాపారాలు పూర్తిగా మూసివేయాలి ఇది కేవలం బంద్ కాదు ు మన ఆత్మగౌరవ యుద్ధం మా హక్కు కోసం అడగం సాధించేవరకు ఆగం ఎవరు అడ్డుకున్నా.వెనక్కి అడుగు వేయం బీసీ గర్జనతో తెలంగాణ మార్మోగాలి ఇప్పుడు మన రక్తం కాగాలి, మన గొంతు గర్జించాలి,మన ఐక్యతే రేపటి విజయానికి బలం అవ్వాలి రేపు బంద్ విజయవంతం చేసి, మన బీసీ శక్తిని చూపుదాం రేపటి తెలంగాణలో బీసీ పేరు చరిత్రలో నిలవాలి.

## టి పిసిసి మహేష్ కుమార్ గౌడ్ ఆదేశల మేరకు

**బీసీ బంద్ ను విజయవంతం చెయ్యండి**

**కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆసిఫాబాద్ బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు కోసం బీజేపీపై ఒత్తిడి పెంచేందుకు రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ ఈ నెల 18న ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు ఈ బంద్ ను పూర్తిగా విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రజలకు ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని అన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులను కోరారు బీజేపీ బీఆరెస్ దొంగ పార్టీలు లోపాయికారి ఒప్పందంతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్నాయని ఆరోపించారు బంద్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు

## రేపటి బీసీ రిజర్వేషన్ల బంద్ ను విజయవంతం చేయండి

**కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పరమేశ్వర్ రెడ్డి పిలుపు..**

**అక్షర విజేత, ఉప్పల్ కాప్రా :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అందరూ వ్యాపార సముదాయాలు గాని ఏ వృత్తి వారైనా సహకరించాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సిఎం రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఇదే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయించి హై కోర్టు, సుప్రీంకోర్టు వరకు కొట్లాడుతున్నారని గుర్తు చేశారు.ఇదే డిమాండ్ పై రేపు జరగబోయే రాష్ట్ర బంద్ లో ఉప్పల్ నియోజకవర్గం లోని అన్ని డివిజన్ల పరిధిలో అధ్యక్షుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బీసీల కుల సంఘాలు 42 శాతం బీసీలు రిజర్వేషన్ ఇవ్వాలని షాబాద్ చౌరస్తాలో 6వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన బీసీ కుల సంఘాలు





**అక్షర విజేత, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం లో గత కొన్ని రోజులుగా 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆరాధ్యంలో షాబాద్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు, ఇందులో భాగంగా ప్రతి ఒక్కొక్క కుల సంఘం యొక్క అధ్యక్షుడు మద్దతు పలుకుతూ దీక్ష చేపట్టారు, అందులో భాగంగా 6వ రోజు రోజు దీక్షలు మండల పరిధిలో ముదిరాజ్ సభ్యులు దీక్ష చేపట్టగా మద్దతు పలికిన రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భైరమోని మల్లేష్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా సిపిఐ అధ్యక్షులు పాలమాకుల జంగయ్య, గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ముదిరాజ్, శిబిరం వద్దకు వచ్చి. మద్దతు తెలుపగా చేవెళ్ల మరియు శంకర్పల్లి నాయకులు నర్సింలు, శంకర్ పల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మైసయ్య, పదివేల ఆర్థిక సాయం కూడా అందజేశారు, ఈ ధర్నాలు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య,నానాజిపురం లింగం సార్,చందనవెల్లి స్వామి సార్,పరివేద నర్సింలు, బాలపురం వెంకటేష్, గౌడ్ , భూపతి రాజేందర్, నానాజీపురం పురుషోత్తం, భూపతి సురేష్, చందన వెల్లి మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాగర్ కుంట మాసయ్య, చేవెళ్ల వెంకటయ్య, చేవెళ్ల సుభాష్ ముదిరాజ్, కక్కులూరు యాదగిరి, జడల రాజేందర్ గౌడ్,నక్క శ్రీనివాస్ గౌడ్, పాలమకుల్ మల్లయ్య, పస్నుల కుమార్, దాదె రాములు, గాదే ప్రభుదాస్, పాలమాకుల లక్ష్మయ్య, కూర సత్యనారాయణ, కుక్కల గోపాల్, మద్దెం గూడెం జనార్ధన్,గోపాల్, నారమెని రవి, రావులపల్లి చంద్రయ్య, పండ్ల వెంకటయ్య, గంధం శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు,

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన వ్యక్తిని దేశద్రోహిగా ప్రకటించాలి ఎంఆర్పిఎస్

**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు**



**అక్షర విజేత గరిడేపల్లి :** శుక్రవారం గరిడేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం తహశీల్దార్ బండ కవిత వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఎంఎస్పి మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాట్లాడుతూ "భారత దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి దాడి జరగడం దేశ ప్రజాస్వామ్య చరిత్రలో నల్ల అక్షరాలతో నిలిచిపోతుంది. ఒక దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేని పరిస్థితిలో సామాన్య ప్రజలకు రక్షణ ఎట్లా ఉంటుందో ఆలోచించాలి," అని ఆగ్రహం వ్యక్తం చేశారు

**అతను ఇంకా మాట్లాడుతూ**

"దాడి చేసిన రాకేష్ కిషోర్ ను, అలాగే దాడికి ప్రేరేపించిన వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, వారిని దేశద్రోహులుగా ప్రకటించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం. ఇట్టి ఘటనలు దేశ ప్రజాస్వామ్యానికి ముప్పుగా నిలుస్తాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలి. లేనిపక్షంలో ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా తీవ్రతరం చేస్తాము," అని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షులు దూరే వినోద్, ప్రధాన కార్యదర్శి బరిగల సతీష్, సహాయ కార్యదర్శి ఆలంపల్లి శేఖర్, కొత్తపల్లి పవన్, జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, గ్రామ అధ్యక్షులు మీసాల అరవిందు, రేవూరి సాయికిరణ్, మచ్చ నాగరాజ్, బచ్చలకూరి నాగార్జున, పిట్ట నాగారాజ్, కొత్తపల్లి మైసయ్య, నందిపాటి రవీందర్, మచ్చ సురేష్, విహెచ్పిఎస్ మండల ఉపాధ్యక్షులు చందాల సైదులు, మచ్చ ఆదాం, బరిగల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ సారి కాంగ్రెస్‌కే పట్టం కట్టడం ఖాయం**

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**అక్షరవిజేత,దేవరకొండ :** దేవరకొండ మండలంలోని ఇద్దంపల్లి గ్రామానికి చెందిన నీరుకంటి రాజశేఖర్,చుక్క వెంకటయ్య,జంతుక ప్రశాంత్, ఇమ్మడి కొండలమ్మ తో పాటు 40కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో విశేషమైన మార్పులు తీసుకోవస్తున్నాం అని అన్నారు ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు మాల్ రెడ్డి శ్రీలత రవీందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వై ఎస్ కరుణాకర్,వెంకటయ్య, నీరుకంటి వాసు, ముత్తయ్య, విష్ణు, ఎస్.కె అజీమ్ తదితరులు పాల్గొన్నారు

## బి సి బంద్ కు యం ఆర్ పి స్ సంపూర్ణ మద్దతు:యం ఆర్ పి స్ టి ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ మాదిగ



**అక్షర విజేత మాసాయిపేట :** బిసి రిజర్వేషన్లు కోసం ఈ నెల 18 జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కు,యం ఆర్ పి స్ టి ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్ జిల్లా వ్యాప్తంగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస మాదిగ తెలిపారు, ఆయన మాట్లాడుతూ, ఎస్ సి వర్గీకరణ ఉద్యమంలో బి సి సంఘాలు వెన్నంటు ఉండి యం ఆర్ పి స్ కు మద్దత్తు ఇచ్చిన సందర్బంగా మనమంతా యం ఆర్ పి స్ నాయకులు బీసీ సంఘాల నాయకులతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న బి సి బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, 78 ఏండ్ల నుండి బి సి లకు అన్యాయం జరిగిందని నేటికీ బి సి బిల్లు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు తక్షణమే రాజ్యాంగ సవరణ చేసి బి సి బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు మెదక్ జిల్లా అడ్వకేట్ బీసీ సంఘం నాయకులు పరుశురాం గౌడ్,రాజాగౌడ్ ,హరీష్ గౌడ్ నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మురళి స్వామి ముదిరాజ్ నాయకులు స్వామి కనకదుర్గయ సత్యం మల్లేశం నాయకులు నర్సింలు దేవయ్య విజయ్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మా భూములు మాకే కావాలి

**ఎల్లమ్మ తండాలో బంజారా భూ రక్షణ సమితి నిరోధిక నిరసన దీక్ష.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** భూముల కోసం ఎల్లమ్మ గ్రామస్తులు నిర్వధిక నిరసన దీక్షకు దిగారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఎల్లమ్మ తండా గ్రామంలో బంజారా భూరక్షణ సమితి ఎల్లమ్మ తండా, బోడకొండ గ్రామాలలో గల నిరుపేదలైన గిరిజనుల భూములను ఆక్రమించిన భూ బకాసురులపై చర్యలు తీసుకొని, తమ భూములు తమకు ఇవ్వాలని నిర్వాదిక నిరాహార దీక్ష కార్యక్రమం శుక్రవారం ఎల్లమ్మ తండాలోని గ్రామపంచాయతీ చౌరస్తా వద్ద బాధ్యత రైతులు చేపట్టారు. వందల సంవత్సరాల నుండి మా పూర్వీకులు ఉప్పు కారం తింటూ ఈ భూములపై ఆధారపడి సాగు చేసుకుంటూ ఉన్న మా భూములలో కి ఇప్పుడు కొత్తగా ఎవరో ఇది మా భూములు అని బెదిరించడం జరుగుతుంది. ప్రభుత్వం దీనిపై వెంటనే చర్య తీసుకుని మా భూములు మాకు ఇవ్వాలని మాపై పెట్టిన కేసులు మాఫీ చేయాలని దీక్షకు పూనుకున్నారు. ఈ కార్యక్రమంలో భూ బాధితులు సభావత్ శంకర్ నాయక్, సపోర్ట్ పూనా నాయక్, శివరాం నాయక్, వస్త్రం నాయక్, హీరాలాల్ నాయక్, లచ్చు నాయక్, గూట నాయక్, బిచ్చు నాయక్, బొజ్జ నాయక్, బాలు నాయక్, గోపి నాయక్ తదితరు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ డ్రామా బట్టబయలు!.. జీవోలతో కోటా సాధ్యం కాదని తేలిపాయె!

**సుప్రీంకోర్టు తాజా తీర్పుతో బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ సర్కారు చేస్తున్నదంతా డ్రామా.**

**ాాజూ డైరెక్టర్ కామల్ల భూమయ్య**



**అక్షర విజేత గజ్వేల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం కు మాటలు ఎక్కువ చేతలు తక్కువ అని బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య పేర్కొన్నారు.శుక్రవారం తీగుల్ గ్రామం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 42% రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరపాలి బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదు బీసీ బిల్లుకు చట్ట బద్ధత కలిపించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలనీ బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ మోసం తేటతెల్లమైంది ఇన్నాళ్లపాటు అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీ తుంగలో తొక్కారు.రేవంత్ రెడ్డి బీసీలను దారుణంగా మోసం చేశాడు న్యాయస్థానంలో నిలబడని జీఓతో మభ్యపెట్టారు.కేంద్రంలో బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచింది అని అన్నారు. అందుకే ఎన్నికల ముంగిట బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసం కోర్టు ఆపింది కాంగ్రెస్ పార్టీ తనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ఎదుర్కోలేక ఎన్నికల వాయిదా కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంది ప్రతీ బీసీ రేపటి రాష్ట్ర బంద్‌లో పాల్గొనాలి.కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42% రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పార్టీలపరంగా రిజర్వేషన్ల పేరిట ఎన్నికలకు వెళ్తామంటే ప్రజలు తిరగబడతారని అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి తన ఇష్టమొచ్చినట్టుగా వ్యవహరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నెల 18న రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.ఈ బంద్‌లో ప్రతి బీసీ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగెల్లి శ్రీనివాస్ రెడ్డి శ్రీరామ్ రెడ్డి మాజీ సర్పంచ్ ఎల్లయ్య సీతయ్య శ్రీనివాస్ నాగరాజు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో సి పి ఆర్ పై అవగాహన





**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రంలో లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో చిన్నంబావి 108 అంబులెన్స్ సిబ్బంది ఈ యం టి నరేందర్ సి పి ఆర్ పై అవగాహన సదస్సు ను నిర్వహించారు .అత్యవసర సమయంలో సి పి ఆర్ చెయ్యటం వల్ల ప్రాణాలను కాపాడవచ్చు అని, సి పి ఆర్ ఎలా చెయ్యాలి, దాని ఉపయోగాలు, దాని ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో హాజరైనటువంటి 108 అంబులెన్స్ సిబ్బంది ఈ యం టి నరేందర్, పైలట్ రవి ప్రిన్సిపల్ సుజాత మేడం పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయగలరు

**నరేష్ మోహన్ నాయుడు నరాల, ఐ ఎన్ టి యు సి,నగర అధ్యక్షులు ఖమ్మం.**



**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కొరకు జన గణన నిర్వహించి బీసీల అభ్యున్నతికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాజిక.ఆర్థిక.విద్య. ఉపాధి. రాజకీయం బీసీలు చైతన్యవంతం కావాలని అన్ని రంగాల్లో రాణించాలని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట కు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్లో ఆమోదం పొందింది. కానీ కేంద్ర లో బీజేపీ ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశు ద్ధి లేక వారి అభ్యున్నతికి అడ్డుపడుతుంది.కావున బీసీ సోదర సోదరీమణులారా 18-10-2025 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బిల్లు 42% రిజర్వేషన్ కేంద్రంలో ఆమోదం పొందాలని బంద్ కు పిలుపునివ్వడం.జరిగింది కావున నా ప్రాణ సమానులైన తెలంగాణలోని బీసీ సోదర సోదరీమణులు అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు.

# సబ్ స్టేషన్ లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### త్వరలోనే మిగిలిన ఖాళీలను పూర్తి చేస్తాం

### సి.యం.డి. కర్నాటి వరుణ్ రెడ్డి





**అక్షర విజేత నర్సింహులపేట :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని ముంగిమడుగులోని సబ్ స్టేషన్ ను ది 17.10.2025 శుక్రవారంరోజున ఉదయం నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఐ. ఏ. ఎస్ 33/11 కెవి సబ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి ఆటోమేషన్ "డేటా ఆక్విజేషన్ అండ్ కంట్రోల్ రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టం పనులు జరుగుతున్న వాటిని సి. ఎం. డి పరిశీలించారు పనులను త్వరితగతిన పూర్తి చేసి( ఎస్.సి. ఎ.డి.ఎ) కు అనుసంధానం చేయాలని మహబూబాబాద్ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.విజేందర్ రెడ్డిని మరియు డి.సునీత డివిజనల్ ఇంజనీరు కన్స్ట్రక్షన్ ను ఆదేశించారు, జిల్లాలో మిగిలిన 33/11 కెవి సబ్ స్టేషన్లలో కూడా ఆటోమేషన్ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు 33 కెవి ఇంటర్ లింక్ లైన్ల మిగిలిన ఏడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నర్సింహులపేట సెక్షన్ కు సంబంధించిన స్టాఫ్ ఈ కార్యక్రమానికి హాజరైనారు వారితో సెక్షన్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు ఈమధ్య పిడుగులు పడి ట్రాన్స్ఫార్మర్లు ఎక్కువగా ఫెయిల్ అవుతున్నాయని పూర్తిస్థాయిలో లేరని ఉన్నవారితో సబ్ స్టేషన్ డ్యూటీ మరియు ఆపరేషన్ పనులు చేస్తున్నామని స్టాఫ్ తెలియజేశారు దానికి సి. యం.డి స్పందిస్తూ ప్రతిచోట స్టాఫ్ ఖాళీలు ఉన్నాయని తొందరలోనే స్టాఫ్ కూడా వస్తారని 11 కేవీ లైన్లో లైటింగ్ అరెస్టర్స్ పెట్టి ట్రాన్స్ఫార్మర్లను కాలిపోకుండా చూడాలని నర్సింహులపేట ఏఈ శ్రీ పాండును ఆదేశించారు స్టాఫ్ తో మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ఆన్లైన్లోనే (ఎల్ సి ) లైన్ క్లియరెన్స్ తీసుకొని భద్రత తప్పకుండా పాటించాలని ప్రమాదాలు జరగకుండా ప్రతి పని దగ్గర ఎర్తింగ్ చేసుకుని పని చేస్తే ప్రమాదాలు జీరో చేయవచ్చు అని స్టాఫ్ అందరికీ తెలిపారు, ప్రతి గ్రామంలో తిరిగి వినియోగదారుల ఏ సమస్యలైనా వ్రాసుకుని ఏఈకి తెలియజేసి ఆ సమస్యను త్వరితగతిన అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు, ట్రాన్స్ఫార్మర్లపై ఎక్కువ లోడ్ ఉన్న అదనపు ట్రాన్స్ఫార్మర్లు వేయడం, లూజు లైన్ ఉన్న మధ్య పోలు వేయడం వ్యవసాయ రైతులకు త్వరిత గతిన సర్వీసులు ఇవ్వాలని సీ. యం.డీ ఆదేశించారు ఈ కార్యక్రమంలో శ్రీ పి.విజేందర్ రెడ్డి ఎస్.ఈ , బి. రవి డివిజనల్ ఇంజనీరు తొర్రూరు సునీత డి ఈ ఎం ఆర్ టి, అండ్ కన్స్ట్రక్షన్, శ్రీ పాండు ఏ ఈ మరియు సెక్షన్ స్టాఫ్ పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో విద్యార్థులకు సి పి ఆర్ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుండెపోటు లేదా ఊపిరి ఆగిపోయిన వారికి వెంటనే కృత్రిమ శ్వాస చాతినొక్కడం తదితర విషయాలను 108 టెక్నీషియన్ అనిల్ వివరించారు. ప్రతి నిమిషం విలువైనదని, సరైన సమయంలో సిపిఆర్ అందిస్తే ఎంతోమంది ప్రాణాలు రక్షించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైలట్ విగ్నేష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ' అవగాహన సదస్సు

### డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఖమ్మం.



**అక్షర విజేత ఖమ్మం :** స్థానిక యు పి ఎచ్ కాలని, బాలాజీ నగర్లో దాంద్ర నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయం 'విజ్ఞాన సదస్సు' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హజ్మ మాట్లా మతూ ప్రజా సమస్యలపై ఎటువంటి సహాయం కావాలన్నా ఎల్ ఎస్ ఏ ని సంప్రపం చాలని మరియు మహిళల అవగాహన, మోటర్ వెమికల్ చట్టా లపై అవగాహన కల్పించారు. బీదవారిగ పుట్టడం తప్పు కాదు, పేదవారిగ చనిపోవడన తప్పు అని వివ రించారు. ఈ ఇర్యక్రమంలో పి ఎల్ వో లు కోమలత, జ్యాగతిరెడ్డి, విజయ, గురు నాగ లక్ష్మి పాల్గొన్నారు .

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికతంగా తనిఖీ చేసిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

### విద్యార్థులకు ఆసక్తికర అంశాలు బోధించాలి, చదువుతోపాటు ఆట పాటలు ముఖ్యమే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలతో గొప్ప వ్యక్తులు, శాస్త్రవేత్తలుగా ఎదగాలని మాజీ లెక్చరర్, లీడ్ ఇండియా అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆకాంక్షించారు. మహేశ్వరం మండలం కేసీ తండా (కోత్వాల్ చెరువు తండా) గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను లక్ష్మారెడ్డి, సందర్శించారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించారు మాజీ లెక్చరర్ కిచ్చెన్న. మధ్యాహ్నం భోజనం, చదువు, ఆటలు- పాటలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ బిల్డింగ్ మరమ్మతుల గురించి అధికారులతో లక్ష్మారెడ్డి,మాట్లాడారు.విద్యార్థులకు ఆసక్తికరమైన విషయాలు చెబుతూ. ప్రాక్టికల్ గా గుర్తుండి పోయే అంశాలతో పాఠాలు బోధించాలని కేఎల్ఆర్ చెప్పారు.

## నేడు బీసీ బంద్ ను జయప్రదం చేద్దాం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

### 42% రిజర్వేషన్లు సాధించే వరకూ పోరాడుదాం ,కాంగ్రెస్ తోనే వెనుకబడిన వర్గాలకు రాజ్యాధికారం కె ఎల్ ఆర్



**అక్షర విజేత మహేశ్వరం :** బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి చట్టసభలకు పంపే వరకు కేంద్రంపై పోరుబాట తప్పదని కిచ్చెన్న హెచ్చరించారు,అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని లక్ష్మారెడ్డి, గుర్తు చేశారు. రేపు బీసీ సంఘాలు తలపెట్టిన బంద్ లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని కేఎల్ఆర్, కోరారు.రెండు నాల్కల ధోరణితో వదిలి రాష్ట్ర బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు.బీసీ బిడ్డలకు న్యాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కే ఎల్ ఆర్ తెలిపారు ,

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రేపటి బందును విజయవంతం చేయండి

### సిపిఐ (ఎమ్ ఎల్ )న్యూడెమోక్రసీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి వై మహేందర్.



**అక్షర విజేత, చేవెళ్ల :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టి వేసింది ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బీసీ జేఏసీ రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్ల చేర్చడం ద్వారా దీని సాకారం చేయాలనే డిమాండ్ తో రేపు రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని సిపిఐ (ఎమ్ ఎల్ )న్యూడెమోక్రసీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి వై మహేందర్ అన్నారు న్యాయమైన ఈ బందులో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పిలుపునివ్వడం జరిగిందని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఇటు రాష్ట్ర గవర్నర్ కానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం పరిస్థితి ఉన్నది కావున కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మరియు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సమన్వయంతో ఈ రిజర్వేషన్ల అమలు కోసం కృషి చేయాల్సిన అవసరం ఉన్నది. బీసీల యొక్క న్యాయమైన డిమాండ్ 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రేపు తలపెట్టిన రాష్ట్ర బంద్ను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాల నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర క్యాబినెట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మర్కూక్ మండల నాయకులు



**అక్షర విజేత గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర కేబినెట్ స్థానిక సంస్థల ఎన్నికలలో ముగ్గురు పిల్లల నిబంధనను తొలగించి స్థానిక ఎన్నికలలో తమను అర్హులుగా భావించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర క్యాబినెట్ కు మర్కుక్ మండల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో విలేకరుల సమక్షంలో వారు మాట్లాడుతూ 1995 నుండి నేటి వరకు ఇద్దరు సంతానం కంటే ఎక్కువ సంతానం కలిగిన వారిని స్థానిక సంస్థల పోటీకి అనర్హులని భావించారని పోటీ చేయడానికి అవకాశం లేకపోవడం మూలంగా అర్హత ఉండి అనేకమంది స్థానిక సంస్థల ఎన్నికలకు దూరం కావాల్సి వచ్చిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నిబంధనను ఉపసంహరించుకొని ముగ్గురు సంతానం కలిగిన వారికి కూడా సర్పంచ్ వార్డు మెంబర్ ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర క్యాబినెట్ కు మరో మారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రోళ్ల నర్సింలు తుమ్మ కృష్ణ కుంట సత్యం పెంబర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కంచలో పడి వ్యక్తి మృతి

### రేవల్లిఎస్ఐ రజిత



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని కొంకలపల్లి గ్రామానికి చెందిన సంజీవయ్య (54) గురువారం రాత్రి రేవల్లి నుండి కొంకలపల్లి కి అడ్డదారిలో నడుచుకుంటూ వెళ్లి క్రమంలో అదే గ్రామానికి చెందిన పెద్ద ముక్కుల భాష వరి పొలానికి కరెంట్ షాక్ పెట్టడంతో ప్రమాదవశాత్తు సంజీవయ్య కరెంట్ షాక్ కొట్టి చనిపోవడం జరిగింది. అని అతని భార్య కొంకల లక్ష్మి ఫిర్యాదు చేయడంతో ఎస్సై రజిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనదని పోలీసులు తెలిపారు

## గోపాలకృష్ణ పురంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండల గోపాల కృష్ణాపురం గ్రామం లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది అని పశు వైద్యాధికారి డాక్టర్ కావ్య తెలిపారు. ఏడవ విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా మండలంలోని అన్ని గ్రామాలలో టీకాలు వేయడం జరుగుతుంది. డాక్టర్ కావ్య మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశు వులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుంది అన్నారు. రైతులు ఈ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి పశు వైద్య అధికారుల సలహాలు తీసుకుంటే పశువులను రక్షించుకోవచ్చని ఆమె అన్నారు. అన్ని గ్రామ రైతులకు గడువు తేదీ లోపల టీకాలు వేస్తామని,పశువులు ఉన్న ప్రతి రైతు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## మక్క చేనులో కుళ్ళిపోయిన శవం లభ్యం

### రేవల్లి ఎస్ఐ రజిత



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ గా:** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని మొక్కచేనులో కుళ్ళిపోయిన శవం కనిపించిన ఘటన శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది స్థానిక ఎస్సై రజిత వివరాల ప్రకారం రేవల్లి గ్రామానికి చెందిన దాసరి శేఖర్ (33) పది రోజుల క్రితం ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. ఇంతకు ముందు కూడా ఒకసారి ఇలాగే వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు వస్తాడులే అనుకున్నారు. అయితే శుక్రవారం మధ్యాహ్నం రేవల్లి శివారులో గల మేదరమని పుల్లయ్య మక్క చేనులో శంకర్ కుళ్ళిపోయి ఉన్న స్థితిలో చనిపోయాడు అని శేఖర్ భార్య మహేశ్వరి ఫిర్యాదు చేయడంతో ఎస్సై రజిత కేసు నమోదు చేసి మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం పంపి దర్యాప్తు చేయడం అయినదని వారు తెలిపారు.

## విద్యార్థుల క్రీడా అభివృద్ధికి ఎస్వీఆర్ ఫౌండేషన్ చేయూత

### క్రీడల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాల పెంపే మా ధ్యేయం

### ఎస్వీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సూర్యప్రసాద్



**అక్షర విజేత,చేవెళ్ల :** విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం, నాయకత్వ నైపుణ్యాల పెంపునకు క్రీడలు కీలకమని ఎస్వీఆర్ చేయూత ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, జర్నలిస్ట్, ప్రజా దర్బార్ తెలుగు దినపత్రిక చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి దుంపల సూర్య ప్రసాద్ (రాజు) అన్నారు. శుక్రవారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల క్రీడా అభిరుచిని ప్రోత్సహించే లక్ష్యంతో.ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెన్నిస్ బ్యాట్లు, బ్యాడ్మింటన్ నెట్లు, వాలీబాల్స్, బాల్ నెట్లు వంటి పలు క్రీడా సామగ్రిని కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలతకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దుంపల సూర్యప్రసాద్ మాట్లాడుతూ.క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయన్నారు. యువత అభివృద్ధికి ఎస్వీఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ చేయూతగా ఉంటుందని తెలిపారు. ప్రిన్సిపాల్ కాంచనలత మాట్లాడుతూ.కళాశాలకు అందజేసిన క్రీడా సామగ్రి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందిస్తుందన్నారు. క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ ఎస్వీఆర్ ఫౌండేషన్ చేసిన ఈ సాయం ఎంతో విలువైనదని అభినందించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త కే. దయాకర్, ఉపాధ్యాయులు దామోదర్, జామలుద్దీన్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ఎస్వీఆర్ చేయూత ఫౌండేషన్కు కృతజ్ఞతలు తెలిపారు.

## చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

### చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారి మీద దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే

### సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కే రక్షణ లేకపోతే సాధారణ దళితుల పరిస్థితి ఏమిటి

### దాడి ఘటనను సుమోటో గా స్వీకరించి నిందితులపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలి.

### ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మాసాయిపేట యాదగిరి మాదిగ



**అక్షర విజేత, చేవెళ్ల :** అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారిపై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా ఇంచార్జి ముసాయిపేట యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శంకర్ పల్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి ముందు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా నల్ల రిబ్బన్లు ధరించి ఎమ్మార్పీఎస్ నిరసన ప్రదర్శన ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈదేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు. ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిజే పై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య స్ఫూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైనదని మండిపడ్డారు. రాజ్యాంగ విలువల పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన జ్ఞాన సంపన్నుడిగా పేరుగాంచిన, రాజ్యాంగమే ప్రామాణికంగా భావించే న్యాయ కోవిదుడిపై దాడికి దిగడం అనాగరికమైన చర్య అని, ఈదాడికి పాల్పడ్డ నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ, వివిధ గ్రామాల అధ్యక్షులు లింగం సాయి మాదిగ, సంపత్ మాదిగ, గోపాల్ మాదిగ, మహేష్ మాదిగ, అనిల్ మాదిగ, హరిష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కానుగ చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి

### రేవల్లి ఎస్ఐ రజిత



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** వనపర్తి జిల్లా ఏదుల మండల పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన గగనమోని పర్వతాలు (38) ప్రతిరోజు మద్యం సేవించి అప్పులు చేస్తూ ఉండేవాడు. గురువారం ఉదయం సుమారు 7 గంటల 30 నిమిషాల సమయంలో సంసారం విషయంలో తల్లితో మాటలాడి అలిగి తన ఇంటి నుండి బైక్ పై ఎక్కడికో వెళ్లిపోయాడు తిరిగి ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు, బంధువులు, పరిసరాల ప్రాంతాలలో వెతికినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదని తెలపడంతో గురువారం రాత్రి ఎస్ఐ మేడం మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది. అయితే ఈరోజు అనగా శుక్రవారం మధ్యాహ్నం పర్వతాలు తలుపునూరు శివారులో గల కానుగ చెట్టుకి ఉరి వేసుకుని చనిపోయి కనిపించాడు. సమాచారం అందుకున్న ఎస్సై సంఘటన స్థలానికి గగనమోని రాములు ఫిర్యాదు మేరకు వెళ్లి మృతదేహాన్ని రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం అయినది అని ఎస్సై రజిత తెలిపారు

### బజాజ్ ప్లాటినా.. హెూండా షైన్..

## ఇందులో ఏది బెటర్.. ఎంత మైలేజీ!



ప్రజలు బైక్ కొనడానికి వెళ్లినప్పుడల్లా, సరసమైన ధరలో మంచి మైలేజీని ఇచ్చే బైక్‌ను కొనాలని భావిస్తుంటారు. మెరుగైన మైలేజీకి పేరుగాంచిన ఇటువంటి అనేక బైక్‌లు ఇండియన్ మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఈ బైక్‌లలో బజాజ్ ప్లాటినా, హెూండా షైన్ అనే రెండు పాపులర్ బైకులు కూడా ఉన్నాయి. బజాజ్ ప్లాటినా, హెూండా షైన్ మధ్య ఏ బైక్ ఎక్కువ మైలేజీని ఇస్తుందో చూద్దాం..

**బజాజ్ ప్లాటినా 100:** బజాజ్ ప్లాటినా 100లో కంపెనీ 102 సిసి ఇంజన్‌ని అందించింది. ఈ ఇంజన్ గరిష్టంగా 7.9 %ూా% పవర్‌తో 8.3 గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అలాగే ఈ బైక్ బరువు దాదాపు 117 కిలోలు. ఈ బైక్‌లో డ్రమ్ బ్రేక్‌లు అందించింది. దీనితో పాటు, 11 లీటర్ ఇంధన ట్యాంక్ కూడా ఉంది., స్పీడోమీటర్, ఫ్యూయల్ గేజ్, టాకోమీటర్, యాంటీ-స్కిడ్ బ్రేకింగ్ సిస్టమ్, 200 %ఎఎ% గ్రౌండ్ క్లియరెన్స్ కూడా ఈ బైక్‌లో కనిపిస్తాయి.

**హెూండా షైన్:** హెూండా షైన్ బైక్ గురించి మాట్లాడినట్లయితే.. ఈ శక్తివంతమైన బైక్‌లో 123.94 సిసి, 4-స్ట్రోక్, ఎస్ఐ, బిఎస్ ఇంజన్‌ని అమర్చారు. ఈ ఇంజన్ 7,500 వద్ద 7.9 శక్తిని అందిస్తుంది. 6,000 వద్ద 11 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అలాగే ఈ ఇంజన్‌తో 5-స్పీడ్ ట్రాన్స్‌మిషన్ కూడా అనుబంధించి ఉంది. ఈ బైక్ ఐదు రంగుల ఆప్షన్‌లలో మార్కెట్లో అందుబాటులో ఉంది.

### బజాజ్ ప్లాటినా, హెూండా షైన్ ఇందులో ఏది మంచిది?

బజాజ్ ప్లాటినా 100 అత్యధిక మైలేజ్ బైక్‌లలో ఒకటిగా పరిగణిస్తారు. బజాజ్ ప్లాటినా 100 మైలేజ్ లీటరుకు 72 కిలోమీటర్లు అని కంపెనీ పేర్కొంది. హెూండా షైన్ 55 %ఎఎజూశ్రీ% మైలేజీని ఇస్తుంది. ఈ బైక్ ఫ్యూయల్ ట్యాంక్ కెపాసిటీ 10.5 లీటర్లు. ఈ బైక్ ఒక్కసారిగా ట్యాంక్‌ను నింపడం ద్వారా 550 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు.

## జీఎస్టీ వసూళ్లు 1.77 లక్షల కోట్లు

### గతంతో పోల్చితే డిసెంబర్‌లో 7.3 శాతం వృద్ధి




వస్తు, సేవల పన్ను వసూళ్లు అంతకంతకు పెరుగుతున్నాయి. గడిచిన సంవత్సరం చివరి నెలలో రూ.1.77 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. దీంట్లో సెంట్రల్ జీఎస్టీ కింద రూ.32,836 కోట్లు వసూలవగా, స్టేట్ జీఎస్టీ కింద రూ.40,499 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ కింద రూ. 47,783 కోట్లు, సెస్ రూపంలో రూ.11, 471 కోట్లు వసూలయ్యాయి. అలాగే రూ.22,490 కోట్లు రిఫండ్ రూపంలో చెల్లింపులు జరిపింది. మొత్తంగా డిసెంబర్‌లో రూ.1.77 లక్షల కోట్లు వసూలైనట్లు, క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1.65 లక్షల కోట్లతో పోలిస్తే 7.3 శాతం అధికమని పేర్కొంది. దీంట్లో దేశీయంగా జరిపే లావాదేవీలపై విధించిన జీఎస్టీతో రూ.1.32 లక్షల కోట్లు సమకూరగా, దిగుమతి చేసుకునే వస్తువులపై విధిస్తున్న పన్నులతో మరో రూ.44,268 కోట్లు సమకూరాయి. నవంబర్ నెలలో రూ.1.82 లక్షల కోట్ల పన్ను వసూలైంది. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత ఏప్రిల్ 2024లో అత్యధికంగా రూ.2.10 లక్షల కోట్లు వసూలయ్యాయి.

## జోరుగా యూపీఐ లావాదేవీలు

### డిసెంబర్‌లో 8% ఎగిసి రూ.23 లక్షల కోట్లకు




దేశంలో ఆన్‌లైన్ పేమెంట్స్ జోరుగా సాగుతున్నాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలు గత నెల డిసెంబర్‌లో 8 శాతం ఎగిసి 1,673 కోట్లుగా నమోదయ్యాయి. భారత్‌లో యూపీఐ లావాదేవీలు మొదలైన (2016 ఏప్రిల్) దగ్గర్నుంచి ఇదే అత్యధికం కావడం గమనార్హం. వీటి విలువ కూడా 8 శాతం ఎగబాకి రూ.23.25 లక్షల కోట్లకు చేరింది. నిరుడు అక్టోబర్ (రూ.23.50 లక్షల కోట్లు) తర్వాత ఇదే గరిష్ఠం. నవంబర్‌లో రూ.21.55 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇక నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) వివరాల ప్రకారం గత ఏడాది మొత్తంగా దేశంలో 17,200 కోట్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. 2023తో పోల్చితే ఇది 46 శాతం ఎక్కువ. నాడు 11,800 కోట్లే లావాదేవీలే. విలువపరంగా చూస్తే.. రూ.183 లక్షల కోట్ల నుంచి రూ.247 లక్షల కోట్లకు పెరిగింది. దీంతో 35 శాతం వృద్ధిచెందినైట్టెంది. కాగా, నవంబర్‌తో పోల్చితే రోజువారీ లావాదేవీలు డిసెంబర్‌లో 51.6 కోట్ల నుంచి 54 కోట్లకు పెరిగాయి. విలువ కూడా రూ.71,840 కోట్ల నుంచి రూ.74,990 కోట్లకు ఎగిసింది. ఇదిలావుంటే ఐఎంపీఎస్ లావాదేవీలు నవంబర్‌తో చూస్తే డిసెంబర్‌లో 8 శాతం పుంజుకొన్నాయి.

## తొలి రోజు రూ.79 వేలు దాటిన బంగారం అదే బాటలో వెండి



కొత్త సంవత్సరంలో తొలి రోజు బులియన్ మార్కెట్లో ధగధగలు నమోదయ్యాయి. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం ధర తులం రూ.440 వృద్ధి చెంది రూ.79,390 పలికింది. స్టాకిస్టులు తాజాగా కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇవ్వడంతో బంగారం ధర పెరిగింది. మంగళవారం తులం బంగారం ధర (99.9 శాతం స్వచ్ఛత) రూ.78,950 పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర బుధవారం రూ.440 వృద్ధితో రూ.78,840లకు చేరుకున్నది. మంగళవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ.78,400 వద్ద స్థిర పడింది. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.800 వృద్ధితో రూ.90,500 వద్ద స్థిర పడింది. మంగళవారం కిలో వెండి ధర రూ.89,700 పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్) లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ బంగారం తులం ధర ఫ్లాట్‌గా రూ.76,893 పలికింది. సిల్వర్ కాంట్రాక్ట్ మార్చి డెలివరీ కిలో వెండి ధర రూ.28 పతనమై రూ.87,550 వద్ద స్థిర పడింది. నూతన సంవత్సరం సందర్భంగా అంతర్జాతీయ మార్కెట్లకు బుధవారం సెలవు అని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

## కష్టమర్లను ఆకట్టుకునేందుకు.. ఈవీలపై రాయితీల వర్షం

### టాటా, మహీంద్రా, హీరో, ఏథర్ వాహనాలు చౌక
### పాపులర్ మాడళ్లపై రూ.3 లక్షల వరకు డిస్కౌంట్లు




విద్యుత్తు ఆధారిత వాహన (ఈవీ) ధరలు దిగొస్తున్నాయి. మార్కెట్‌లోని టాప్ కంపెనీలు తమ పాపులర్ మాడళ్లపై భారీ రాయితీలను ప్రకటించాయి. టాటా, మహీంద్రా, హీరో, ఏథర్ సంస్థలు ఆయా ఈవీలపై ఏకంగా రూ.3 లక్షలదాకా రేట్లను తగ్గించడం విశేషం. డిస్కౌంట్లున్న ఈవీల్లో కార్లు, బైకులు కూడా ఉండటం గమనార్హం. సంప్రదాయ ఇంధన (పెట్రోల్ లేదా డీజిల్) ఆధారిత వాహనాలు కాలుష్యానికి దారి తీస్తున్న నేపథ్యంలో అటు వాహనదారులు, ఇటు ప్రభుత్వాలు ఈవీల కొనుగోళ్లను ప్రోత్సహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గత కొన్నేండ్లుగా ఆటో అమ్మకాల్లో ఈవీల వాటా సైతం పెరిగింది. అయినప్పటికీ ఈవీలపై తయారీదారులు పెద్ద ఎత్తున డిస్కౌంట్లు ప్రకటించడం మారిన మార్కెట్ పరిస్థితులకు అద్దం పడుతున్నది.

### ఇదీ సంగతి..

డిమాండ్‌కు మించి పెరిగిన ఉత్పత్తి, డీలర్ల వద్ద పేరుకుపోయిన వాహన నిల్వలు, తగ్గిన విడిభాగాల ధరలు.. మార్కెట్‌లో ఎలక్ట్రిక్ వెహికిల్స్ రేట్లపై డిస్కౌంట్లకు కారణమయ్యాయి. కొత్తగా వచ్చిన కార్పొరేట్ యావరేజ్ ఫ్యూయెల్ ఎఫిషియెన్సీ (కేఫ్) రెగ్యులేషన్లు కూడా ఇప్పుడున్న మాడళ్లపై ధరల తగ్గింపు దిశగా కంపెనీలను నడిపించాయని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి. ఈ క్రమంలోనే టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ400, హీరో వీ1 ప్రో-వీ1 ప్లస్, ఏథర్ 450-రిజ్టా మాడళ్లు చౌకయ్యాయని పేర్కొంటున్నాయి. చివరకు ఆన్‌లైన్ మార్కెటీర్ ఫ్లిప్‌కార్ట్ కూడా ఎలక్ట్రిక్ టూవీలర్లపై రూ.2,500-5,000 మేర ధరల్ని తగ్గించేసింది. ఇక ఈ డిస్కౌంట్లలో ఎక్కువ భాగం వాహన తయారీ సంస్థలు భరిస్తుండగా, మిగతా వాటాను డీలర్లు మోస్తున్నారు. ఎక్స్ఛేంజ్ బోనస్‌లు రూ.15,000 వరకు ఇస్తుండగా, ట్రేడ్ డిస్కౌంట్లు రూ.3,000-5,000 మధ్య ఉన్నాయి. మొత్తానికి దసరా, దీపావళి, క్రిస్మస్, న్యూ ఇయర్ జోష్‌ను అందిపుచ్చుకున్న వాహన రంగ కంపెనీలు.. పొంగల్, సంక్రాంతి ఉత్సాహాన్నీ క్యాష్ చేసుకోవాలని చూస్తున్నాయి.

### ఈ ఏడాది 15 కొత్త మాడల్స్

ఈ ఏడాది దేశీయ మార్కెట్‌లోకి ఏకంగా 15 కొత్త ఈవీలు రావచ్చని సమాచారం. అందులో మారుతీ సుజుకీ నుంచి ఈ-విటారా కూడా ఉండొచ్చని తెలుస్తున్నది. ఇక ఇప్పటికే దేశీయ ఈవీ మార్కెట్‌ను శాసిస్తున్న టాటా మోటర్స్ నుంచి సఫారీ, హారియర్ ఈవీ రకాలు రావచ్చని అంటున్నారు. అలాగే సియెర్రా ఈవీ పరిచయం కాబోతున్నట్టు చెప్తున్నారు. ఈ రెండు నెలల్లోనే ఇవి మార్కెట్‌కు వస్తాయని అంచనా. గత ఏడాది పంచ్, కర్వ్ ఈవీలను మార్కెట్‌లోకి టాటా తీసుకొచ్చిన సంగతి విదితమే. మరోవైపు మహీంద్రా నుంచి ఎక్స్‌యూవీ700, ఎక్స్‌యూవీ4ఎక్స్‌వో ఈవీలు రావచ్చని తెలుస్తోంది. ఇక హ్యుందాయ్ పాపులర్ మాడల్ క్రెటా కూడా ఈవీగా అందుబాటులోకి రాబోతున్నది. కియా ఈవీ5, ఎంజీ సైబర్‌స్టార్ వంటివి కూడా ఈ లిస్టులో ఉన్నాయి. కాగా, 2030 నాటికి భారతీయ మార్కెట్‌లో ఎలక్ట్రిక్ టూవీలర్ల వాటా దాదాపు 25 శాతానికి, ఈవీ ప్యాసింజర్ కార్ల వాటా 15 శాతానికి చేరవచ్చని ఇండస్ట్రీ నిపుణులు అంచనా వేస్తున్నారు. మారుతీ, టయోటా, హ్యుందాయ్, హీరో, బజాజ్, టీవీఎస్, హెూండా తదితర ప్రధాన సంస్థలు ఈవీ మార్కెట్‌పై దృష్టి పెడితే దేశీయ ఈవీ మార్కెట్ పరుగులు పెడుతుందని కూడా వారు విశ్లేషిస్తున్నారు.




## రికార్డుస్థాయికి ప్యాసింజర్ వాహనాల సేల్స్ టాప్‌గేర్‌లో మారుతి సుజుకీ









దేశవ్యాప్తంగా ప్యాసింజర్ వాహన విక్రయాలు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయి. గడిచిన సంవత్సరానికిగాను దేశీయంగా 43 లక్షల యూనిట్ల ప్యాసింజర్ వాహనాలు అమ్ముడయ్యాయి. వాహన దిగ్గజాలైన మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్, టయోటా కిర్లోస్కర్ మోటర్, కియాలు అత్యధిక వార్షిక వృద్ధిని నమోదు చేసుకోవడం ఇందుకు కలిసొచ్చింది. పీవీల విక్రయాలు దూసుకోవడానికి ప్రధానంగా గ్రామీణ ప్రాంత మార్కెట్ చాలా కీలక పాత్ర పోషించిందని, 2023లో అమ్ముడైన 41.1 లక్షల యూనిట్లతో పోలిస్తే రెండంకెల వృద్ధి నమోదైందని మారుతి సుజుకీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. గతేడాదిలో మారుతి అత్యధికంగా 17,90,977 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను విక్రయించింది. చిన్న స్థాయి నగరాలు, పట్టణాల్లో సైతం రిటైల్ అవుట్‌లెట్లను తెరవడానికి తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని,

**డిసెంబర్‌లో వాహన అమ్మకాలు**

| సంస్థ | 2024 | 2023 | వృద్ధి (%లో) |
|---|---|---|---|
| మారుతి సుజుకీ | 1,78,248 | 1,37,551 | 30 |
| హ్యుందాయ్ | 55,078 | 56,450 | -2 |
| ఆడీ ఇండియా | 5,816 | 7,931 | -27 |
| టయోటా కిర్లోస్కర్ | 29,529 | 22,867 | 29 |
| మహీంద్రా | 69,768 | 41,424 | 16 |
| వీఈ కమర్షియల్ | 8,324 | 8,026 | 3.7 |
| నిస్సాన్ మోటర్ | 11,676 | 7,711 | 51.42 |
| జేఎస్‌డబ్ల్యూ ఎంజీ | 7,516 | 3,785 | 55 |
| బజాజ్ ఆటో | 3,23,125 | 3,26,806 | -1 |
| సుజుకీ మోటర్‌సైకిల్ | 96,804 | 78,834 | 22 |

### గత ఏడాది కంపెనీల వాహన విక్రయాలు

మారుతి సుజుకీ 17,90,977 యూనిట్ల వాహనాలను విక్రయించింది.

హ్యుందాయ్ మోటర్ ఇండియా అత్యధికంగా 6,05,433 యూనిట్ల అమ్మకాలు జరిపింది. వీటిలో ఎస్‌యూవీ వాహనాల వాటా 67.6 శాతంగా ఉన్నది.

**టాటా మోటర్స్ 5.65 లక్షల వాహనాలను విక్రయించింది.**

టయోటా కిర్లోస్కర్ మోటర్ రికార్డు స్థాయిలో గతేడాది 3,26,329 యూనిట్ల వాహన అమ్మకాలు జరిపింది. 2023లో విక్రయించిన 2,33,346 యూనిట్లతో పోలిస్తే 40 శాతం అధికం.

## కాస్త తగ్గినా.. భవిష్యత్తు పతంజలి షేర్లదే..

## విశ్వాసం వ్యక్తం చేసిన అమెరికన్ దిగ్గజం!




బాబా రామ్‌దేవ్‌తో అనుబంధంగా ఉన్న పతంజలి ఫుడ్స్ షేర్లు బుధవారం కాస్త పడిపోయాయి. కానీ పెట్టుబడిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కంపెనీ ఇటీవల జీఎస్టీ సంస్కరణలు తీసుకురావడం వల్ల ఈ క్షీణత సంభవించింది. దీని వల్ల స్టాక్ మార్కెట్లో సాంకేతిక మార్పు వచ్చింది. ఇది కంపెనీ మార్కెట్ విలువను లేదా పెట్టుబడిదారుల సంపదను ప్రభావితం చేయదు జెఫరీస్ పేర్కొంది.బాబా రామ్‌దేవ్‌తో అనుబంధంగా ఉన్న పతంజలి ఫుడ్స్ షేర్లు బుధవారం కాస్త పడిపోయాయి. కానీ పెట్టుబడిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కంపెనీ ఇటీవల జీఎస్టీ సంస్కరణలు తీసుకురావడం వల్ల ఈ క్షీణత సంభవించింది. దీని వల్ల స్టాక్ మార్కెట్లో సాంకేతిక మార్పు వచ్చింది. బుధవారం బిఎస్ఇలో పతంజలి ఫుడ్స్ షేర్లు స్వల్పంగా తగ్గి రూ. 600 కంటే తక్కువగా ట్రేడ్ అయినప్పటికీ, ప్రపంచంలోని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలలో ఒకటైన జెఫరీస్ పతంజలిపై బలమైన విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. పతంజలి ఫుడ్స్ షేర్ల సంఖ్య పెరిగింది. అందువల్ల, షేర్ ధర కూడా దామాషా ప్రకారం పడిపోయింది. ఇది కంపెనీ మార్కెట్ విలువను లేదా పెట్టుబడిదారుల సంపదను ప్రభావితం చేయదు జెఫరీస్ పేర్కొంది. ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్తన లక్ష్య ధరను రూ. 695కి పెంచింది. కొనుగోలు రేటింగ్‌ను కేటాయించింది. దీంతో కంపెనీ షేర్లు మరోసారి పెట్టుబడిదారులకు హాట్ స్పాట్‌గా మారాయి. మెరుగైన వంట నూనె అమ్మకాలు, పండుగ సీజన్‌లో పెరుగుతున్న డిమాండ్, కీలక వ్యాపార విభాగాలలో మార్జిన్‌లలో స్థిరమైన పెరుగుదల వంటి అనేక సానుకూల అంశాలను బ్రోకరేజ్ వెల్లడించింది. జెఫరీస్ కంపెనీ స్టాక్ కోసం మూడు సాధ్యమైన ఫలితాలను వివరించింది. దీని బేస్ దృష్టాంతంలో %ఖీ%2025-28 కంటే 9% %జ+ూా=% వద్ద ఆదాయం పెరుగుతుందని అంచనా వేసింది. మార్జిన్లు 90 బేసిస్ పాయింట్లు మెరుగుపడతాయి, ఇది 19% ఎర్నింగ్స్ పర్ షేరు (%జుూా%) వృద్ధికి, రూ. 695 ధరకు షేర్ వాటా పెరగడానికి దారితీసింది. అప్‌సైడ్ దృష్టాంతంలో 130 బేసిస్ పాయింట్ల మార్జిన్ విస్తరణతో 10% ఆదాయ వృద్ధి నమోదు చేసింది. ఇది రూ. 760 లక్ష్య ధరకు దారితీస్తుంది. అయితే ప్రతికూల దృష్టాంతంలో 5% ఆదాయ వృద్ధి తో రూ. 480 పలికింది.

జెఫరీస్ ప్రకారం, పతంజలి ఫుడ్స్ మొదటి త్రైమాసికంలో మందగమనాన్ని ఎదుర్కొంది. ప్రధానంగా ప్రభుత్వం ముడి వంట నూనెపై కస్టమ్స్ సుంకాలను తగ్గించడం వల్ల కొత్త ప్రతికూలంగా మారాయి. దీని ఫలితంగా వ్యాపారులు జాబితాలను తగ్గించడం, జాబితా విలువలను సర్దుబాటు చేయడం జరిగింది. ఇది స్వల్పకాలిక అమ్మకాలపై ప్రభావం చూపింది. ఈ ప్రతికూల పరిస్థితి దాటిపోయినందున, రాబోయే త్రైమాసికాల్లో మెరుగైన పనితీరుకు పతంజలి మంచి స్థితిలో ఉందని నివేదిక పేర్కొంది.

ప్రస్తుతం కొనసాగుతున్న పండుగ సీజన్ ముఖ్యంగా ప్రధాన వస్తువులు, నెయ్యి, ఆయుర్వేద ఉత్పత్తులలో వినియోగాన్ని గణనీయంగా పెంచుతుందని బ్రోకరేజ్ స్పష్టం చేసింది. తినదగిన నూనెల వ్యాపారం మధ్యస్థ కాలంలో ఒక అంకె వృద్ధిని మాత్రమే చూడవచ్చు. అయితే ఇతర ఉత్పత్తి వర్గాలలో డిమాండ్ బలంగా ఉంటుందని భావిస్తున్నారు నెయ్యి, బిస్కెట్లు, సోయా ముక్కలు, ఆయుర్వేద సప్లిమెంట్లతో కూడిన పతంజలి ఆహార వ్యాపారం 2026 ఆర్థిక సంవత్సరం నాటికి క్రమంగా మెరుగుపడుతుందని, నిర్వహణ 10% ఆదాయ వృద్ధిని, 8-10% మార్జిన్‌లను లక్ష్యంగా పెట్టుకుందని భావిస్తున్నారు. అదే సమయంలో, నవంబర్ 2024 కొనుగోలు తర్వాత ఇంటిగ్రేటెడ్ హెూమ్, పర్సనల్ కేర్ విభాగం 15% వృద్ధి చెందుతుందని అంచనా వేయడం జరిగింది. దాదాపు 200 బేసిస్ పాయింట్ల మార్జిన్ విస్తరణకు అవకాశం ఉంది. కంపెనీ ఫామ్ తోటల వ్యాపారం మార్చి 2022లో 60,000 హెక్టార్ల నుండి 92,000 హెక్టార్లకు పైగా విస్తరించింది. ఈ తోటలు పరిపక్వం చెందుతున్నప్పుడు, జెఫరీస్ మీడియం నుండి హై 10% %జుదీ×ుణూ% మార్జిన్‌ను ఆశిస్తోంది. ఇది లాభదాయకతను పెంచడానికి సహాయపడుతుంది. నెయ్యి, బిస్కెట్లు, టూత్‌పేస్ట్, సోయా చంక్స్, సబ్బు, ఫేస్ వాష్ వంటి కీలక ఉత్పత్తులపై ఇటీవల %+ూ% తగ్గింపు డిమాండ్, అమ్మకాలను పెంచుతుందని భావిస్తున్నారు. స్వల్పకాలిక నిల్వలు ఫలితాలపై స్వల్ప ప్రభావాన్ని చూపినప్పటికీ, మొత్తం మధ్యకాలిక దృక్పథం సానుకూలంగానే ఉంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com